ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY








శనివారం 18 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 25
Saturday 18 April 2026 | Vol.No 28 Issue No .25
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in


## మనస్సాక్షిగా మహిళా బిల్లుకు
# మద్దతు ఇవ్వండి

- మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో పెద్ద అవకాశం
- మహిళలను గౌరవించేందుకు సమిష్టిగా కృషి చేద్దాం
- ఎంపిలకు ప్రధాని మోడీ పిలుపు



న్యూఢిల్లీ,ఏప్రిల్17 : పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ

మిగతా2లో..

## 2023లోనే ఆమోదించిన బిల్లును
# అమలు చేయండి

- లేదా కొత్తగా మహిళా బిల్లును తీసుకుని రండి
- ప్రస్తుత బిల్లు మహిళా సాధికరత కోసం పెట్టింది కాదు
- ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం
- బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల క్రూర చర్య
- చర్చలో మోడీ ఓ మెజీషియన్ అంటూ రా హుల్ తీవ్రంగా విమర్శలు
- రాహుల్ తీరుపై మండిపడ్డ స్పీకర్ బిర్లా..కేంద్రమంత్రులు



న్యూఢిల్లీ,ఏప్రిల్17 : ఇప్పటికే 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు. ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోందన్నారు. కులగణన ప్రారంభమైందని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోందని, విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయని రాహుల్ గాంధీ అన్నారు. న్యాయవ్యవస్థ, ప్రైవేటు రంగం వంటి కీలక రంగాల్లో ఓబీసీలు, దళితులు ఎక్కడున్నారు? దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరు ఎక్కడున్నారు? ఓబీసీలకు అధికారం, భాగస్వామ్యం ఇచ్చేందుకు భాజపా సిద్ధంగా లేదు. తన ప్రాబల్యం తగ్గిపోతోందన్న భయం ఆ పార్టీకి

మిగతా2లో..




## వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

- 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు దక్కని ఆమోదం
- అనుకూలంగా 278..వ్యతిరేకంగా 211 ఓట్లు
- రాజ్యాంగ సవరణకు అవసరమైన మద్దతు కరవు
- ఐక్యతను చాటుకున్న విపక్ష ఇండియా కూటమి
- ప్రధాని మోడీ పిలుపు నిష్ఫలం

మిగతా2లో..

## తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

- కిషన్ రెడ్డిని కోరిన మంత్రి పొన్నం
- లోక్‌సభలో మాట్లాడిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోలేం
- మంత్రి పొన్నం లేఖపై డిజిపి శివధర్ రెడ్డి స్పష్టీకరణ



మిగతా2లో..



## రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్‌గా
# మరోమారు హరివంశ్

న్యూఢిల్లీ,ఏప్రిల్17 : రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ ఎన్నికయ్యారు. ప్రతిపక్ష అభ్యర్థులు ఎవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఆయన ఉపసభాపతి బాధ్యతలు చేపట్టడం ఇది మూడోసారి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ డిప్యూటీ ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా2లో..

## కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు

- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ జైన్‌తో చర్చించాం,
- వానాకాలం లోగానే సాయిల్ టెస్టింగ్ పూర్తి,
- 20న సింఎం రేవంత్ మేడిగడ్డను పరిశీలిస్తారు,
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



న్యూఢిల్లీ,ఏప్రిల్17 : కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై

మిగతా2లో..

## 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వినతి



న్యూఢిల్లీ,ఏప్రిల్17 : 2025-26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ ధ్యానం సేకరించాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, మంతంరి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అలాగే

మిగతా2లో..

## శాస్త్రిపురం ఫ్లై ఓవర్ ప్రారంభం

- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఏప్రిల్17 : హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక అడుగుపడింది. నగరంలో మరో ఆర్‌వోబీ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. శుక్రవారం శాస్త్రిపురం రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను

మిగతా2లో..

## ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకృష్ణా రెడ్డి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు


విజన్ ఆంధ్ర(17)హైదరాబాద్ : ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకృష్ణారెడ్డి రచించిన, భారత దేశంలో పౌర విమానయాన నిబంధనలపై సంగ్రహం అనే పుస్తకాన్ని, ఏరో నాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా వార్షికోత్సవ కార్యక్రమంలో. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించి మాట్లాడుతూ, విద్యామండలి ఛైర్మన్ బాలకృష్ణ రెడ్డి. తన అపారమైన మేధా శక్తితో ఎన్నో కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారని, తాను రచించిన ఈ పుస్తకాలు భారత దేశంలో అన్ని రంగాల్లో ఉపయోగ పడతాయని, విద్యా వ్యవస్థను బాలకృష్ణారెడ్డి అభివృద్ధి దిశగా

మిగతా2లో..



## మహిళా సాధికారత కోసమే
# మా ప్రయత్నం

- ఉత్తర దక్షిణ పేరుతో విభజన సరికాదు
- ఈ దేశంలో అన్ని ప్రాంతాల వారికి సమాన హక్కులు
- మహిళా బిల్లును వ్యతిరేకిస్తామని చెప్పడం సరికాదు
- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కుదరవు
- డీలిమిటేషన్‌తో ఎస్సీ,ఎస్టీ సీట్లు పెరుగతాయి
- వారి సీట్ల పెంపును అడ్డుకోవడం సరికాదు
- లోక్‌సభలో చర్చకు సమాధానం ఇచ్చిన అమిత్ షా



న్యూఢిల్లీ,ఏప్రిల్17 : లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై రెండ్రోజులగా సుదీర్ఘ చర్చ జరిగింది. శుక్రవారం విపక్ష నేత రాహుల్ గాంధీ, తదితరులు మాట్లాడారు. సవరణ బిల్లును ఓడిస్తామని ప్రకటించారు. అనంతరం సభలో సాయంత్రం

మిగతా2లో..

## తేజస్వీ సూర్య మాటల్లో తప్పేముంది

- మంత్రి పొన్నం వ్యాఖ్యలపై బండి మండిపాటు



న్యూఢిల్లీ,ఏప్రిల్17 : తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలను కాంగ్రెస్ నేతలు ఎందుకు తప్పుబడుతున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రాష్ట విభజన

మిగతా2లో..

## పదేళ్లు అధికారంలో ప్రజలను ఎందుకు కలవలేదు

- ఇప్పుడే పాదయాత్ర చేయాలనడం ఎందుకోసం
- కెటిఆర్‌పై విమర్శలు గుప్పించిన కవిత
- ప్రజాసమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్,ఏప్రిల్17 :పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. పాదయాత్ర చేస్తానని మాజీ మంత్రి కేటీఆర్ ఇప్పుడు ఎందుకు అంటున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన

మిగతా2లో..

## ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

- హోర్ముజ్ జలసంధి తెరిచి ఉంటుందని ప్రకటన
- ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు



టెహ్రాన్,ఏప్రిల్17 : ప్రపంచానికి ఇరాన్ శుభవార్త అందించింది. ర్ముజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటించింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో..

మిగతా2లో..

## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా

- ఉత్తరాది, దక్షిణాది పేరుతో విషం చిమ్ముతున్నారు
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



న్యూఢిలలీ,ఏప్రిల్17 : దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ పక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే.. తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు.

మిగతా2లో..

## కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు

చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థనే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా మరోమారు హరివంశ్

ఆయన అనుభవం రాజ్యసభకు ఎంతో అవసరమని అన్నారు. ఆయన అందరినీ కలుపుకుని వెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. హరివంశ్ నేతృత్వంలో సభ మరింత శక్తిమంతం అవుతుందని అన్నారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా నూతన ఉపసభాపతికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రతిపక్షాలకు కూడా తగిన ప్రాధాన్యం ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆయన అందరి వాడని అన్నారు. ఇటీవల ఆయన రాజ్యసభ పదవీకాలం ముగిసింది. దీంతో ఆయనను రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేశారు.

## తేజస్వీ సూర్య మాటల్లో తప్పేముంది

సమయంలో కాంగ్రెస్ తప్పిదాలతో పలువురు యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని ఎంపీ తేజస్వీ సూర్య చెప్పారని తెలిపారు. 2009లో కాంగ్రెస్ తెలంగాణ ఏర్పాటుకు సహకరించి మళ్లీ వెనక్కి తగ్గారు.. దీని గురించే తేజస్వీ సూర్య మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి గతంలో సోనియాగాంధీని బలిదేవత అన్నారన్న విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు. అలాంటి రేవంత్ కుబినెట్‌లో ఉన్న పొన్నం తదితరులు గతాన్ని మరిచి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్‌లో రణభేరి కార్యక్రమానికి రేవంత్ రెడ్డి తుపాకీ పట్టుకొని వెళ్లారని కేంద్ర మంత్రి తెలిపారు. 1400 మంది బలిదానాలకు హత్యలకు కారణమైన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. ఒక్క ఓటు, రెండు రాష్ట్రాలు అనే నినాదానికి కట్టుబడి, రాష్ట్ర విభజనకు మద్దతు ఇచ్చింది బీజేపీ అని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ కావాలని అడ్డుకుంటోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అవినీతి గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.

## శాస్త్రిపురం పై ఓవర్ ప్రారంభం

మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ 71 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. సుమారు 490 మీటర్ల పొడవుతో, నాలుగు లైన్లలో ఫ్లై ఓవర్ జీహెచ్ఎంసీ నిర్మించింది. జీహెచ్ఎంసీ, సౌత్ సెంట్రల్ రైల్వేల సమన్వయంతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. శాస్త్రిపురం ఫ్లై ఓవర్ అందుబాటులోకి రావడంతో మైలార్ దేవ్‌పల్లి నుంచి ఫలక్‌నుమా మార్గంలో ప్రయాణం సులభతరం అయింది. ఉప్పుగూడ రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద ఏర్పడే ట్రాఫిక్ జామ్‌కు చెక్ పడనుంది. ప్రయాణ సమయం కూడా చాలా వరకు తగ్గనుంది. ఈ ÷÷–ఒట్ల÷వర్ ద్వారా మైలార్‌దేవ్‌పల్లి, ప్రటిపల్లి, ఫలక్‌నుమా, ఆర్టీసీ బస్ డిపో ప్రాంతాల మధ్య కనెక్టివిటీ మెరుగుపడింది.

## తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

హైదరాబాద్,ఏప్రిల్17 : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా భాజపా ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో మాట్లాడారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటును భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. తేజస్వీ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు లోక్‌సభ స్పీకర్‌ను ఒప్పించాలని ఆయన కోరారు. ఎంపీ విషయంలో చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి మంత్రి లేఖ రాశారు. ఈ లేఖపై డీజీపీ స్పందించారు. చట్టసభల్లో మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉండదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తేజస్వి మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనంగా ఉన్నారని మంత్రి మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును భారత్–పాకిస్తాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. ఎంపీపై చర్యలు తీసుకోవాలని డీజీపీ శివధర్‌రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై చర్చలో ఎంపీ తేజస్వి సూర్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజనను ప్రస్తావిస్తూ.. బ్రిటీష్ వాళ్లు చేసిన భారత్– పాకిస్తాన్ విభజనకంటే దారుణంగా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరే చేశారంటూ ఎంపీ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి.

## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా

డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకం. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను కలిపింది ఎంఐఎం పార్టీయే. సీఎం రేవంత్‌రెడ్డిది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు రాజకీయ దురుద్దేశంతో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును అడ్డుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ అపోహలు సృష్టించడం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నాయని, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం వారి రాజకీయ ప్రయోజనాల కోసమేనని ధ్వజమెత్తారు. దక్షిణ భారతదేశానికి న్యాయం చెయ్యడమే మోదీ ఫార్ములా. న్యాయమా, అన్యాయమా అనే దానిపై చర్చకు సిద్ధమా? అసదుద్దీన్ హైబ్రిడ్ ఫార్ములా ఇది, రేవంత్ రెడ్డి ఫార్ములా కాదు. మజ్లిస్ పార్టీ మహిళ రిజర్వేషన్లకు వ్యతిరేకం. ఈ పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను కలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీకి లొంగిపోయి పనిచేస్తోంది. 360 మంది తెలంగాణ ఉద్యమకారులను అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపింది. తెలంగాణ చివరి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకున్నారు. పార్లమెంట్లో బిల్లు పెట్టినప్పుడు కాంగ్రెస్ ఎంపీలే కారం పొట్లాలు, పెప్పర్ స్ప్రేలు కొట్టారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన తన వ్యాఖ్యలు తప్పు అయ్యాయని ఒప్పుకున్నారు. మహిళ రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు బిల్లును అడ్డుకునేవారు చరిత్రహీనులుగా మిగిలిపోతారు. దక్షిణాది రాష్ట్రాలకు నరేంద్ర మోదీ న్యాయం చేస్తున్నారని అన్నారు.

## 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి

పట్టుకుంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానిం చడం సభలో గందరగోళానికి కారణమైంది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేయగా.. భాజపా సభ్యులు కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. ప్రధాన మంత్రిని అవమానిస్తున్నారని, ఇందుకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశంలో కులగణన డిమాండ్‌ను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి కూడా తెలుసు. వాళ్లంత తెలివతక్కువ వాళ్లు కాదు. ఈ బిల్లును విపక్షంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తారని వాళ్లకు తెలుసు. అయినా ప్రధాని రెండు సందేశాలు పంపాలనుకున్నారు. ఇందులో మొదటిది.. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను ఆయన మార్చాలను కున్నారు. రెండవది.. తాను మహిళా పక్షపాతినని మరోసారి చాటిచెప్పాలని అనుకున్నారు. బాలాకోట్ మెజిషియన్, డీమోనిటైజేషన్ మెజియన్, సిందూర్ మెజిషియన్ అక్షస్మాత్తుగా పట్టుబడ్డారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు.ప్రధానమంత్రిని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానిపై అభ్యంతరకరమైన భాష వాడటాన్ని తప్పుపట్టారు. బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ ప్రస్తావనతో దేశాన్ని, మిలటరీని అవమానపరుస్తున్నారని అన్నారు. దేశ ప్రధానమంత్రి గురించి విపక్ష నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, ఆ వ్యాఖ్యాలను రికార్డులను నుంచి తొలగించాలని స్పీకర్ ఓం బిర్లాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. అందుకు స్పీకర్ అంగీకరించారు.

## మనస్సాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి

సవరణను ఆమోదించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు. 'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి. దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశాలను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు. మహిళలకు వారి హక్కులు ఇచ్చేందుకు సమయం ఆసన్నమైందని అంతకముందు జరిగిన చర్చ సందర్భంగా మోది ప్రసంగించారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు చేసిన సవరణలపై పార్లమెంటులో సవివరమైన, సుదీర్ఘ రీతిలో చర్చ జరుగుతోందన్నారు. ఇప్పటివరకు జరిగిన చర్చలో సదరు బిల్లుపై ఉన్న అపోహలను తొలగించామని, సభ్యుల సందేహాలన్నిం టినీ నివృతి చేశామని ఆయన తెలిపారు. ఇది చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య అని, దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్‌ను రాజకీయం చేశారని, నిర్ణయాలు తీసుకునే పక్రియలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఈ బిల్లు లోక్‌సభలో ఓటింగ్‌కు రానున్న నేపథ్యంలో ఎంపీలంతా సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు మోదీ. సభ్యులు సున్నితంగా వ్యవహరించాలని, 'నారీ శక్తి' మనోభావాలను దెబ్బతీయవద్దని కోరారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణలు చేసే విషయంపై పార్లమెంట్‌లోచర్చ జరుగుతోంది. నిన్నరాత్రి ఒంటిగంట వరకు చర్చ నడిచింది. బిల్లుల విషయంలో ఉన్న అపోహలను తొలగించేలా ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నాలుగు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎన్నో రాజకీయాలు జరిగాయి. దేశ జనాభాలో సగ భాగంగా ఉన్నవారు తమ హక్కులను పొందడానికి సమయం ఆసన్నమైంది. స్వాతంత్య్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా నిర్ణయాలు తీసుకునే పక్రియలో వారికి ప్రాతినిధ్యం లేకపోవడం సరికాదు. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు నా విన్నపం ఒక్కటే. పూర్తి పరిశీలన తర్వాత మహిళా రిజర్వేషన్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకొని ఓటు వేయండి' అని ప్రధాని కోరారు. మహిళా శక్తికి సేవచేయడానికి, వారిని గౌరవించేందుకు ఇదొక అద్భుత అవకాశం. మహిళలకు కొత్త అవకాశాలను దూరం చేయొద్దు. చరిత్ర సృష్టించేందుకు ఈ రోజు మనమంతా ఏకమవుదాం' అని 'ఎక్స్'లో పిలుపునిచ్చారు.

# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

న్యూఢిల్లీ,ఏప్రిల్17 : మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. లోక్‌సభలో సుదర్ఘ చర్చ అనంతరం బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో మొడొంతుల మెజార్టీని సాధించలేకపోయింది. ఈ బిల్లుతో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ పక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమైన 326 ఓట్లను ఎన్డీఏ సాధించలేకపోయింది. దీంతో మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటు న్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ప్రధాని మోడీ మనస్సాక్షిగా ఓటేయాలని పిలుపునిచ్చినా విపక్ష కూటమి తన బలిమిని చాటింది. ఒక్కరు కూడా అనుకూలంగా కలసి రాలేదు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 540. అంటే బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 360 మంది మద్దతు కావాలి. అధికార ఎన్డీఏ కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. అందువల్ల మరో 68 మంది మద్దతు అవసరం. మరోవైపు విపక్షాల బలం 233. వీరు కాకుండా స్వతంత్రులు, తటస్థ పార్టీలకు చెందిన వారు కలిసి 15 మంది ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే బిల్లు గ్టటెక్కే అవకాశం ఉందని అధికార ఎన్డీఏ భావించింది. సాయంత్రం 6 గంటలకు లోక్‌సభలో హోం మంత్రి అమిత్‌షా ప్రసంగించాక, ఈ బిల్లులపై ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ప్రధాని మోడీ కూడా సభలోనే ఉన్నారు. ఓటింగ్ అనంతరం కిరణ్ రిజిజు ప్రకటన చేశారు. దీంతో సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్ల ప్రకటించారు.

## మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం

కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు. మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించామని అమిత్ షా పేర్కొన్నారు. మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా.. ఢిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆయా చోట్ల రెండు సీట్లు వస్తాయి. దీనివల్ల సభ్యులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. ఇన్నాళ్లపాటు సీట్లు సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే అని కాంగ్రెస్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలని అన్నారు. ఉత్తరాది.. దక్షిణాది.. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. దేశమంతా ఒక్కటే. ఉత్తర, దక్షిణ బేధాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు. దక్షిణమే కాదు.. కేంద్రపాలిత ప్రాంతాలకు సైతం దేశంపై అంతే అధికారం ఉంటుంది. ప్రాంతాలకు అతీతంగా ఈ సభలోని సభ్యులందరికీ సమాన అధికారం ఉంటుందని అమిత్ షా పేర్కొన్నారు. మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50శాతం పెంచుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా బదులిస్తూ.. 50శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకొని వస్తామని.. బిల్లుకు మద్దతిస్తారేమో చెప్పాలని అమిత్ షా స్పష్టం చేశారు.

కూటమి లక్ష్యంగా ఘాటైన విమర్శలు చేశారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక నిర్ణయాన్ని 'ఇండి' కూటమి సభ్యులు వ్యతిరేకించడం విచారకరమని అమిత్ షా అన్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు ఇవ్వకుండా అడ్డుకోవడం ఎందుకని అమిత్ షా కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల్ని ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన మూడు బిల్లులకు మహిళా రిజర్వేషన్ల బిల్లుతో విడదీయలేని సంబంధం ఉందని ఆయన వివరించారు. ఈ పక్రియ అంతా ఒక పద్ధతి ప్రకారం సాగుతోందని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకించడం అంటే.. ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపును వ్యతిరేకించడమేనని అమిత్ షా అన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వ్‌డ్ సీట్ల సంఖ్య పెరగాలంటే పునర్విభజన అనివార్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని, ప్రజాస్వామ్యబద్ధంగా అందరికీ సమాన ప్రాతినిధ్యం దక్కాలంటే పునర్విభజన అవసరమని అమిత్ షా నొక్కి చెప్పారు. వచ్చే సాధారణ ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు క్షేత్రస్థాయిలో అమలు చేసేలా మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోందని అమిత్ షా ప్రకటించారు. సభలో ప్రస్తుతం 56 మంది మహిళా ఎంపీలు ఉండటం శు భపరిణామమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్లకు విపక్షాలు వ్యతిరేకమనే విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తప్పుపట్టారు. వారిది మహిళా వ్యతిరేక మైండ్‌సెంట్ అన్నారు. డీలిమిటేషన్‌పై విపక్షాలు ప్రభుత్వాన్ని నమ్మాలని అన్నారు. పార్లమెంటు సభ్యుల సంఖ్యను విస్తరించేందుకు, వచ్చే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేసేందుకు ముందుకు వెళ్తున్నామని చెప్పారు. మూడు బిల్లులపై లోక్‌సభలో సమగ్రంగా చర్చ జరిగిందని, అన్ని పార్టీలు తమ వాదనలు వినిపించాయని, ఇండియా కూటమి సభ్యుల్లో చాలామంది మాట్లాడారని అన్నారు. రాజ్యాంగ సవరణ వల్ల దక్షిణ భారతదేశానికి ప్రాతినిధ్యం బలహీనమవుతుందనడంలో ఎంత మాత్రం నిజం లేదని అమిత్‌షా వివరించారు. బిల్లు ఆమోదం తర్వాత దక్షిణ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే సభ్యులు, శాతం రెండూ పెరుగుతాయని వివరించారు. ప్రస్తుతం 543 మంది లోక్‌సభ సభ్యుల్లో దక్షిణాదిన 129 మంది ఎంపీలు ఉన్నారని, అది 195కు పెరుగుతుందని చెప్పారు. పార్లమెంటులో దక్షిణాది ప్రాతినిధ్యం పెరగడం వల్ల బలమైన గొంతు వినిపించే అవకాశం ఉంటుందని వివరించారు.

# ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా.. హోర్ముజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 శాతం ప్రపంచ క్రూడాయిల్ సరఫరా అవుతుందన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు.

అమెరికా–ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్–ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడ డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. దీంతో పూర్తిస్థాయిలో నౌకల రాకపోకలు కొనసాగను న్నాయని తెలిపారు. ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది.

## 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వివరించారు. ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేసి తెలంగాణ రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర అంశాలపై చర్చించారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..'దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరిధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఈ రబీ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయబోతున్నాం. వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే మద్దతు ధర డబ్బులు వారి ఖాతాల్లో వేస్తున్నాం. ఈ రబీ సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశాం. కేంద్రం నుంచి తెలంగాణకు రూ.1,400 కోట్లు రావాల్సి ఉంది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆ నిధులను విడుదల చేయాలని కోరాం. కేంద్రం పోషకాహార పంపిణీ పథకాన్ని రద్దు చేసింది. ఇది సరైన విధానం కాదు' అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీబిజీగా సాగుతోంది. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు ఆయన ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాల వాదనను జాతీయస్థాయిలో వినిపించేందుకు కృషి చేస్తున్నారు. ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది ముఖ్యమంత్రులను రేవంత్ సమన్వయం చేస్తున్నారు. అదే సమయంలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, పథకాలపై చర్చిస్తున్నారు.

# పదేళ్లు అధికారంలో ప్రజలను ఎందుకు కలవలేదు



ఎందుకు ప్రజల్లోకి పోలేదని నిలదీశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేది అధికార పార్టీనేనని.. అందుకే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశానని కవిత తెలిపారు. ఆయా సమస్యల ఆధారంగా బీఆర్ఎస్‌పైన కూడా మాట్లాడుతానని అన్నారు. పరిగిలో రైతు దీక్షకు మద్దతు ఇచ్చేందుకు వెళ్తున్నానని చెప్పి.. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ అయ్యారని తెలిపారు. ఆ సమయంలో హరీశ్‌రావు ఫోన్ చేస్తే పోలీసులు ఆయన ఇంటికి వచ్చి హౌస్ అరెస్ట్ చేశారని విమర్శించారు. హరీశ్‌రావు పరిగిదాకా కూడా పోలేదని ఎద్దేవా చేశారు. తాము పరిగి వెళ్లి రైతులకు మద్దతుగా దీక్షలో పాల్గొన్నామని స్పష్టం చేశారు. పోలీసులు తమను అరెస్టు చేశారని.. రైతులకు మద్దతుగా తాము నిలిచామని తెలిపారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఏ విధంగానైతే పోరాటం చేశామో...అదే విధంగా పరిగిలో కూడా పోరాటం చేశానని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా పోరాటం చేస్తానని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో అన్నివర్గాలకు అధికారం రావాలన్నదే తన ధ్యేయమని వ్యాఖ్యానించారు. అందరికీ అధికారమని మాట్లాడుతారని.. దీనిని ఆచరణలోకి తీసుకురావాలని తాను ప్రారంభించాకే తనకు కష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి పెట్టబోయే పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు ఇచ్చారని తెలిపారు. శుక్రవారం జాగృతి కార్యాలయంలో కవితను పలువురు కలిశారు. ఆమెను కలిసిన వారిలో సీపీయూఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ సహా పలువురు నాయకులు ఉన్నారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. ప్రతి కష్టాన్ని పాఠంగా భావిస్తూ.. సామాజిక తెలంగాణ సాధించే వరకు పోరాటం చేస్తానని కవిత స్పష్టం చేశారు. సర్వోదయ తెలంగాణ తన లక్ష్యమని.. అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మారోజు వీరన్న అనుచరుల మద్దతు ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు. తమతో మారోజు వీరన్న అనుచరులు కలవటమంటే ఇక తమను ఆపే శక్తే లేదని పేర్కొన్నారు. ఏదైనా శని ఉంటే.. అది తొలగిపోవడం కోసమే తాను వారణాసి వెళ్లి పూజలు చేశానని ప్రస్తావించారు. తాను పెట్టే పార్టీ సక్సెస్ కావాలని కోరుకున్నానని తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన కొందరు మాజీ ఎమ్మెల్యేలు తనను కలిశారని.. పేర్లు మాత్రం తాను బయటకు చెప్పనని అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్‌ను ముందుగా టార్గెట్ చేశానని తెలిపారు. తనను ఆ పార్టీ సస్పెండ్ చేసిందని కవిత ప్రస్తావించారు.

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణా రెడ్డి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు, ఈసందర్భంగా ప్రొఫెసర్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా ఎయిరోస్పేస్ మరియు డిఫెన్స్ న్యాయ రంగాల్లో తను చేసిన ముఖ్యమైన సేవలను గుర్తు చేశారు, అలాగే ప్రస్తుతం పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న స్పేస్ యాక్టివిటీస్ బిల్, 2017 రూప కల్పనలో తన పాత్రను గుర్తు చేశారు, ఈరంగాల ప్రాముఖ్యత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, దేశంలో ఎయిరోస్పేస్ మరియు డిఫెన్స్ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు, అదే విధంగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని. పలు కొత్త అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, వాటిలో బి ఎ మరియు ఎంఎ, డిఫెన్స్, సెక్యూరిటీ స్టడీస్, బి,బి,ఎ ఏవియేషన్ మేనేజ్‌మెంట్, స్పేస్ టెక్నాలజీ మరియు స్పేస్ గవర్నెన్స్ కోర్సులను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు

# సంపాదకీయం

## ప్రజలకు మరింత భారం కానున్నసీట్లపెంపు !

మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై పార్లమెంటు సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ఈ సమావేశాలకు చాలా ప్రత్యేకత ఉంది. ఎందుకంటే ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న, చట్టసభల్లో అమలుకు నోచుకుని మహిళలకు 33శాతం రిజర్వేషన్ చట్టం నారీ శక్తి వందన్ అధినియమ్ మోడీ ప్రభుత్వం అమలు చేసేందుకు పట్టుదలగా ఉంది. నిజానికి ఇది ఎన్నో ఏళ్ల కల. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది. ఈ క్రమంలో దేశంలో 50శాతం ఉన్న మహిళలకు రిజర్వేషన్ అన్నది హక్కుగా దక్కాల్సిందే. పురుషాధిక్యాన్ని ఎదురొడ్డి నిలబ డాలంటే వారికి రిజర్వేషన్లు ఉండాల్సిందే. అయితే ఈ విషయంలో ఇప్పటికే ఉన్న సీట్లకు అనుగుణంగా అమలు చేయకుండా లోక్‌సభ సీట్లను 816కి పెంచడం అన్నది చాలా దారుణం. ఎందుకంటే ఉన్న లోక్‌సభ, అసెంబ్లీ సీట్లతోనే దేశం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ప్రజాప్రతినిధులకు ఇచ్చే జీత భత్యాలు, పెన్షన్లు, క్వార్టర్లు, విమాన ఖర్చులు ఇలా చెప్పుకుంటూ పోతే తడిసి మోపెడువుతున్నాయి. ఈ ఖర్చులను తగ్గించి, జీతభత్యాల్లో కోత విధించి, పెన్షన్లు తగ్గించాల్సి ఉన్నా వాటిపై ఎవ్వరూ మాట్లాడడం లేదు. ఉద్యోగులకు లేని పెన్షన్లు వీరికెందుకన్నది చెప్పడం లేదు. ఒక్కొక్కరు రెండేసి పెన్షన్లు పొందుతు న్నప్పటికీ ఘనత వహించిన మోడీ ప్రభుత్వం గుర్తించడం లేదు. దీనిగురించి చట్టసభల్లో అడిగేవారు లేరు. ఇప్పుడు ఎంపిలు, ఎమ్మెల్యేల ఖర్చులు వేల కోట్లల్లో ఉంటోంది. దీనిని మరింతగా పెంచడం కన్నా తగ్గించాలి. ఒకవేళ సీట్లు పెంచాల్సి వస్తే ఓ 50 లేదా 60 వరకు పెంచి వుంటే బాగుండేది. కనీసం ఓ 600 వరకు పెంచి, అందులో 250 మహిళలకు కేటాయిస్తే మంచిది. ప్రజాప్రతినిధుల సంఖ్యను పెంచి జనం మీద బాదే బదులు తగ్గిస్తే మంచిది. సీట్లు పెంచడం లాభం కనుక పెంచుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. కానీ మహిళాభివృద్ధి కోసం పాటుపడే లక్ష్యంలో మాత్రం అభినందించాల్సిందే. మహిళల విద్యకు, ఆర్థికంగా ఎదిగేందుకు ఊతమివ్వాలి. విద్యారంగంలో మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి. ఉదారంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ చేస్తూనే కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో కూర్చోబెట్టడానికి అవకాశం కల్పించాలి. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్న పార్టీలు ఇవన్నీ చర్చించాలి. సీట్ల సంఖ్యను పరిమితం చేసి, జీతభత్యాలన ఎత్తేసి, పెన్షన్లను రద్దు చేసేలా చర్చ చేయాలి. కేవలం రాజకీయ లబ్ది కోసమే చేయడం అన్నది సరికాదు. బిజెపికి గత ఎన్నికల్లో కూడా మహిళా ఓటు బ్యాంకు చాలా కీలకంగా మారిందన్న గణాంకాలు ఉన్నాయి. 2014 నుంచి 2024 సార్వత్రిక ఎన్నికల్ని పరిశీలిస్తే.. మహిళల ఓట్ల వల్లే బిజెపి గెలిచిందనడంలో అతిశయోక్తి లేదు. 1998 ఎన్నికల్లో బిజెపికి మహిళా ఓటింగ్ 33 శాతం. అప్పుడు అటల్ బీహారీ వాజ్‌పేయి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కి 30 శాతమే. ఆ తర్వాత మళ్లీ బిజెపికి మహిళా ఓటింగ్ తగ్గినా.. 2014 నుంచి క్రమేణా పెరుగుతోంది. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌కి 22 శాతం అయితే.. బిజెపికి 36 శాతం మహిళా ఓటింగ్ నమోదైందని ఎన్‌ఇఎస్ గణాంకాలే వెల్లడించాయి. అంటే మహిళలు అండగా ఉన్నందున ప్రతి విషయంలోనూ బిజెపి వారికి అనుకూల నిర్ణయాలు తీసుకోవాలి. ఇబ్బడిముబ్బడిగా ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెంచి, మహిళల కోసమే అని చెప్పడం సరికాదు. సీట్ల సంఖ్యను పెంచకుండానే వారికి 33శాతం అమలు చేయవచ్చు. విపక్షాలు కూడా ఇదే కోరుతున్నాయి. 2019లో 89.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరిలో 46.5 కోట్ల మంది పురుషులు, 43.1 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. 2024కి 96.8 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు 47.1 కోట్లకి చేరారు. అంటే 2019కి కంటే 2024కి నాలుగు కోట్లమంది మహిళా ఓటర్లు పెరిగారు. ఇక ఈ ఎన్నికల్లో కొత్త ఓటర్లు 2.63 పెరగగా వారిలో 1.41 కోట్ల మంది మహిళలు, 1.22 మంది పురుషుల ఓటర్లు పెరిగారు. 2019లో 12 రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో మహిళా ఓటర్లు పెరిగారు. అయితే 2024లో 36 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో 19 రాష్ట్రాల్లో మహిళా ఓటింగ్ పెరిగింది. అందువల్ల న్యాయంగా వారికి దక్కాల్సిన సీట్లను ఇవ్వాల్సిందే. అయితే అందుకోసం ఉన్న పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను భారీగా పెంచడం సరికాదు. ఇప్పుడున్న లోక్‌సభ సీట్లు 543 కాస్తా.. 816కి పెరుగుతాయని హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సీట్ల కేటాయింపుల్లో కూడా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంది. లోక్‌సభ స్థానాల పరంగానూ, ఇటు రాష్ట్రాల పరంగానూ ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెరగడం ఓ రకంగా రాజకీయ పార్టీలకే తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు. ÷ాజకీయంగా మహిళలు ఎదగాలన్నది, పరిపాలనలో భాగస్వామ్యం కావాలన్న విషయంపై ఎవరికీ వ్యతిరేకత లేదు. రాజకీయాల్లో ధనబలం, కండబలం నిరోధించాలంటే మహిళలను రాజకీయాల్లోకి తీసుకుని రావాల్సిందే. ఆ విషయంలో మహిళకు ఆర్థిక స్వేచ్ఛను కూడా ఇవ్వాల్సిందే. ఆస్తిలో హక్కులు కల్పించాల్సిందే. ఒకవేళ గెలిచినా.. మహిళల్ని తమ ఆలోచనలకు తగ్గట్టుగా పనిచేయనివ్వాలి. సామాజిక, ఆర్థిక పరంగా మహిళలు చైతన్యవంతంగా ఉంటే మంచి సమాజాం ఏర్పడుతుంది. సీట్ల పెంపు వల్ల పెద్దగా ప్రయోజనం లేదు. మహిళా కోటాను అమలు చేయడం కోసం సీట్లు పెంచాలనుకోవడం సరికాదు. అందువల్ల ఉన్న సీట్లలో 33శాతం అమలు చేయడమో లేదా, ఇపుడు 542ను 200కు పెంచడమో సబబుగా ఉంటుంది. ఏకంగా 816కు పెంచడం దేశంపై ముఖ్యంగా పన్నులు కట్టే ప్రజలపై భారం మోపడమే అవుతుంది

# వనపర్తి జిల్లాలో దుకాణలకు లాటరీ పద్ధతిలో కేటాయిపు:జిల్లా కలెక్టర్

వనపర్తి జిల్లా విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 17: వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో ఉన్న దుకాణాలు, సూపర్ మార్కెట్, బ్యాంక్వెట్ హాల్ లను పారదర్శకంగా, లాటరీ పద్ధతి ద్వారా కేటాయించడం జరుగుతుందనీ,ఆసక్తి గలవారు నిర్దేశిత గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఒక ప్రకటనలో తెలిపారు. లాటరీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో మొత్తం 32 షాపులు అందుబాటులో ఉండగా, బ్యాంక్, సూపర్ మార్కెట్‌తో పాటు ఫస్ట్ ఫ్లోర్‌లో బ్యాంక్వెట్ హాల్ కూడా లాటరి ద్వారా కేటాయించబడనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి గడువు 18-04-2026 సాయంత్రం 5.00 గంటల వరకుగా నిర్ణయించబడింది. దరఖాస్తు ఫారం పొందడానికి ఫీజు రూ. 2,500/-గా నిర్ణయించబడింది. దరఖాస్తు ఫారం పొంది అప్లై చేసుకునేవారు దరఖాస్తు ఫారం తో పాటు నిర్దేశిత డీడీ ని కూడా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. దుకాణాలకు రూ. 15,000/-గా ఉండగా, బ్యాంక్వెట్ హాల్‌కు ఈఎండీ రూ. 50,000/- మరియు బ్యాంక్ & సూపర్ మార్కెట్‌కు ఈఎండీ రూ. 25,000/-గా నిర్ణయించబడిందనీ తెలిపారు. లాటరీ నిర్వహణ తేదీ 21-04-2026 ఉదయం 11.00 గంటలకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించబడుతుందన్నారు .ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. డిమాండ్ డ్రాఫ్ట్ (Secretary, AMC,



Wanaparthy Town) పేరున తీసుకుని రావలెను సూచించారు. షాపుల కేటాయింపు (32) షాపులలో జనరల్ కేటగిరి (16) షాపులు, బి.సి కేటగిరి (08) షాపులు, యస్.సి.కేటగిరి (05) షాపులు, యస్.టి కేటగిరి (02) షాపు, మరియు పి. హెచ్.సీ కేటగిరి (01) మొత్తం 32 షాపులు కలవు ÷ాశీవతీఎ పద్ధతి ద్వారా జరుపబడునను తెలిపారు. కేటాయింపులో నిబంధనలు షరతులు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయపు పనివేలలో నేరుగా కాని లేదా సెల్ నెంబర్లు। 7330733292 మరియు 7893633678 ఫోన్ చేసి తెలిసుకొనవాలని సూచించారు.

# మంత్రి నారా లోకేష్ ను కలసిన: తెలంగాణ టిడిపి నేత రామన్ గౌడ్

పెబ్బేరు, ఏప్రిల్ 17: (విజన్ ఆంధ్ర )తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎన్నికయినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ను తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ కలసి శుభాకాంక్షలు తెలిపారు.తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎంపిక చేయడం పట్ల కార్యకర్తలు, నేతలు హర్షం ప్రకటిస్తున్నారాని, కార్యకర్తల సంక్షేమ సారథిగా, తెలుగుదేశం పార్టీకి వారధిగా ఇన్నాళ్లూ సమర్థవంతంగా పనిచేసిన నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# భగ్గుమంటున్న బానుడు

## వనపర్తి జిల్లా లో రికార్డ్ స్థాయి ఉష్ణోగ్రతలు



పెబ్బేరు విజన్ ఆంధ్ర ఏప్రిల్ 17: ఏప్రిల్ నెలలోనే నిప్పులు చెరిగే ఎండలు జనాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43 నుంచి 44 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. శుక్రవారం కూడా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా 44 డిగ్రీలు 43.5 డిగ్రీలు, నమోదయ్యాయి. ఇక రాబోయే రోజుల్లో ఈ ఉష్ణగ్రోతలు మరింత పెరిగే అవకాశం ఉందని కొన్ని ప్రస్తుత ఉష్ణోగ్రతల కంటే 2 -3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్పింది . శుక్రవారం అధిక రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. గద్వాల,వనపర్తి జిల్లాలో అధిక ఉష్ణోగతలతో పాటు తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ జిల్లాల్లో సుమారు 41 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని పేర్కొంది. మరో రెండు రోజుల పాటు భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతాయిని వాతావరణ శాఖ వెల్లడించింది. గురువారం, శుక్రవారం ఉష్ణోగ్రతలు 42 నుంచి 45 డిగ్రీల మధ్యకు చేరే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇప్పటికే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయని పేర్కొంది. బుధవారం 275 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని.. శుక్రవారం గరిష్ఠంగా 43-44 మధ్య ఉష్ణోగ్రతలు నమోదుకు అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లా అధికారులు ,వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మధ్యాహ్నం వేళ బయటకు వెళ్లొద్దు రాబోయే 3 రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. వడదెబ్బ బాధితులకు తక్షణమే చికిత్స అందించేలా ఆసుపత్రుల్లో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్రం ఆరోగ్యశాఖ అధికారులు క్రింది స్థాయి అధికారుల ను ఆదేశించారు. దీంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆసుపత్రులకు, ప్రజలకు సూచిస్తూ వైద్యారోగ్యశాఖ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. "భారీ ఉష్ణోగ్రతల వల్ల డీహైడ్రేషన్, వడదెబ్బ కేసులు పెరిగే అవకాశముంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకలు, ఐవీ ఫ్లూయిడ్స్, అవసరమైన మందులు సిద్ధం చేసుకోవాలి. గ్రామస్థాయిలో ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది ద్వారా ఓఆర్ఎస్ పంపిణీ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలి. ప్రజలు కూడా మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయటకు వెళ్లకూడదు. తగినంత నీరు, ఓఆర్ఎస్, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలి. బయటికి వెళ్లేటప్పుడు తలకు టోపీ, తువ్వాలు వంటివి ధరించాలి. మసాలా, ఆయిల్ ఫుడ్ తినడం తగ్గించాలి. వడదెబ్బ లక్షణాలు గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలి. శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా పెరగడం, తల తిరగడం, వాంతులు, గుండె వేగంగా కొట్టుకోవడం, అపస్మారక స్థితికి చేరుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలనీ సూచించింది.

# వనపర్తి పురపాలక సంఘం పరిధిలో చలివేంద్రాలు



వనపర్తి జిల్లా విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 17:వనపర్తి జిల్లాలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని కలెక్టర్ ఆదర్శ సురబి ఆదేశాలతో వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని: మునిసిపల్ చైర్మన్ మాదవి స్పష్టం చేశారు. వేసవి కాలంలో తీవ్రమైన వేడి గాలులు ఉనందున్న పట్టణ ప్రజలకు వివిధ గ్రామల నుండి ప్రజలకు త్రాగు నీటి వసతి కల్పించుటకు చలి వెంద్ర కేంద్రాలు వివిధ ముఖ్య కుడలలో ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 1) వనపర్తి మునిసిపాల్ కార్యాలయం ముందు, 2) గాంధీ చౌక్ దగ్గర, ఊ) రాజీవ్ చౌక్, 4) కలెక్టర్ ఆఫీస్, నందు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ మాదవి, మునిసిపల్ వెంకటేశ్వర్లు, కమిషనర్, కౌన్సిలర్లు, యూనుస్ డి.ఇ.ఇ,,మేనేజర్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వర్ రెడ్డి , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత: ఐజీ డాక్టర్ గజరావు భూపాల్

వనపర్తి జిల్లా విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 17:రహదారి పైకి వచ్చే ప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలను పాటించి క్షేమంగా ఇంటికి చేరుకునేలా అవగాహన కల్పించడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 'అరైవ్ అలైవ్' కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఐజి గజరావ్ భూపాల్ స్పష్టం చేశారు.

శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా కొత్తకోట పట్టణంలోని ఏటీఆర్ ఫంక్షన్ హాల్ లో రోడ్డు భద్రత నియమాలపై, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు చేయాల్సిన గోల్డెన్ హవర్ రెస్పాన్స్ పై పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఐజి గజరావు భూపాల్, ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నారాయణపేట ఎస్పీ వినీత్ పాల్గొన్నారు. సందర్భంగా సమావేశానికి హాజరైన డ్రైవర్లకు, విద్యార్థులకు, ప్రజలకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఆసుపత్రికి తరలించడానికి ముందు మొదటి క్షణాల్లో (గోల్డెన్ అవర్) స్పందించాల్సిన తీరుపై అవగాహన కల్పించారు. సి పి ఆర్ చేయడం పైన అవగాహన కల్పించారు. డ్రైవర్లకు ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు. ప్రతి ఒక్కరు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐజి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక 50 శాతం మృత్యువాత చెందుతున్న వారు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారేని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్లలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని తెలియజేశారు. దేశంలో జరుగుతున్న ప్రమాదాల్లో ఎక్కువ శాతం మరణిస్తున్న వారిలో 18 నుంచి 40 ఏళ్లలోపు వారేనని, యుక్త వయసు గలవారు రోడ్డు ప్రమాదాల్లో మరణించకుండా కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



రహదారి భద్రత నియమాలను పాటించడం అత్యంత ముఖ్యమని ప్రతి ఒక్కరూ రహదారిపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించడంతోపాటు, కారులో ప్రయాణించే వారు అయితే సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని తెలియజేశారు. జిల్లాలో గత నాలుగు నెలల్లో వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇప్పటికే 20 కి పైగా మనుషులు దుర్మరణం చెందారని ఇది అత్యంత బాధాకరమని తెలిపారు. రాంగ్ రూట్లో ప్రయాణించడం సరైన పద్ధతి కాదని, సరైన మార్గంలో ప్రయాణించి క్రమశిక్షణగా నడుచుకోవాలి అన్నారు. ఎస్పీ వినీత్ మాట్లాడుతూ దేశంలో సంవత్సరానికి 5 లక్షల రోడ్డు ప్రమాదాలు జరిగితే, అందులో 1.2 లక్షల మంది మృతి చెందుతున్నారన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ హవర్లో క్షతగాత్రులకు చేయాల్సిన సహాయం చేస్తే మృతుల సంఖ్య చాలా వరకు తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీలు బాలాజీ నాయక్, వెంకటేశ్వర్లు, కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ, వైస్ చైర్పర్సన్ పల్లవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, ఇతర పోలీసు అధికారులు, డ్రైవర్లు విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలి

## ప్రతి నివాస ప్రాంతానికి శుద్ధి జలాలు సరఫరా జరగాలి

## అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపారి



నిజామాబాద్, ఏప్రిల్ 17 :(విజన్ ఆంధ్ర)వేసవి సీజన్ దృష్ట్యా తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలోని డొంకేశ్వర్, నందిపేట్, మాక్లూర్, ఆలూర్, ఆర్మూర్ మండలాల ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈలు, ఎం.పీ.ఓ లు, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులతో కలెక్టర్ మంచినీటి సరఫరా తీరుతెన్నులపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలంలోని ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, చేపట్టాల్సి ఉన్న మరమ్మతు పనులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది వేసవిలో ఏయే ప్రాంతాలలో దాహార్తి సమస్యలు ఉత్పన్నం అయ్యాయని ఆరా తీశారు. ఈసారి ఎల్ నినో ప్రభావం వల్ల సరిపడా వర్షాలు కురిసే అవకాశాలు లేవని వాతావరణ విభాగం అధికారులు చెబుతున్నందున, తాగునీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకునేలా ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు. చుక్క నీరు కూడా వృధా కాకుండా చూడాలని, చివరి ప్రాంతాలు, ఎత్తైన ప్రదేశాలలోని నివాసాలకు సైతం నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే ముందుగానే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని, సకాలంలో పనులు చేపట్టి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని అన్నారు. ఈ వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి నెలకొనకుండా అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడైనా మంచినీటి కోసం ప్రజలు నిరసనకు దిగితే, సంబంధిత ఎం.పీ.డీ.ఓలను బాధ్యులుగా పరిగణిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులతో సమన్వయాన్ని పెంపొందించుకుని, ప్రతి గ్రామంలో, మున్సిపల్ వార్డులలో ప్రజల అవసరాలకు సరిపడా పూర్తి స్థాయిలో రక్షిత మంచినీటి సరఫరా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. చేతి పంపులు, బోరు బావులకు తక్షణమే ఫ్లషింగ్ చేయించాలని అన్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థకు ఆటంకం కలిగేలా పైప్ లైన్లను ధ్వంసం చేయడం, వాల్వ్ లకు నష్టం చేకూర్చే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని, ఎంపీఓలు, ఏ.ఈలు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ రాజేందర్, డీపీఓ శ్రీనివాస్ రావు, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వర్, మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్, నియోజకవర్గం పరిధిలోని మండలాల ఎంపీడీఓలు, ఏ.ఈలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామానికి రక్షణ కవచం మాణిక్‌గూడలో ప్రాజెక్టు కరకట్ట నిర్మాణానికి శ్రీకారం

## జిల్లాకలెక్టర్ కె.హరిత

అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 17: అది ఒక గిరిజన కు గ్రామం. అక్కడ నివసిస్తున్న వారంతా పీవీటీజీలే. కొమురం భీం ప్రాజెక్టు నిర్మాణం సమయంలో మాణిక్‌గూడ గ్రామంలోని గిరిజనులకు పునరావాసం కల్పించారు. పునరావాస ప్రాంతంలో సీసీ రోడ్డు, అంగన్వాడి కేంద్రం, పాఠశాల వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. అయితే ప్రాజెక్టు కుడి కాలువ గ్రామ సమీపం నుంచి వెళ్లడం వల్ల వర్షాకాలంలో గ్రామానికి వెళ్లే రహదారి కోతకు గురవుతూ పెద్ద సమస్యగా మారింది. అమాయకమైన గిరిజనులు తమ సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో ఉండేవారు. ఫిబ్రవరి 24న దానాపూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ కె. హరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మాణిక్‌గూడ గ్రామ సర్పంచ్, గ్రామస్థులు తమ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కలెక్టర్ హరిత సంబంధిత అధికారులతో కలిసి గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. సమస్య తీవ్రతను గుర్తించి దాని పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి సమస్యను తీసుకెళ్లి నిధుల మంజూరుకు రిక్వెస్ట్ లెటర్ పొందారు. అనంతరం ఇరిగేషన్ శాఖ సెక్రటరీని ప్రత్యేకంగా కలిసి కరకట్ట నిర్మాణానికి రూ. 48 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఈ క్రమంలో మాణిక్‌గూడ గ్రామానికి వరద ముప్పు లేకుండా రక్షణ కరకట్ట నిర్మాణానికి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కోవా లక్ష్మితో కలిసి జిల్లా కలెక్టర్ కె. హరిత భూమి పూజ నిర్వహించారు.

గ్రామానికి ఎన్నాళ్లుగానో ఉన్న ప్రధాన సమస్య పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభమవడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ స్పందనతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రెండోరోజూ నల్లదుస్తులతో డిఎంకె సభ్యులు

## ఆదరాబాదరాగా చట్టాలను తేవడంపై కనిమొళి అభ్యంతరం

న్యూఢిల్లీ,ఏప్రిల్17:మహిళా రిజర్వేషన్ అమలు, లోక్‌సభ సీట్ల పెంపు బిల్లులపై పార్లమెంటులో రెండోరోజు చర్చ ప్రారంభమైంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ సభ సాగుతోంది. ప్రభుత్వ తీరుపై మరోసారి ప్రతిపక్షాలు మండిపడ్డాయి. సభలో చర్చ జరుగుతుండగా మహిళా రిజర్వేషన్‌పై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని ఆక్షేపించాయి. కేంద్ర ప్రభుత్వం తీరుపై డీఎమ్‌కే ఎంపీ కనిమొళి మండిపడ్డారు. డిఎంకె ఎంపిలు వరుసగా రెండోరోజూ నల్లదుస్తులతో సభకు హాజరయ్యారు. హోం మంత్రి అమిత్ షా పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని ఈ సందర్భంగా కనిమొళి అన్నారు.

# మక్కల రైతులకు భారీ ఊరట



బోథ్, ఏప్రిల్ 17,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో మక్కల (మొక్కజొన్న) కొనుగోళ్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మార్క్‌ఫెడ్ ద్వారా అధికారిక ఆర్డర్లు జారీ అయ్యాయి.కాంగ్రెస్ నాయకుల వినతికి స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మార్క్‌ఫెడ్ ఎండీ వి. శ్రీనివాస్ రెడ్డిని కలిసి సమస్యను ప్రతినిధి బృందం వివరించిందినియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ చొరవ, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి మార్గదర్శకత్వం, మంత్రి జూపల్లి కృష్ణారావు, డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాధవ్ మద్దతుతో పరిష్కారం లభించింది అని..బోథ్, ఇచ్చోడ మార్కెట్ యార్డుల్లో త్వరలో కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయి అని వారు తెలిపారు కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ, ప్యాక్స్ డైరెక్టర్ చట్ల ఉమేష్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు నరసింహ దాస్, యువ నాయకుడు అలపాటి అచ్యుతానంద రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కవి, సాహితీవేత్త మధు భావల్కర్ గారికి గౌరవ డాక్టరేట్ అవార్డ్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 17, (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ కు చెందిన కవి, సాహితీవేత్త మధు భవాల్కర్ కవి, సాహితీవేత్యం,కథలు,పాటలు,షేర్ శాహిరి ,బాబాసాహెబ్ అంబేద్కర్, బుద్ధుడు,పూలే లు సమాజానికి చేసిన సేవలను తన ప్రసంగాలతో ప్రజలను చైతన్యం చేయడం తోపాటు సుధీర్ఘ కాలంగా సమాజ సేవ చేసినందుకు ఆయన సేవలను గుర్తించిన లూసియానా అమెరికన్ యునివర్సిటీ పూణే గౌరవ డాక్టరేట్ అవార్డ్ ప్రకటించింది. ఈ నెల 19న యునివర్సిటీ లో అందజేయను న్నారు.మధు భవాల్కర్ గత 55 ఏళ్లుగా కవితలు రాయడం తోపాటు సాహిత్య సమ్మెళనం లో పాల్గొంటూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్,మరియు తతాగత్ ఆశయాల సాధనకు కృషి చేయడం జరిగింది. భవాల్కర్ కవితలు ప్రపంచంలోని 60 దేశలల్లో ప్రచురితం అవుతున్నాయి.దాంతోపాటు ఆయన రాసిన 10 గ్రంథాలు బాగా ప్రచారం చెందడం తో యునివర్సిటీ ఆయనను అవార్డ్ కు ఎంపిక చేసిందని,యునివర్సిటీ వర్గాలు తెలిపినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా అణగారిన వర్గాల అభివృద్ధి,చైతన్య పర్చడం లో నిరవతరం పోరాటం చేశారు.జాతీయ ,అంతర్జాతీయ వేదికలపై అంబెద్కర్, బుద్ధుడి సందేశాలను వినిపిస్తూ మారుమూల ప్రాంతాలకు తీసుకొని వెళ్లి వారి చైతన్యం కొరకు నిరంతరం కృషి చేస్తున్నారు.

## ప్రజా భవన్‌లో విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేఏసీ నాయకులు సమస్యలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు దృష్టికి



హైదరాబాద్ ,ఏప్రిల్ 17, (విజన్ ఆంధ్ర) ప్రజా భవన్‌లో విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేఏసీ నాయకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిసినారు.. జేఏసీ నాయకుల వినతి మేరకు సమస్యల పరిష్కారానికి చర్చల ద్వారానే ముందుకు వెళ్లాలని, ట్రాన్స్కో సిఎండితో వెంటనే సమావేశమై అంశాలపై చర్చించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ట్రాన్స్కో సిఎండితో చర్చలు జరగనున్న నేపథ్యంలో వెంటనే సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారులతో చర్చలకు అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,ఉద్యోగులు ప్రజలను మెప్పించే విధంగా పనిచేయాలని సూచించారు. వేసవిలో విద్యుత్ డిమాండ్ అత్యధికంగా ఉన్న ఈ సమయంలో అకస్మాత్తుగా సమ్మెకు వెళ్లడం సరికాదని పేర్కొన్నారు. సమస్యలన్నీ చర్చల ద్వారానే పరిష్కారం అవుతాయని, ప్రజా ప్రభుత్వం మానవీయ కోణంలో ఉద్యోగుల సమస్యలను పరిశీలిస్తుందని తెలిపారు.విద్యుత్ శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు ఎప్పుడు వచ్చినా ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా ఉంటుందని, ఆర్థిక భారం లేకుండా పరిష్కరించగలిగే అంశాలపై ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ తో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఆర్టిజన్ల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## గోపాల్ పేట మండలంలో ఒక ట్రాక్టర్, జెసిబి పట్టివేత

గోపాల్ పేట విజన్ ఆంధ్ర ఏప్రిల్ 17: వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం చెన్నూర్ వాగు నుంచి అక్రమ ఇసుకను తరలిస్తున్నా ఒక ట్రాక్టర్, జెసిబి రెవిన్యూ అధికారులు పట్టుకొని గోపాల్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు గోపాల్ పేట తహసీల్దార్ తిలక్ రెడ్డి తెలిపారు.అనుమతి లేకుండా ఇసుక ను తరలిస్తే కఠిన చర్యలు ఉ ంటాయని తెలిపారు.

# జిల్లాలోని మామిడి రైతుల వద్దకే కొనుగోలుదారులు:జిల్లా కలెక్టర్



వనపర్తి జిల్లా విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 17: రైతులు పండించిన మామిడి పంట కొనుగోలు చేయడానికి మామిడి పండ్లను కొనుగోలు రైతుల వద్ద కు వచ్చి కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని, అవకాశాలను మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. హొశుక్రవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో వనపర్తి జిల్లాలో మామిడి పంటకు సంబంధించి కొనుగోలుదారులు ' అమ్మకందారు కార్యక్రమాన్ని క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద హార్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో, ఆంధ్ర ప్రదేశ్ ఎగుమతుల అభివృద్ధి సంస్థ, ఎన్ హెచ్ బీ, ప్రసాద్ సీడ్స్ సంస్థల సమన్వయంతో ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరై మామిడి రైతులు ఏర్పాటు చేసిన, వివిధ రకాల మామిడి పండ్ల వంగడాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి, వివిధ రకాల మామిడి పండ్ల ప్రత్యేకతను తెలుసుకోవడంతోపాటు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించారు.హొ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్లోని ఐదు జిల్లాల నుండి వచ్చిన రైతులు పాల్గొని తమ మామిడి ఉత్పత్తులను ప్రదర్శించారు. మొత్తం 140 మంది రైతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మామిడి రైతుల వద్దకే కొనుగోలుదారులు వచ్చి, మంచి ధరకు మామిడి పండ్లను కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని, ఈ అవకాశాలను మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మామిడి తోటల రైతులకు కవర్లను అందజేయడం గొప్ప విషయమని ఎవరికైనా మామిడి కవర్లు ఇవ్వకపోతే వెంటనే అందజేయాలని సూచించారు. ఉ మ్మడి మహబూబ్ నగర్ లోని ఐదు జిల్లాల 140 మంది మామిడి రైతులు ఇక్కడికి వచ్చి తమ వద్ద ఉత్పత్తి అయ్యే వివిధ రకాల మామిడిపండ్ల వెరైటీలను కొనుగోలుదారుల ముందు ప్రదర్శించారని అధికారులు తెలిపారు. మొత్తం 12 మంది కొనుగోలుదారులు( ఎక్స్పోర్టర్స్ ) ఇందులో పాల్గొన్నట్లు తెలిపారు. 40 మంది రైతులు 250 టన్నుల మామిడిపండ్ల ఎగుమతులకు ఎక్స్పోర్టర్లతో ఒప్పందం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మామిడి పంట అమ్మకందారులు కొనుగోలుదారుల మార్కెటింగ్ సమావేశానికి సంబంధించిన బ్రోచర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో ఉ ద్యాన శాఖ జెడి బాబు, డిహెచ్ఎస్ఓ విజయభాస్కర్, ఏపీ ఎగుమతిదారుల అభివృద్ధి సంస్థ ఏపిఎం ఆర్బీ నాయుడు, ప్రసాద్ సీడ్స్ సీఈవో విజయభాస్కర్, శాస్త్రవేత్త వెంకటలక్ష్మి, రవి లక్ష్మి, ఏడీలు పద్మనాభం, జయరాజ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి: బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి



వనపర్తి జిల్లా విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 17:వనపర్తి డివిజన్ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్నా నిరవధిక సమ్మెకు మద్దతుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి డివిజన్ విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు కోరుతున్న దాంట్లో సమాన పనికి సమాన వేతనం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఒకరకవేతనం ప్రభుత్వ ఉద్యోగులకు ఒకరక వేతనం చెల్లించడం ఎంతవరకు సమంజసమని వైద్యారోగ్య, పోలీసు విద్యుత్ విభాగాలు అత్యవసర పరిస్థితులలో కుటుంబాన్ని వదిలి పనిచేస్తారని అత్యవసర కార్మికులు పది రోజులుగా నిరవధిక సమ్మెలో ఉంటే ప్రభుత్వం కల్లు తాగి నిద్రపోయిందనే అనుమానం వస్తుందని బీజేపీ నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు.వనపర్తిలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, స్పోర్ట్స్ చైర్మన్ శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ఉన్నా మరి ఒకరు కూడా సమ్మె చేస్తున్న కార్మికుల వైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయమనన్నారు.ఆర్టిజన్ల నిరవధిక సమ్మెకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు సంపూర్ణ మద్దతు తెలుపడం జరిగిందన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, యువమోర్చా పట్టణ అధ్యక్షులు ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు

## పాడి పశువుల నమోదు గడువును ఏప్రిల్ 23 వరకు పొడిగింపు

### ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నుషిత

గద్వాల ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర)యస్సి యాక్షన్ ప్లాన్ క్రింద పాడి పశువుల పథకాల నమోదు గడువును ఈ నెల 23వ తేదీ వరకు పొడిగించినట్లు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26 పథకాలలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో అర్హత కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువత కోసం అమలు చేస్తున్న ఎస్సీ యాక్షన్ ప్లాన్ పాడి పశువుల యూనిట్ల కోసం అర్హులైన అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ లోపు ఎస్సీ కార్పొరేషన్ అధికారిక పోర్టల్ ఓబిఎంఎంఎస్. ద్వారా ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఆన్లైన్ దరఖాస్తుతో పాటు అవసరమైన అన్ని పత్రాల జిరాక్స్ కాపీలను సంబంధిత మండల కేంద్రంలో రెండు సెట్లుగా సమర్పించాల్సిందిగా తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని తక్షణమే నమోదు చేసుకోవాలని కోరారు

## వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 17,(విజన్ ఆంధ్రా); జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్దేశిత గడువుల్లోనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలుగకుండా కేంద్రాల వద్ద టెంట్లు, త్రాగునీరు, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు.అలాగే, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయాలు లేకుండా తగినన్ని గన్నీ సంచులు, తూకపు యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వం అందించిన చెక్‌లిస్ట్ ప్రకారం అన్ని సామాగ్రి సమగ్రంగా ఉందో లేదో పరిశీలించి, పరికరాలు సక్రమంగా పనిచేసేలా ముందస్తు తనిఖీలు చేయాలని సూచించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో నిబంధనలకు అనుగుణంగా రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని, ధాన్యం స్వీకరణలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్‌ఫెడ్ ప్రతినిధులు మహేష్, మిలర్స్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆదాయపు పన్ను ప్రధాన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన "సురేష్ బట్టిని"



హైదరాబాద్ ఏప్రిల్ 2026 , విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఆదాయపు పన్ను ప్రధాన కమిషనర్‌గా సురేష్ బట్టిని (ఐ ఆర్ ఎస్ ), బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారి. కార్పొరేట్, వ్యాపార అసెస్‌మెంట్లు, ఆర్థిక దర్యాప్తులు, మూలం వద్ద పన్ను మినహాయింపు (టి డి ఎస్ ) అంతర్జాతీయ పన్ను విధానాలకు సంబంధించిన కీలక బాధ్యతలను నిర్వహించడంలో సురేష్ బట్టిని కి విస్తృతమైన అనుభవం ఉంది. మానవ వనరులు, ఆర్థిక వ్యవహారాలు, సమాచార సాంకేతికత, వ్యాపార విశ్లేషణ, ఆర్థిక దర్యాప్తుల వంటి అగ్రశ్రేణి నిర్వహణ విధుల్లో కూడా ఎంతో పరిపాలనా అనుభవాన్ని గడించిన సురేష్ బట్టిని ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఆదాయపు పన్ను ప్రధాన ప్రధాన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించడానికి ముందు, సురేష్ బట్టిని సెప్టెంబర్ 2024 నుండి ఏప్రిల్ 2026 వరకు హైదరాబాద్ ఆదాయపు పన్ను ప్రధాన కమిషనర్‌గా సమర్థవంతంగా సేవలందించారు, ఈ కాలంలోనే ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదాయపు పన్ను పరిపాలనను పర్యవేక్షించారు. ఆదాయపు పన్ను ప్రధాన ప్రధాన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించడంతో, సురేష్ బట్టిని ఇకపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల ఆదాయపు పన్ను పరిపాలనను పర్యవేక్షించనున్నారు.

## ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ నిర్మాణంతో సాధ్యత అధ్యయనం కోసం...

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఫీల్డ్ విసిట్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ లో ప్రతిపాదిత ఎయిర్‌పోర్ట్ నిర్మాణంపై సాధ్యత అధ్యయనం కోసం రక్షణ శాఖ అధికారులు, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులు, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంయుక్తంగా ఫీల్డ్ విజిట్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్ట్ నిర్మాణ సాధ్యతపై రక్షణ శాఖ, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త భాగస్వామ్యంతో అధ్యయనం చేయడానికి కేంద్ర మంత్రిత్వ శాఖలు ఈ ఫీల్డ్ విజిట్‌ను ఏర్పాటు చేయడం ఆనందకరమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వం, సంబంధిత కేంద్ర మంత్రులు మరియు తెలంగాణ ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో ఢిల్లీలో జరిగే తదుపరి సమావేశంలో ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్‌పై మరింత స్పష్టత వస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు

## దళారులను నమ్మిరైతులు నష్టపోవద్దు

### మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా రాజోళి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, పంట నాణ్యతను పరిశీలించారు.మద్దతు ధరతోనే రైతుకు మేలు జరుగుతుందని అన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తాము కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే రైతులు తమ పంటను విక్రయించుకోవాలని, తద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతు సోదరులు పాల్గొన్నారు.

## హిందూ మహాసమ్మేళనానికి సర్వం సిద్ధం



ములుగు ఏప్రిల్ 17, విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగు జిల్లా కేంద్రంలో నేడు శనివారం నిర్వహించనున్న విరాట్ హిందూ మహాసమ్మేళనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు నిర్వాహకులు తెలిపారు. దసరా ఉత్సవ సభ (రావణాసుర వధ) జరిగే ప్రదేశంలో సాయంత్రం ఐదు గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది. కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని భక్తులు కమిటీ వారు అందజేసిన నవధాన్యాలను తీసుకువచ్చి యాగంలో సమర్పించి భారతమాతతో పాటు హిందూ దేవతామూర్తుల ఆశీర్వాదం పొందాలని నిర్వాహకులు కోరారు. సమ్మేళనానికి హాజరయ్యే ప్రజలు తమ గ్రామాల నుంచి ఏర్పాటు చేసిన స్కూల్ బస్సుల ద్వారా రావాలని సూచించారు. పార్కింగ్ సౌకర్యంగా స్కూల్ బస్సులకు బిట్స్ స్కూల్ గ్రౌండ్, ద్విచక్ర వాహనాలకు సాధన స్కూల్ వెనుక ప్రదేశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. సుమారు పది వేల మందికి సరిపడే విధంగా అన్ని వసతులు కల్పించామని, సభ విజయవంతం కోసం కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేస్తున్నట్లు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతానికి కృషి చేయాలన్నారు .

## మక్తల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పోస్టల్ సేవింగ్స్ డే అవగాహన

మక్తల్ ఏప్రిల్ 17( విజన్ ఆంధ్ర) మక్తల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలోపోస్టల్ సేవింగ్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ మక్తల్ శాఖ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ మాట్లాడుతూ చిన్న పిల్లలకు పొదుపు ఎలా చేసుకోవాలి, ముఖ్యంగా ఆడపిల్లలకు ప్రధాన మంత్రి సుకన్య సంయోజన పథకం ద్వారా ఏ విధంగా మనం ఆడపిల్లలకు లబ్ధి పొందుతారు అనే విషయాన్ని ఆయన వివరించారు . అనంతరం పోస్టుమాస్టర్ రాజేష్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేయడం వలన కలిగే ప్రయోజనాల గురించి చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. పోస్ట్ ఆఫీస్ లో ఆర్డీలు, ఎఫ్ డి లు,సేవింగ్స్, చాలా పథకాలు ఉన్నాయని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మక్తల్ పోస్ట్ అధికారి రాజేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, చిన్నారులు, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ అవర్ లో ప్రాణాలను కాపాడవచ్చు

## 'గోల్డెన్' సమయంలో సరైన చికిత్స అందించాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, ఏప్రిల్17(విజన్ ఆంధ్ర):రోడ్డు ప్రమాదాల సమయంలో డ్రైవర్లు 'గోల్డెన్ అవర్' మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్షతగాత్రులకు అవసరమైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాఅన్నారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న 'అరైవ్ - అలైవ్' కార్యక్రమం నేపథ్యంలో శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో "గోల్డెన్ అవర్" అంశంపై డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు భయపడి అక్కడి నుంచి వెళ్లిపోకుండా, బాధితులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి, దగ్గరలోని ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల్లో గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని, ఆ సమయంలో సరైన చికిత్స అందితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.అలాగే ఏదైనా ప్రమాదాన్ని చూసిన వ్యక్తులు వెంటనే స్పందించి, ప్రాథమిక చికిత్స (ఝా=) అందించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చున్నారు. ప్రమాదం చేసి పారిపోవడం తీవ్రమైన నేరమని, భారతీయ న్యాయ సంహిత ప్రకారం కఠిన శిక్షలు అమల్లో ఉన్నాయన్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని, ప్రమాదం గమనించిన వారు అక్కడే ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత అని వివరించారు.ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించే వారికి ప్రభుత్వం అమలు చేస్తోన్న "రాహవీర్",




"పీఎం రాహత్" పథకాల ద్వారా ప్రోత్సాహకాలను అందిస్తోందని, ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.బాధితులను రక్షించడం ఒక మానవతా ధర్మమని, ఆ సమయంలో సహాయం చేయడం వల్ల మన ద్వారా దేవుడే ఆ పని చేయిస్తున్నాడని భావించాలన్నారు.అంబులెన్స్ సేవలను నిర్వహిస్తోన్న ఈఎంఆర్ఐ మార్గదర్శకాలను పాటిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో సమయానికి స్పందించటం ద్వారా ప్రాణాలను కాపాడాలని కలెక్టర్ కోరారు.అనంతరం డీసీపీ మాట్లాడుతూ ప్రజలు సురక్షితంగా ప్రయాణించి తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలన్న లక్ష్యంతో "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం జరిగే రోడ్డు ప్రమాదాల్లో అధిక సంఖ్యలో ప్రాణ నష్టం చోటు చేసుకుంటోందని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అందువల్ల ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వెనుక కూర్చునే వ్యక్తులు కూడా ఖచ్చితంగా హెల్మెట్ వినియోగించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు "గోల్డెన్ అవర్" అత్యంత కీలకమని, ఆ సమయంలో చాకచక్యంగా స్పందించి, గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు.అదే విధంగా, బాధితులకు "పీఎం రాహత్ పథకం" ద్వారా ఆరోగ్య భద్రత కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం బయటకు వెళ్లిన ప్రతి వ్యక్తి సురక్షితంగా తిరిగి ఇంటికి చేరడం అని, మానవ తప్పిదాలను నివారించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, అవసర సమయంలో తోటి వారికి సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు.తదనంతరం ఏసిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సమయంలో "గోల్డెన్ అవర్" అత్యంత ప్రాముఖ్యత కలిగిన సమయమని తెలిపారు. ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే ఒక ప్రాణాన్ని కాపాడవచ్చని అన్నారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు తక్షణమే సహాయం అందించి, అవసరమైతే సీపీఆర్ చేయడం ద్వారా వారి ప్రాణాలను నిలబెట్టవచ్చని వివరించారు.ప్రతి ఒక్కరూ ప్రాథమిక చికిత్స గురించి అవగాహన కలిగి ఉండటం అవసరమని పేర్కొన్నారు. అదే విధంగా పాఠశాల బస్సుల భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అంతకుముందు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న క్షతగాత్రులను గోల్డెన్ అవర్ లో సీపీఆర్ చేసే విధానాన్ని వైద్యాధికారులు రవి కృష్ణ, సరిత, అలాగే 108 సేవలపై 108 ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ రాము, అదే విధంగా రాహవీర్ పథకం, పీఎం రాహత్ పథకాలపై ఐఆర్ఏడీ డీఎం (ఎన్ఐసి) టీ. శివ ప్రసాద్ డ్రైవర్లకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి, పూర్తి అవగాహన కల్పించారు.అనంతరం లారీ, ఆటో అసోసియేషన్ సభ్యులు, పాఠశాల బస్, ఆటో, లారీ డ్రైవర్లకు లైసెన్స్ లను అందించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ పండరి చేతన్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మల్లిఖార్జున రావు, ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్, వైద్యాధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, ఆటో, లారీ, బస్ డ్రైవర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్: హరిత



అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్:17 వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ హరిత అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలో అడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సిబ్బంది హాజరు రిజిష్టరును పరిశీలించి ఆరోగ్య కార్యకర్తలు, గ్రామాలను సందర్శించి వడ గాలుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించారు. మందుల నిల్వల గదిని పరిశీలించారు. సరిపడా మందుల నిల్వలు ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, అంగన్వాడి కార్యకర్తల వద్ద వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూపర్ వైజర్లు ఆరోగ్య కార్యకర్తల, ఆశాల, పని తీరుపై పర్యవేక్షించాలన్నారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన వారితో కలెక్టర్ ముచ్చటించారు. వడ దెబ్బ తగిలిన వారికి తక్షణ చికిత్సలు అందించేందుకు ఆసుపత్రిలో అవసరమైన మౌళిక వసతులు,మందులు సిద్దం చేసుకోవాలన్నారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారితో స్నేహ బావంతో వ్యవహరించాలన్నారు.

ఈ కార్యక్రమములో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## పాడి గేదెల పథకం దరఖాస్తు గడువు పొడిగింపు




కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ద్వారా 2025-26 ఆర్థిక సవత్సరానికి అమలు చేస్తున్న పాడి గేదెల పంపిణీ పథకంకు దరఖాస్తుల గడువును ఈ నెల 23 వ తేదీ వరకు పొడిగించడం జరిగింది అని సురేష్ కుమార్, కార్యనిర్వాహక యస్.సి కార్పొరేషన్ జిల్లా అధికారి తెలియజేయడం జరిగింది. ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవటానికి ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,అప్ లోడ్ చేయడానికి కుల ధృవీకరణ పత్రం,ఆదాయ ధృవీకరణ పత్రం ద్వారా మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ తప్పని సారి ఉండాలి. కావున ఆసక్తి గల షెడ్యూల్డు కులాలకు చెందిన అభ్యర్థులు ముందుగా ఆన్ లైన్ లో దరఖాస్తు పూర్తి చేసి , అట్టి దరఖాస్తును సంబందిత గ్రామీణ ప్రాంతం ప్రజలు ఎంపీడీవో కార్యాలయంలో, పట్టణ ప్రజలు మున్సిపాల్ కమిషనర్ కార్యాలయములో సమర్పించాలని సూచించడం జరిగింది.

## రేపే యాదాద్రి లక్ష్మీ నరసింహుని విశ్వ శాంతి మహా యజ్ఞం లోక కళ్యాణం

### శాసన మండలి మాజీ చైర్మన్ మున్నూరు కాపు నిచ్చన్నదాన సత్ర చైర్మన్ నేతి విద్యా సాగర్



విజన్ ఆంధ్ర(17) హైదరాబాద్‌రేపు ఆదివారం ఉదయం ఐదు గంటల నుండి రాత్రి పది గంటల వరకు, యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి పాదాల చెంత ఉన్న, మున్నూరు కాపు, కాపు సత్రంలో, విశ్వ శాంతిని కోరుతూ శ్రీ సుదర్శన నరసింహ మహా యజ్ఞం, కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నామని, శాసన మండలి మాజీ చైర్మన్, మున్నూరు కాపు కాపు నిత్య అన్నదాన సత్ర చైర్మన్ నేతి విద్యాసాగర్ అన్నారు, 108 మంది దంపతులచే హోమం,1008 మంది దంపతులచే కళ్యాణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఏర్పాటు చేస్తున్నామని, ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అద్భుతమైన ఈదైవ అవకాశాన్ని వినియోగించుకొని, నరసింహ స్వామి దీవెనలు పొందాలని కోరారు

## నిబంధనల మేరకే లే అవుట్లకు అనుమతులు

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ నిబంధనలను అనుసరించి లే - అవుట్ లకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ లే అవుట్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లేఅవుట్ల అనుమతుల జారీ విషయంలో అధికారులు అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనుమతుల కోసం కమిటీ కి వచ్చిన జిల్లా కేంద్రానికి సంబంధించి నాలుగు లేఅవుట్ల దరఖాస్తుల పై అన్ని శాఖల అధికారుల క్లియరెన్స్ ను కలెక్టర్ అడిగారు. అయితే లే అవుట్ కమిటీ కి వచ్చిన నాలుగు లే అవుట్ లలో రెండు లే అవుట్ లకు కలెక్టర్ అధ్యక్షతన కమిటీ అనుమతులు జారీ చేసింది. మిగతా రెండు లే అవుట్ల అనుమతులను కమిటీ నిరాకరించింది. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, , పంచాయతీరాజ్ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి, డిటిసిపిఓ కిరణ్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ,ఆర్ అండ్ బి, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి ని కలిసి సమస్యలను వివరించిన జేఏసీ నాయకులు

ఖమ్మం ఏప్రిల్ 17 విజన్ ఆంధ్ర సమస్యల పరిష్కారానికి చర్చల ద్వారానే ముందుకు వెళ్లాలని, ట్రాన్స్కో సిఎండితో వెంటనే సమావేశమై అంశాలపై చర్చించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ట్రాన్స్కో సిఎండితో చర్చలు జరగనున్న నేపథ్యంలో వెంటనే సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారులతో చర్చలకు అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారు మాట్లాడుతూ,ఉద్యోగులు ప్రజలను మెప్పించే విధంగా పనిచేయాలని సూచించారు. వేసవిలో విద్యుత్ డిమాండ్ అత్యధికంగా ఉన్న ఈ సమయంలో అకస్మాత్తుగా సమ్మెకు వెళ్లడం సరికాదని పేర్కొన్నారు. సమస్యలన్నీ చర్చల ద్వారానే పరిష్కారం అవుతాయని, ప్రజా ప్రభుత్వం మానవీయ కోణంలో ఉద్యోగుల సమస్యలను పరిశీలిస్తుందని తెలిపారు.విద్యుత్ శాఖ ఉద్యోగ



సంఘాల నాయకులు ఎప్పుడు వచ్చినా ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా ఉ ంటుందని, ఆర్థిక భారం లేకుండా పరిష్కరించగలిగే అంశాలపై ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ తో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఆర్టిజన్ల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదాల్లో ప్రాణరక్షణకు 'గోల్డెన్ అవర్' కీలకం

### సీపీఆర్ అవగాహన

### ప్రాణరక్షణలో పోలీస్ పాత్ర కీలకం,

### సిపిఆర్ నిర్వహణ

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఎప్రిల్ 17ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో రోడ్డు భద్రత, ప్రజల ప్రాణాల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన"అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిపిఆర్ నిర్వహణపై జిల్లా కలెక్టర్ స్వయంగా సిపిఆర్ నిర్వహించి అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో తక్షణ స్పందన, గాయపడిన వారికి ప్రాణరక్షణ కల్పించే గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతతో పాటు సీపీఆర్ నిర్వహణపై జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్ పోలీస్ అధికారులకు విస్తృతంగా శిక్షణ, అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించడం, వెంటనే సహాయక చర్యలు చేపట్టడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రమాదం జరిగిన తొలి గంటను గోల్డెన్ అవర్ గా పరిగణిస్తారని, ఈ సమయంలో అందించే వైద్య సహాయం అత్యంత కీలకమని కలెక్టర్ వివరించారు.ప్రమాద స్థలానికి చేరుకున్న వెంటనే




బాధితుల పరిస్థితిని అంచనా వేయడం, అవసరమైన ప్రాథమిక వైద్య సహాయం అందించడం, అలాగే సీపీఆర్ నిర్వహణ ద్వారా గుండె ఆగిపోయిన వ్యక్తుల్లో ప్రాణం నిలుపుకునే అవకాశాలు పెరుగుతాయని ప్రతి పోలీస్ అధికారి ఈ నైపుణ్యాన్ని తప్పనిసరిగా నేర్చుకోవాలని, ఇది కేవలం విధి నిర్వహణకే కాకుండా సమాజ సేవలోనూ కీలకమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.రోడ్డు భద్రతా చర్యలు కేవలం నియమాలు అమలు చేయడానికే పరిమితం కాకుండా, ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఉండాలని, ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలపై విస్తృత ప్రచారం చేయాలని, వాహనదారుల్లో బాధ్యతాయుత ప్రవర్తనను పెంపొందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా నిపుణుల ఆధ్వర్యంలో సీపీఆర్ నిర్వహణ విధానాన్ని ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, బాధితుడిని ఎలా ఉంచాలి, ఛాతీపై ఒత్తిడి ఎలా ఇవ్వాలి వంటి అంశాలను వివరంగా చూపించారు. పోలీస్ అధికారులు కూడా ప్రత్యక్షంగా పాల్గొని సీపీఆర్ పద్ధతులను అభ్యసించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి నాయక్,జిల్లా పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన ప్రతి ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి,

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఎప్రిల్ 17 మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో పర్యటించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలిం చి ,పనుల్లో ఆలస్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ దశలో ఉన్న గృహాల నాణ్యత, వేగం, లబ్ధిదారుల అవసరాల తీరు తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు.కలెక్టర్ ఇంటి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలిస్తూ, పనుల నాణ్యత ప్రమాణాలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నారు. నిర్మాణంలో ఎక్కడైనా లోపాలు కనిపిస్తే తక్షణమే సరిచేయాలని, భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ముఖ్యంగా గృహనిర్మాణ పథకాల ద్వారా అర్హులైన పేదలకు సొంత ఇల్లు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రతి లబ్ధిదారుడికి నాణ్యమైన గృహం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన ఇళ్ల సంఖ్య, నిర్మాణంలో ఉన్న ఇళ్లు, ఇంకా ప్రారంభం కాని ఇళ్ల వివరాలను సమీక్షించి, పనులు నెమ్మదిగా ఉన్న చోట వేగం పెంచాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, లబ్ధిదారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి పనులను సమయానికి పూర్తి చేయాలని, పనుల పర్యవేక్షణను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి దశలో బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.అలాగే, పనుల పురోగతిపై మున్సిపల్



స్థాయిలో నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలని, ప్రతి దశలో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సిబ్బంది మధ్య సమన్వయం లోపించకుండా అన్ని శాఖలు కలిసి పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు సాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, హౌసింగ్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్ అనుదీప్



ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 17 విజన్ ఆంధ్రా ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, రోడ్డు భద్రత వారోత్సవాల కి సంబంధించి నిర్వహించిన వ్యాసరచన పోటీలలో త్రివేణి విద్యార్థులు వనీషా రెడ్డి, మెహక్ ముస్కాన్, సాకేత్ రామ్, లాస్య, చంద్ర సిద్ధార్థ్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు, ఈ సందర్భంగా స్థానిక ఆర్టీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, మరియు నగర మేయర్ పునుకొల్లు నీరజ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి వారిని అభినందించారు.విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి శుభాకాంక్షలు తెలియజేశారు . పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో ఎప్పుడు అత్యుత్తమ ప్రతిభ ని కనబరుస్తారనీ తెలియజేశారు. విజేతలైన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, తదితరులు అభినందించారు.

## తెలంగాణ ప్రజలహక్కుల సాధనకే జనజాగృతి

### జనజాగృతిఆవిర్భావసభకు భారీగాతరలిరండి

### రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాధవి

### జిల్లా అధ్యక్షులు గవినోళ్ళ శ్రీనివాస్



నారాయణపేట, ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర) తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసమే జన జాగృతి పార్టీ కవితక్క ఆవిర్భవిస్తుందని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాధవి నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ళ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా పార్టీ కార్యాలయంలో ఈనెల 25న హైదరాబాద్ లో జరిగే జన జాగృతి పార్టీ ఆవిర్భావ గోడవిడుదలచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాటం చేయడానికి కవితక్క ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భవిస్తున్నారనిసబ్బండ వర్గాల పార్టీ అని,ఇది తెలంగాణ ప్రజల కోసం ఏర్పడుతున్న పార్టీ ఈనెల 25న పార్టీ ఆవిర్భావ సభకు నారాయణపేట జిల్లా నుండి వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.,నిన్న పార్లమెంట్ లో తేజస్వి సూర్య మాటలను కవితక్క ఖండించింద ని కానీ తెలంగాణ లో ఉన్న నాయకులు బహిరంగంగా ఆయన మాటలు ఖండించలేకపోతున్నారని విమర్శించారు. తెలంగాణ జాగృతి పార్టీ ఆవిర్భావ సమావేశం కు జిల్లా నుండి పెద్దఎత్తున కార్యకర్తలను తరలిస్తామని అన్నారు.డీ లిమిటేషన్ లో నూతనంగా ఏర్పడే పార్లమెంట్ స్థానాలలో నారాయణపేట జిల్లా కేంద్రంను పార్లమెంట్ స్థానంగా ప్రకటించి ఈప్రాంత అభివృద్ధి కి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలోనారాయణ పేట పట్టన జాగృతి అధ్యక్షులు చంద్రు ముదిరాజ్ మయూరి, మద్దూర్ మండలం అధ్యక్షులు శ్రీనివాస్, కొత్తపల్లి అధ్యక్షులు శివశంకర్ వివిధ మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యసభ డిప్యూటి చైర్మన్‌గా మరోమారు హరివంశ్

న్యూఢిల్లీ,ఏప్రిల్17: రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ ఎన్నికయ్యారు. ప్రతిపక్ష అభ్యర్థులు ఎవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఆయన ఉపసభాపతి బాధ్యతలు చేపట్టడం ఇది మూడోసారి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ డిప్యూటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన అనుభవం రాజ్యసభకు ఎంతో అవసరమని అన్నారు. ఆయన అందరినీ కలుపుకుని వెళ్లాలని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. హరివంశ్ నేతృత్వంలో సభ మరింత శక్తిమంతం అవుతుందని అన్నారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా నూతన ఉపసభాపతికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రతిపక్షానికి కూడా తగిన ప్రాధాన్యం ఇస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఆయన అందరి వాడని అన్నారు. ఇటీవల ఆయన రాజ్యసభ పదవీకాలం ముగిసింది. దీంతో ఆయనను రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేశారు.

# జిల్లాలో రబీ సీజన్‌కు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి,

### వరి కొనుగోలులో ఎక్కడైనా నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవు, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఎప్రిల్ 17శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐ.డీ.ఓ.సీ భవనంలో సన్నాహక, వరి కొనుగోళ్లపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, రాబోయే రబీ 2025 ▪26 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్, రవాణా, లీగల్ మెట్రాలజీ అధికారులు, డీసీఓల సీఈఓలు, డీఆర్డీఓల ఏపీఎంలు, మండల వ్యవసాయ అధికారులు, వరి మరియు గన్నీ రవాణా కాంట్రాక్టర్లు, ఏఎంసీ కార్యదర్శులు, సివిల్ సప్లైస్ అధికారులు, బాయిల్డ్ మరియు రా రైస్ మిల్లుల ప్రతినిధులతో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ అమరేందర్, ఉన్నతాధికారులతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించడం, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై సమగ్రంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. ధాన్యం సేకరణ గరిష్ట స్థాయికి చేరుకున్న నేపథ్యంలో, నిల్వల వద్ద ఆలస్యం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అవసరమని, నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రబి సీజన్లో 1,87418 ఎకరాల్లో దాదాపుగా 1 లక్ష 20 వేల మంది రైతుల నుండి 4 లక్షల 44033 మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారని రైతులు తమ పంటకు న్యాయమైన ధర పొందేలా ప్రభుత్వం చేపట్టిన వరి కొనుగోలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. వరికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించిన సాధారణ రకం ₹2,369/క్వింటాల్, ఏ-గ్రేడ్ రకం ₹2,389/ క్వింటాల్ మద్దతు ధర ప్రకారం రైతులకు అందించాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా క్వింటాలుకు ₹500 రూపాయలు చొప్పున రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రవాణా ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా పరిపాలన కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని, కాంట్రాక్టర్లు నిర్దేశించిన సంఖ్యలో వాహనాలను అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉన్న ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా ట్రాన్స్పోర్ట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రతి సెక్టార్‌కు సుమారు 25 ప్రత్యేక లారీలను ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు. నిల్వ గిడ్డంగులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చూడాలని, ధాన్యం నాణ్యత కాపాడే చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ధాన్యాన్ని స్వీకరించి సమయానికి మిల్లింగ్ పూర్తి చేయాలని, రైతులు తమ పంటను విక్రయించిన తర్వాత చెల్లింపులు ఆలస్యం కాకుండా ఉండటానికి రవాణా వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు. ఈ క్రమంలో, వాహనాల కొరత కారణంగా ధాన్యం తరలింపులో జాప్యం జరిగితే సంబంధిత ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైన లారీలు ఏర్పాటు చేయడంలో విఫలమైతే, ఆయా కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చే అవకాశం ఉందని, రవణ పరంగా ఇబ్బందులు తలెత్తితే సస్పెన్షన్ చేస్తానని డీఎం సివిల్ సప్లై ను కలెక్టర్ హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, రైతులు కేంద్రాలకు వచ్చిన వెంటనే వారి ధాన్యాన్ని తక్షణమే తూకం వేసి నమోదు చేసి కొనుగోలుప్రక్రియవేగవంతంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తీవ్ర ఎండల నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీటి సదుపాయం, విశ్రాంతి కోసం నీడ ఏర్పాట్లు, అవసరమైన చోట తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలని ఇటీవలి కాలంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో రైతులు పంటల విక్రయం కోసం గంటల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని, ఈ పరిస్థితుల్లో తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, ముఖ్యంగా వృద్ధరైతులు, మహిళా రైతులు తీవ్ర ఎండల కారణంగా అసౌకర్యానికి గురవుతున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో చల్లని త్రాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ఫ్యాన్లు లేదా గాలి సౌకర్యం కల్పించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదనంగా, అవసరమైతే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని తప్పనిసరిగా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడడం ప్రభుత్వ ప్రాధాన్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. రబి సీజన్‌లో అకాల వర్షాలు కురిసే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసే పంట తడవకుండా అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో గన్ని బ్యాగులు తగిన మోతాదులో నిల్వ ఉంచాలని, అవసరమైనప్పుడు వెంటనే రైతులకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని, అకాల వర్షాల కారణంగా ధాన్యం నష్టపోకుండా ఉండేందుకు ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా తార్పాలిన్ కవర్లు (తాట్పల్లిన్) సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, అవసరమైన సదుపాయాలన్నీ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం అధికారుల ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తేనే కొనుగోలు ప్రక్రియ విజయవంతమవుతుందని పేర్కొంటూ, ప్రతి అధికారి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం చోటుచేసుకున్నా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

## పార్లమెంట్ వద్ద ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి నిరసన



ఖమ్మం ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్రా)పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య రాష్ట్ర విభజనపై ద్వేషపూరితంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పార్లమెంట్ వద్ద తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడటాన్ని భారత్- పాకిస్తాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ బలిదానాలకు కాంగ్రెస్సే కారణమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కూడా వెనక్కు తీసుకోవాలని, ఇది తెలంగాణ అమరవీరుల త్యాగాలను అవమానపరచడమే అని అన్నారు. బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ పట్ల ద్వేషాన్ని వెళ్ళగక్కారని, పార్లమెంటు రికార్డుల్లో ఈ వ్యాఖ్యలను శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేస్తూ.. " బిజెపి క్షమాపణలు చెప్పాలి", " తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించాలి" అంటూ..నినాదాలతో హోరెత్తించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పెంచాలి



ఖమ్మం ఏప్రిల్ 17 ( విజన్ ఆంధ్ర) జిల్లాలో మొక్కజొన్న పంట దిగుమతి వచ్చిన పంటను కొనుగోలు చేయకపోవడం కారణంగా అటు వంటను నిలువ చేసుకునే సౌకర్యం లేక ప్రభుత్వం కొనుగోలు చేయక పంట అంతా ఆగమయితుందని రైతులు ఆందోళన చెందుతున్నారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు శుక్రవారం నాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఎకరానికి 50 క్వింటాలకు పైగా మొక్కజొన్నలు దిగుమతి వస్తుంటే కేంద్ర ప్రభుత్వం 26 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తానని కొర్రి పెడుతుందని ఆయన అన్నారు ప్రతి రెవెన్యూ గ్రామంలో కొనుగోలు ఏర్పాటు చేయాలని, కొనుగోలు పరిమితులు ఎత్తివేసి రైతు వద్ద ఉన్న ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు వచ్చే వ్యవసాయ సీజన్ నాటికైనా రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలని ఆయన కోరారు తెలంగాణ రాష్ట్రంలో 36 శాతానికి పైగా కౌలు రైతులే వ్యవసాయం చేస్తున్నారని, నిజంగా వ్యవసాయం చేసే కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు అందని పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా పేరిట భూ యజమానులు ఖాతాలో పెట్టుబడి సాయం చేయటం సరికాదని పెట్టుబడి సాయాన్ని వాస్తవ సాగు దారులకే ఇవ్వాలని కోరారు కౌవులు రైతుల సంరక్షణ కోసం తీసుకువచ్చిన 2011 చట్టాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశాల్లో డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకులు సిహెచ్ శిరోమణి కే శ్రీను శోభ లక్ష్మణ్ దేవల ప్పారావు దరావత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి

### అదనపు ఓపీ బ్లాక్ ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



గోదావరిఖని ఏప్రిల్-17(విజన్ ఆంధ్ర)గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై అధికారులతో చర్చించి,ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని మెడికల్ ఓపీ, న్యూ బ్లాక్, ఐసీయూ బ్లాక్, ఎమర్జెన్సీ విభాగం, డ్యూటీ డాక్టర్ల గదులను పరిశీలించారు. ఆసుపత్రి ప్రాంగణంలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. శానిటేషన్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సంబంధిత ఏజెన్సీ వెంటనే తనను కలవాలని సూచించారు. రోగుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని బెడ్ స్ట్రెంగ్త్ పెంపు కోసం చర్యలు తీసుకోవాలని, మెడిసిన్ విభాగానికి అదనంగా ఒక ఓపీ బ్లాక్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ల్యాబ్ యంత్రాలు, ఎయిర్ కండిషనింగ్ వంటి పరికరాల్లో లోపాలు తలెత్తితే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డాక్టర్ లు కృపా బాయి,రాజు,సంబంధిత అధికారులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17,(విజన్ ఆంధ్ర)వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషంట్ రిజిస్టర్, మందుల నిల్వలు, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆస్పత్రిలో కొనసాగుతున్న పోస్టుమార్టం పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలికస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యను పరిశీలించి మరింత పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మెకు సన్నాహంగా గేట్ మీటింగ్



ఖమ్మం, ఏప్రిల్ 17 ( విజన్ ఆంధ్ర)ఖమ్మం డిపో జెఎసి ఆధ్వర్యంలో ఈరోజు సమ్మెకు సన్నాహకంగా గేట్ మీటింగ్ నిర్వహించి కరపత్రాలను రిలీజ్ చేసి కార్మికులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు పాటి.అప్పారావు ఖమ్మం రీజియన్ జేఏసీ నాయకులు ఎల్. ఆర్. కే రావు, కోటయ్య, బొల్లి కొండ. వెంకన్న, బూసిరెడ్డి వెంకటరెడ్డి మరియు డిపో జేఏసీ చైర్మన్ బేతంపూడి బుచ్చిబాబు, జగన్, ప్రదీప్ కుమార్, ఎం.ఎం.రావు, జే.కే కుమార్,కవిత,ఆదిలక్ష్మి, రాధా, నాగమణి, తాహిర్ పాషా, చలపతి రెడ్డి, రామకృష్ణ, రాణి తదితరులతో పాటు సుమారు 60 మంది కార్మికులు పాల్గొని సమ్మెకు సిద్ధమని ప్రకటించినారు. ఈ గెట్ మీటింగ్ ఉద్దేశించి రాష్ట్ర జేఏసీ మీడియా ఇన్చార్జ్ పాటి. అప్పారావు మాట్లాడుతూ గత నెల 13వ తారీఖున 31 డిమాండ్స్ తో సమ్మె నోటీసు జారీ చేయడం జరిగిందని రెండుసార్లు లేబర్ కమిషనర్ దగ్గర చర్చలకు పిలిచిన యాజమాన్యం రాలేదని తెలియజేసినారు. ఎలక్ట్రికల్ బస్సుల వలన హైదరాబాద్ సికింద్రాబాద్ రీజన్లో డ్రైవర్ల బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలని 32వ డిమాండ్ గా సమ్మె నోటీసులు చేర్చడం జరిగిందని తెలియజేసినారు. ఈ 32 డిమాండ్ల సాధన కోసం జేఏసీ ఈనెల 13వ తారీఖున సమ్మె డేట్ ను ప్రకటిస్తూ 22 ఏప్రిల్ 2026న ఆర్టీసీలో మొదటి డ్యూటీ నుండి నిరవధిక సమ్మె ప్రారంభిస్తున్నామని తెలియజేసినారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని యాజమాన్యం, కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని తెలియజేసినారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించి యూనియన్లను పునరుద్ధరించాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వాలని, 2021, 2025 వేతన సవరణ అమలు చేయాలని కోరినారు. ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు వారికీ ధారాధత్నం చేయడాని వెంటనే మానుకోవాలని, ఆ డిపోలలో పనిచేసే కార్మికులను ఆ డిపోలలోనే కొనసాగించాలని అన్యాయంగా బదిలీలు చేయరాదని కోరినారు. అన్ని కేటగిరీల ఉద్యోగులకు సంపూర్ణ ఉద్యోగ భద్రతను ప్రకటించాలని తెలియజేసినారు. ఈ గెట్ మీటింగ్ ఉద్దేశించి జిల్లా జేఏసీ కన్వీనర్ ఎల్ ఆర్ కే రావు మాట్లాడుతూ సమ్మెను విజయవంతం చేయడం కోసం ఖమ్మం రీజియన్ లోని 7 డిపోల కార్మికులు సిద్ధంగా ఉండాలని సమ్మె నోటీస్ ఇవన్నీ కార్మిక సంఘాలు కూడా ఈ సమ్మెను బలపరిచి విజయవంతం చేయాలని కోరినారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నాయకులు బొల్లికొండ.వెంకన్న, భూసిరెడ్డి.వెంకటరెడ్డి మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా యావత్ కార్మిక వర్గం సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని వెంటనే యాజమాన్యం జోక్యం చేసుకొని సమ్మెను నివారించడం కోసం ప్రయత్నం చేయాలని కోరినారు. ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలు, మేధావులు, తెలంగాణ ప్రజలందరూ ఈ సమ్మెకు సహకరించి విజయవంతం చేయాలని కోరినారు.


# యువజన, క్రీడాకారుల నుండి వివిధ కోర్సులలో దరఖాస్తులు స్వీకరణ

### జిల్లా యువజన సేవల అధికారి హనుమంత రెడ్డి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17,(విజన్ ఆంధ్ర)భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గ్వాలియర్‌లోని లక్ష్మీబాయి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఎల్ ఎన్ ఐ పి ఈ) ద్వారా 2026▪27 విద్యా సంవత్సరానికి డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ కోచింగ్ (డీ ఎస్సి), పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఫిట్‌నెస్ మేనేజ్‌మెంట్ (పి జి డి ఎఫ్ ఎం), పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ కండిషనింగ్ (పీజీ డి ఎస్సి) మరియు బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (బి పి ఈ డి) కోర్సులకు ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన సేవల అధికారి తెలిపారు.

అర్హతలు, వయోపరిమితి, ప్రవేశ పరీక్ష వివరాలు, దరఖాస్తు విధానం తదితర పూర్తి సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్ ఑఑఑.శ్రీఅఇజూవ. వఎఋ.ఇఅ- లో పొందవచ్చు. ఆసక్తి గల యువజనులు మరియు క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరడమైనది. మరిన్ని వివరాల కోసం జిల్లా యువజన సేవల కార్యాలయం, మంచిర్యాల అధికారిచరవాణి 07514000887 నంబర్ లో సంప్రదించవచ్చు.


## కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన ప్రేమలత కి సింగరేణి అధికారుల శుభాకాంక్షలు.



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర)కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రేమలత ని సింగరేణి కొత్తగూడెం ఏరియాకు చెందిన అధికారులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా జిల్లా న్యాయమూర్తి కి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఆమె తన పదవీకాలంలో న్యాయ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు న్యాయం మరింత చేరువ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఒ టూ జి ఎం కోటిరెడ్డి , ఏజీఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ. మరియు భూక్య తావూర్య నాయక్ పాల్గొన్నారు.

# పి ఆర్ సి నివేదిక వెంటనే అమలు చేయాలి


## పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నారాయణపేట , ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర) ప్రభుత్వం పిఆర్సి నివేదిక వెంటనే అమలు చేసి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని టీజీఈ జెఎసి చైర్మన్ నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మొగులప్ప, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు యాదగిరి జనార్దన్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శివరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం టి జి ఈ జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నారాయణపేట కలెక్టర్ కార్యాలయం వద్ద, ఆయా మండల కేంద్రాల్లో తాసిల్దార్ కార్యాలయంలో వద్ద ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన తెలుపుతూ నారాయణపేట కలెక్టర్ ప్రతీక్ జైన్ కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండవ పిఆర్సి కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం పిఆర్సి గడువును పొడిగించకుండా వెంటనే నివేదిక తెప్పించుకొని సంఘాలతో చర్చించి 51 శాతం ఫిట్మెంట్ తో అమలు చేయాలని, పెండింగ్ బిల్లు లు ఒకేసారి చెల్లించాలని, ఈ హెచ్ ఎస్ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. 2024 మార్చి నుండి రిటైర్ అయిన 12000 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయు లకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఏక మొత్తంగా రూ 10,000 కోట్లు కేటాయించి పెండింగ్ బిల్లులు అన్ని క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. జిపిఎఫ్, సిపిఎస్ ఉపాధ్యాయుల డిఏ బకాయిలు విడుదల చేయాలని, బకాయి ఉన్న నాలుగు వాయిదాల డీఏలను ప్రకటించాలని, హెల్త్ కార్డుల పై నగదురహిత వైద్యం అందించాలని ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలను రూపొందించి పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని, ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని, 2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోటీజీవో జిల్లా అధ్యక్షులు మటి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డెప్ప పెన్షనర్ ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ,సంతోష్ కుమార్, ప్రభుత్వ లెక్చరర్ ల సంఘం, నర్సింహా రెడ్డి,రామ్ రెడ్డి, రెవిన్యూ సంఘం మధు, ట్రెసా రామకృష్ణ , ట్రెసారీ సంఘం తిరుమలేష్, జిటిఏ భీమయ్య,పంచాయతి కార్యదర్శులు సంఘం బాలరాజు, డీటీఫ్ సూర్య చంద్ర,డీపీఆర్ఓ రషీద్, తాసిల్దార్ లు అలివేలమ్మ అమరేందర్ కృష్ణ రాణి , సురేందర్, బాటు టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్ పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, టి పి టి ఎఫ్ అధ్యక్షులు దేవేంద్రప్ప,రఘువీర్, బాలాజీ, బసప్ప, శ్రీనివాస్, ఉదయ భాను,జనార్దన్, మహాదేవ్,శ్రీధర్,రాణి,జయసుధ,ఎం ఎస్ కుమార్,వాణిశ్రీ, శశికళ, పర్వీన్, శ్రీదేవి, శ్రీకాంత్, నర్సింలు, కాలేబ్,అధిక సంఖ్య లో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం, పసుపు, మొక్కజొన్న కొనుగోళ్ళ పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, ఏప్రిల్ 17 :( విజన్ ఆంధ్ర ) రైతుల ప్రయోజనార్ధం జిల్లాలో యాసంగి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం సేకరణ, పసుపు, మొక్కజొన్న కొనుగోళ్ళ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపేందుకు వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ధాన్యం, మొక్కజొన్న, పసుపు విక్రయాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు కంట్రోల్ రూమ్ 08462-220183 నెంబర్ కు సంప్రదించి ఫిర్యాదులు, సలహాలు, సూచనలు అందించవచ్చని సూచించారు. ప్రతి రోజు ఉదయం 8.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు కంట్రోల్ రూమ్ పని చేస్తుందని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు కంట్రోల్ రూమ్ లో అందుబాటులో ఉంటారని, రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, వరి ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణ కోసం రాష్ట్ర స్థాయిలో అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ లు 1967కు లేదా 18004250033 కు రైతులు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి : ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

వనపర్తి జిల్లా విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 17: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వనపర్తిలో 2026-27 సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయనీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. విజయలక్ష్మి ఒక ప్రకటనలోతెలిపారు. తమ కళాశాలలో బి.ఎ (హెచ్ ఈ పి) బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, బీకామ్ జనరల్, బీఎస్సీలో ఎం ఎస్ సి ఎస్, ఎం ఎస్ డి ఎస్, ఎంపిసి, బి జెడ్ సి, ఎం జెడ్ సి. గ్రూపులో అడ్మిషన్స్ కొరకు ఆసక్తి గలవారు టెన్త్, ఇంటర్ మార్క్స్ మెమోలు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఐదు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ ఉండాలని సూచించారు.కళాశాలలో సంప్రదించాలనీ కాలేజి చిరునామా. అనూస్ కాలేజ్ బిల్డింగ్ నాగవరం తండ. వనపర్తి వివరాల కోసం 7995010680, 9603827681, 9618458162 నెంబర్లను సంప్రదించగలనీ ప్రిన్సిపల్ డి. విజయలక్ష్మి పేర్కొన్నారు.

## బిసి ఓబీసీ మహిళలకు అన్యాయం చేస్తే సహించం

### ఢిల్లీ జంతర్ మంతర్ల పసి బిడ్డతో నిరసన తెలిపిన డాక్టర్ చల్లా సౌజన్య






విజన్ ఆంధ్ర(17) హైదరాబాద్ ఎన్ ఎస్ యు ఐ మాజీ నేషనల్ సెక్రటరీ, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సల్ల సౌజన్య తన పసిబిడ్డతో ఢిల్లీ జంతర్ మంతర్లో నిరసన తెలుపుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓ బి సి, బిసి మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆమె తన రెండు నెలల పసికందుతో కలిసి పాల్గొనడం. ప్రస్తుత పరిస్థితుల తీవ్రతను స్పష్టంగా చూపిస్తోంది, ఒక తల్లి, ఒక విద్యావేత్త, ఒక నాయకురాలు, తన కుటుంబ బాధ్యతల మధ్యలో కూడా సమాజ న్యాయం కోసం వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి ఏర్పడటం అత్యంత విచారకరం అని, మహిళా రిజర్వేషన్ బిల్లును దేశ వ్యాప్తంగా స్వాగతించినప్పటికీ, అందులో బీసీ, ఓబీసీ. మహిళలకు ప్రత్యేక కోటా లేకపోవడం సమానత్వ సూత్రాలకు విరుద్ధంగా ఉ ందంటూ, మహిళలు సమానం అనే భావనను అమలు చేయాలంటే, సామాజిక మరియు ఆర్థికంగా వెనుక బడిన వర్గాల మహిళలకు కూడా సరైన ప్రాతి నిధ్యం కల్పించడం అత్యవసరం అని, డాక్టర్ సౌజన్య ఈపోరాటం వ్యక్తిగత ప్రయోజనం కోసం కాదు, సామాజిక న్యాయం, సమాన హక్కులు, సమగ్ర ప్రాతినిధ్యం కోసం జరుగుతున్న ఉద్యమం అన్నారు, ఈసందర్భంలో కేంద్ర ప్రభుత్వం బిసి మహిళల ఆవేదనను గమనించి, మహిళా రిజర్వేషన్ బిల్లులో తగిన మార్పులు చేసి, అన్ని వర్గాల మహిళలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి నిరసనలు జరగడం ప్రజా స్వామ్యానికి ఆందోళన కలిగించే విషయం అంటూ, ఒక తల్లి తన పసికందుతో కలిసి రోడ్లపై నిరసన చేపట్టాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వ్యవస్థపై ప్రశ్నలు లేవ నెత్తుతోంది

## కలివేరు ఆదివాసీ మహిళల పేరిట 'ఇసుక సొసైటీ'ని ఏర్పాటు చేయాలి

### ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర డిమాండ్



ఎచర్ల, ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర): భద్రాచలం నియోజకవర్గం, చర్ల మండలంలోని కలివేరు గ్రామ పంచాయతీ పరిధిలో గల ఆదివాసీ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం వారి పేరిట ప్రత్యేకంగా ఇసుక సొసైటీ ని ఏర్పాటు చేయాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఎఆదివాసీ మహిళల జీవనోపాధిని మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎకలివేరు గ్రామంలో ఇసుక సొసైటీ ఏర్పాటు చేసి, ఆదివాసీ మహిళలు స్వయం సమృద్ధి సాధించేలా తెలంగాణ ప్రభుత్వం అండగా నిలవాలి.గిరిజన సంక్షేమ శాఖ మరియు భద్రాచలం ఐటీడీఏ (ఐటిడిఏ) ద్వారా ఈ సొసైటీకి ప్రత్యేక నిధులు కేటాయించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి.ప్రభుత్వం నుండి సరైన ఆర్థిక సహకారం అందకపోతే, అమాయక ఆదివాసీ మహిళలు ప్రైవేట్ కాంట్రాక్టర్ల చేతిలో, బినామీలు మరియు బ్రోకర్ల చేతుల్లో మోసపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పి ఓ) ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి, గిరిజనేతరుల జోక్యం లేకుండా పూర్తిగా ఆదివాసీ మహిళలకే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎఆదివాసీల సహజ వనరులపై వారికే పూర్తి హక్కులు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని ఇరప రాజు దొర ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## జూన్ 2 లోగ పి ఆర్ సి ని అమలు చేయాలి




నిజామాబాద్ ఏప్రిల్17:( విజన్ ఆంధ్ర)జూన్ 2వ తేదీ లోగ పి ఆర్ సి ని అమలు చేయాలనీ శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా ఐడిఓసి కార్యాలయం ముందు టి జి ఈ జే ఏ సి ఉద్యోగ ఉపాధ్యాయ గజిటెడ్ కార్మికుల పెన్షనర్ ల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.నిరసన కార్యక్రమానికి టీజీఈ జేఏసీ రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ జనరల్ పులగం దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... . తెలంగాణ ఉద్యమ అనంతరం 10 సంవత్సరాల తర్వాత ఉద్యోగుల సమస్యలపై ఉద్యమించుటకు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ , సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు అధ్యక్షతన, 206 పైగా భాగస్వామ్య సంఘాలతో టీజీఈ జేఏసీ ని స్థాపించి, పలుమార్లు 69 పైగా డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేసినప్పటికీని, ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యోగుల సమస్యలను పెడచెవిన పెట్టడం వల్ల, ఉద్యమ కార్యచరణను ప్రకటించిన నేపథ్యంలో... ఇదివరకే ప్రభుత్వానికి నివేదించిన 69 డిమాండ్ లో అతి ముఖ్యమైన నాలుగు డిమాండ్లలో మొదటిది, పి ఆర్ సి కమిటీ వేసి 30 నెలల గడుస్తున్నప్పటికిని నేటికి నివేదిక తెప్పించుకోకపోవడం విడ్డూరమని, అతి త్వరగా 51% ఫిట్మెంట్ తో, 2 వ పిఆర్సిని, అమలు చేయాలనిరెండవది ఉద్యోగులకు 13 వేల కోట్లకు పైగా బకాయి పడ్డ పెండింగ్ బిల్లుల అన్నింటిని ఏక మొత్తంగా విడుదల చేయాలని, మూడవది అతి ముఖ్యమైనది ఉద్యోగులకు కొత్త హెల్త్ ఇన్సూరెన్స్ విధానాన్ని అమలు చేస్తూ, ఆరోగ్య కార్డులను అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టి మరచినట్టు కాదని, సెప్టెంబర్ 2004 తర్వాత నియమించబడిన ఉద్యోగులందరికీ సీపీఎస్ స్కీం నుండి రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,వీటితోపాటు మిగతా 64 డిమాండ్లను కూడా పరిష్కరించాలని, నిరసన ప్రదర్శనను చేపట్టామని... ఉద్యమ కార్యచరణలో భాగంగా, మే 5 న సామూహిక నిరాహార దీక్షలు నిర్వహిస్తామని తెలుపుతూ, అయినను రాష్ట్ర ప్రభుత్వం ,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే, రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.అనంతరం టీజీఈ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ... ఉద్యమ కార్యచరణలో భాగంగా, నిరసన కార్యక్రమానికి విచ్చేసిన టీజీఈ జేఏసీ రాష్ట్ర బాధ్యులు పులగం దామోదర్ రెడ్డి కి టీజీఈజేఏసీ జిల్లా భాగస్వామ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు, అన్ని శాఖల ఉద్యోగులకు మహిళా ఉద్యోగ సోదరులందరికీ ఉద్యమాభివందనాలు తెలియజేస్తూ... టీజీఈజేఏసీ రాష్ట్ర బాధ్యులు దామోదర్ రెడ్డి గారు తెలిపినట్టు పైన తెలిపిన నాలుగు డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనియెడల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యమ కార్యచరణను నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నామని, దీనికి గాను ఉద్యోగులందరూ సమాయతశీ కావాలని తెలిపారు సూచించారు.నిరసన కార్యక్రమానికి వీరితోపాటు టీజీఈజేఏసీ జిల్లా కోకన్వీనర్ మోహన్ రెడ్డి, కో చైర్మన్లు రమేష్, రమన్ రెడ్డి, ధర్మేందర్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, సురేష్, పండరినాథ్, వైస్ చైర్మన్లు విజయ్ సింగ్, శేఖర్ ,అమృత్ కుమార్, ప్రశాంత్ ,మోహన్, ఫైనాన్స్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్,టీజీఈ జేఏసీ జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, అంగన్వాడీ ఉ ద్యోగులు, మహిళా ఉద్యోగ సోదరీమణులు అధిక సంఖ్యలో నిరసన కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వేబ్రిడ్జ్ మోసండ రైతుల కష్టానికి నష్టం

గరిడేపల్లి, ఏప్రిల్ 17వేబ్రిడ్జ్ మోసంతో రైతుల కష్టానికి నష్టం వాటిల్లిన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం తాళ్ళ మల్కాపురం గ్రామంలోని వేబ్రిడ్జ్ మోసం వెలుగులోకి వచ్చింది.తూకం వేయడంలో అవకతవకలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.వెలిదండ గ్రామానికి చెందిన గండు సతీష్ ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట పైరు బోరెంలో పోసుకుని తాళ్ల మల్కాపురం శ్రీ వెంకటేశ్వర వెయిట్ బ్రిడ్జి లో వేమెంట్ పెట్టగా 4440 కాంటా వచ్చింది.అక్కడ నుంచి మిర్యాలగూడ వైష్ణవి మిల్లుకి పోగా అక్కడ కూడా వేమెంట్ పెట్టడంతో 4560 కాంట వచ్చింది.120 కేజీలు తక్కువ రావడంతో రైతు శ్రీ వెంకటేశ్వర వెయిట్ బ్రిడ్జి యాజమాన్యం యమగాని అనిల్ ని అడిగితే మా ఇష్టం మా దగ్గర అలానే వస్తుంది క్వింటా కాకపోతే మూడు క్వింటాలు తేడ వస్తుందని రైతుతో దురుసుగా ప్రవర్తించడని రైతు ఆందోళన వ్యక్తం చేశాడు.ఈ మోసం కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు. ఎంతో కష్టపడి పండించిన ధాన్యానికి సరైన ధర రావాల్సిన చోట,తూకం లోపాల వల్ల నష్టం వాటిల్లుతుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకున్న కానీ శ్రీ వెంకటేశ్వర వెయిట్ బ్రిడ్జి తీరు మారడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే వేబ్రిడ్జ్‌పై తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## దళిత మానవ హక్కులను రక్షించుకుందాం

### -- సీవీఎంసీ కమిటీ కన్వీనర్ నాగన్న పిలుపు

మహబూబ్నగర్ రూరల్ ఏప్రిల్ 17 విజన్ ఆంధ్ర దళిత మానవ హక్కుల రక్షించుకుందామని సివిఎంసి కమిటీ కన్వీనర్ నాగన్న పిలుపునిచ్చారు.శుక్రవారంమహబూబ్నగర్ రూరల్ మండలం కు సంభందించిన సీవీఎంసీ కన్వీనర్ దళిత బహుజన శ్రామిక యూనిన్ కోడూరు నాగన్నాను అంబెద్కర్ కళాభావాన్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . కొకన్వీనర్స్ గా తెలంగాణ గ్రామపంచాయతీ మల్టిపర్పస్ వర్కర్స్ యూనియన్ నుండి మానస,స్వతంత్ర భారత మహిళా ఫెడరేషన్ నుండి నాగమ్మ,మహిళ సంఘం నుండి అంజమ్మ,వ్యవసాయ వృత్తి దారుల యూనిన్ నుండి మాటగాళ్ల వెంకటయ్య,మాలదసరి సంఘం నుండి శ్రీనివాసులు,ఎరుకాలసంఘం నుండి చెన్నయ్య,తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కమిటీ దళిత మానవ హక్కులను రక్షించుకుందాం అంటూ ముందుకు వచ్చింది.అట్రాసిటీ చట్టం ను పూర్తి స్థాయిలో అమలు చేయుటకు పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.అంతకుముందు దళిత బహుజన శ్రామిక యూనిన్,పిప్యూల్స్ యాక్షన్ ఫర్ రూరల్ ఆవేకింగ్ (పార) సంయుక్తంగా ఈ సమావేశాను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ఆనందం,మండల కో ఆర్డినేటర్ చిన్నయ్య,వెంకటస్వామి,తదితరులున్నారు

## ప్రాణాలను కాపాడటం కేవలం పోలీసుల పని కాదుప్రతి పౌరుడి బాధ్యత జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు



గద్వాల ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల్ జిల్లాలో రోడ్డు భద్రతపై అరుదైన చైతన్య తరంగం ఉద్భుతమైంది. గద్వాల మండల కేంద్రంలోని వజ్రా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమం కేవలం అవగాహన సమావేశం కాదు, ప్రాణాలను కాపాడే ప్రజా ఉ ద్యమంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసిందని జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు వేదికపై నుంచి ఇచ్చిన సందేశం సభను కదిలించింది.నా గ్రామంలో యాక్సిడెంట్ వల్ల ఒక్క ప్రాణం కూడా పోకూడదు ఇది ప్రతి సర్పంచ్ తీర్మానంగా మారాలి అని గట్టిగా పిలుపునిచ్చారు.ఆయన మాటల్లో స్పష్టత, ఆవేదన, బాధ్యత స్పష్టంగా ప్రతిబింబించాయి. గ్రామాల్లో హెల్మెట్ వినియోగాన్ని కచ్చితంగా అమలు చేయాలని, చిన్న వయస్సులో ట్రాక్టర్లు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద విషాదానికి కారణమవుతుందని హెచ్చరించారు.గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రమాదం జరిగిన మొదటి గంటలోపు బాధితుడిని ఆసుపత్రికి చేర్చితే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. బాధితులను ఆసుపత్రికి తరలించే వారికి ఎటువంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేసి ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీమ్ గురించి వివరిస్తూ -- ప్రమాద బాధితుడిని ఆసుపత్రికి చేర్చిన వారికి రూ.25,000 ప్రోత్సాహకం, బాధితుడి చికిత్సకు రూ.1.5 లక్షల వరకు ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అత్యంత ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ఎస్పీ శ్రీనివాసరావు స్వయంగా వేదికపై సీపీఆర్ (సిపిఆర్) ప్రదర్శించడం, ఒక ఉన్నతాధికారి స్వయంగా ప్రాణరక్షణ విధానాన్ని చూపించడం పాల్గొన్న వారిని ఆశ్చర్యానికి గురిచేయడంతో పాటు స్ఫూర్తినిచ్చింది.వైద్య నిపుణులు రాజు, షఫీ, అభినేష్ ల బృందం ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలను ప్రాక్టికల్‌గా వివరించారు. శ్వాస మార్గాలను సరిచేయడం, రక్తస్రావాన్ని అదుపులో పెట్టడం, వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడం, సీపీఆర్ విధానం వంటి అంశాలను స్పష్టంగా తెలియజేశారు. సభలో పాల్గొన్న సర్పంచులు, యువత ఈ శిక్షణను ఆసక్తిగా స్వీకరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ వై. మొగులయ్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల పాత్ర అత్యంత కీలకమని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరు శ్రీను మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి అవగాహన పెంపొందితేనే నిజమైన మార్పు వస్తుందని సూచించారు. కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ, అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లి ప్రజల్లో ప్రాణ భద్రతపై స్థిరమైన అవగాహన కల్పించడమే లక్ష్యమని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనంపై పోలీస్ స్టేషన్‌కు ఎవరూ రావద్దని స్పష్టం చేశారు.గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిఎస్పీ వై. మొగులయ్య, సిఐ టంగుటూరు శ్రీను, గ్రామ సర్పంచులు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### ఈనెల 20 నుంచి 26 వరకు సంక్షేమ వారోత్సవాలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో చేయాల్సిన కార్యక్రమాలపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, వసతి గృహాల వార్డెన్లతో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ఆయా సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై సంబంధిత వార్డెన్ లతో కలెక్టర్ చర్చించారు. ఆయా వసతి గృహాల్లో వసతికి మించి విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే అదనపు సౌకర్యాలు కల్పించేందుకు ప్రతిపాదనలు చేసి పంపాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర నిధులతో సంక్షేమ వసతి గృహాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 20న మొదటి రోజు ఆయా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించి లబ్ధిదారులకు అవగాహన కలిగించాలన్నారు. ఈనెల 21న వసతి గృహాలలో ఉండి వెళ్లిన విద్యార్థులకు మండల స్థాయిలో కెరీర్ గైడెన్స్ పై కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 22న ఆయా వసతి గృహాలలో నీటి వసతి, విద్యుత్, సీసీ కెమెరాలు, పెయింటింగ్, మరుగుదొడ్ల నిర్వహణ, తదితర మైనర్ రిపేర్ లను చేయించేందుకు వీలుగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. 23న పేరెంట్, టీచర్స్ మీటింగ్ ను మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ఈనెల 24న స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలపై ఇంటర్ చదివిన విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఏటీసీ వద్దకు తీసుకెళ్లి ఎంప్లాయిమెంట్ జనరేషన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈనెల 25న ఉమ్మడి జిల్లా స్థాయిలో అచ్చంపేట వద్ద వసతి గృహాల విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తుండగా, గద్వాల కలెక్టరేట్లో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ, ఆరోగ్యంపై అవగాహన కలిగించాలన్నారు. ఈనెల 26న మండల స్థాయిలో పెద్ద గ్రామపంచాయతీలలో బడిబాట అవగాహన, ఇతర కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, డిడబ్ల్యుఓ సునంద, ఇతర అధికారులు, వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పక్కన డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

### కార్పొరేటర్ మునిగడప పద్మ



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర)కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం నుండి విజయవాడ వైపు వెళ్లే జాతీయ రహదారి పక్కన తక్షణమే డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టాలని 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ అధికారులను కోరారు. శుక్రవారం ఆమె విజ్ఞప్తి మేరకు డివిజన్‌లోని సమస్యలను పరిశీలించేందుకు డీఈ రవి కుమార్ పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మ మాట్లాడుతూ, నేషనల్ హైవే పక్కన సింగరేణి సివిల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఉన్న పాత డ్రైనేజీలు పూర్తిగా పూడికతో నిండిపోయి, ఆక్రమణలకు గురయ్యాయని తెలిపారు. స్వల్ప వర్షం కురిసినా రహదారి మొత్తం చెరువులా మారిపోతుందని, దీనివల్ల వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.మార్కెట్ వెనుక భాగంలో సుమారు 10 గృహాలకు సంబంధించిన డ్రైనేజీ సమస్యను కూడా ఆమె అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సైడ్ డ్రైనేజీ మార్గాలను ఆక్రమణలతో మూసివేయడంతో మురుగు నీరు నిల్వై దోమలు, పురుగులు పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నదని వివరించారు. తక్షణమే డ్రైనేజీ నీరు బయటికి వెళ్లే మార్గాలను ఏర్పాటు చేయాలని కోరారు.ఆక్రమణలను తొలగించే ముందు సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి, వారికి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటూ డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు. జాతీయ రహదారిపై నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.అలాగే డివిజన్‌లో ఎనిమిది కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని, కిన్నెరసాని మంచినీటి పథకంలో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు తాగునీరు అందించాల్సిందిగా కోరారు.ఈ విషయంపై స్పందించిన డీఈ రవి కుమార్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ పర్యటనలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, ఏఈబీ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ కలాం తదితరులు పాల్గొన్నారు.

## వెంచర్ల ఏర్పాటు దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూమి అభివృద్ధిలో భాగంగా వెంచర్ల ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హాజీపూర్ మండలం వేంపల్లి, మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతాలలో వెంచర్ ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులకు సంబంధించి భూమిని హాజీపూర్ మండల తహసిల్దార్ పుష్పలత, పట్టణ ప్రణాళిక అధికారి సంపత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వెంచర్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరింత పెరిగిన బంగారం ధర

హైదరాబాద్,ఏప్రిల్17:భారత్‌లో బంగారం ధరలు గత మూడు రోజులుగా ఎంతో కొంత పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ అనిశ్చితులు తగ్గుతాయన్న సంకేతాలతో పాటు అక్షయ తృతీయ సమీపిస్తున్న తరుణంలో పసిడికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. గత మూడు రోజుల్లో పసిడి ధరలు సుమారు రూ.3 వేల మేర పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ కథనం ప్రకారం, ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,580గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,42,610గా ఉంది. వెండి ధర దాదాపుగా స్థిరంగానే ఉంది.

# "ఎవ్రీ చైల్డ్ రీడ్స్ సెలబ్రేషన్స్" లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్

ముదిగొండ, ఏప్రిల్ -17 (విజన్ ఆంధ్రా)ముదిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ఎవ్రీ చైల్డ్ రీడ్స్ సెలబ్రేషన్స్" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ముదిగొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మమేకమై వారి పఠన నైపుణ్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్కిట్లు ప్రదర్శించడం, కథలు చదవడం, ఆత్మ విశ్వాసంతో పఠనం చేయడం వంటి కార్యక్రమాలు చూసి తాను ఎంతో ఆనందానికి లోనయ్యానని కలెక్టర్ తెలిపారు. "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" కార్యక్రమం ప్రారంభించిన ఉద్దేశ్యం నెరవేరుతోందని, సాధించిన పురోగతిపై సంతోషం వ్యక్తం చేశారు. చదవడం ఒక అత్యంత ముఖ్యమైన నైపుణ్యమని, చదవగలిగితే రాయడం, మాట్లాడడం సులభమవుతాయని అన్నారు. చదవలేని పిల్లలకు ఆత్మవిశ్వాసం తగ్గిపోతుందని, ఈ సమస్యను ప్రారంభ దశలోనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 29 వేల మంది విద్యార్థులు పఠన నైపుణ్యాలు సాధించారని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని స్వంతంగా స్వీకరించి విజయవంతం చేయడం అభినందనీయమని, ప్రతి ఉపాధ్యాయునికి తన అభినందనలు తెలియజేశారు. ప్రారంభంలో కేవలం 12-13 శాతం మంది విద్యార్థులు మాత్రమే వాక్యాలు చదవగలిగితే, ప్రస్తుతం అది 84 శాతానికి పెరగడం ఉపాధ్యాయుల కృషి ఫలితమని తెలిపారు. మిగిలిన 16 శాతం మంది విద్యార్థులు కూడా పఠన నైపుణ్యాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ప్రతి రోజూ ఒక గంట సమయం కేటాయిస్తూ పఠన నైపుణ్యాల పెంపుకు ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి మరింత ఉత్సాహంతో కార్యక్రమాన్ని కొనసాగించి, ఇండిపెండెన్స్ డే నాటికి 100 శాతం పఠన నైపుణ్యాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. వాక్యాలు చదవడమే కాకుండా, ప్రవాహంగా చదవడం, అర్థం చేసుకోవడం కూడా సమానంగా ముఖ్యమని అన్నారు. 3వ తరగతికి నిమిషానికి 30 పదాలు, 4వ తరగతికి 40 పదాలు, 5వ తరగతికి 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను సాధించాలని సూచించారు. చదివిన విషయాన్ని అర్థం చేసుకునే సామర్థ్యం కూడా పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేకంగా రూపొందించిన టిఎల్ఎం చాలా ఉపయోగకరంగా ఉందని, ముదిగొండలో నిర్వహించిన టిఎల్ఎం మేళా, పోటీలు ప్రశంసనీయమని తెలిపారు. బడి బాట కార్యక్రమంలో "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" వీడియోలను ప్రదర్శించి, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమం కలెక్టర్‌గా తనకు అత్యంత సంతృప్తి ఇచ్చిందని, ఒకసారి పిల్లలు చదవడం ప్రారంభిస్తే వారికి ఇక ఎలాంటి అడ్డంకి ఉండదని తెలిపారు. ఆనతరం ప్రతిభ కనబడిన విద్యార్థులకు బహుమతులు, మెమెంటో, ప్రశంస ప్రతాలను కలెక్టర్ బహుకరించారు.

# హెల్మెట్ తప్పనిసరి వేగం ప్రమాదకరం

## గోల్డెన్ అవర్‌లో సరైన చర్యలు ప్రాణరక్షణకు కీలకం
## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు
## డీఎస్పీ ఆదినారాయణ



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర)ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో కీలక భాగమైన "అరైవ్ - అలైవ్" కార్యక్రమం కింద టూ టౌన్ పరిధిలోని రుద్రంపూర్‌లో ఆర్‌సిఒఎ క్లబ్‌లో కళాశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత నియమాలు, ప్రమాదం జరిగిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్సపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, డ్రైవర్లు పాల్గొని ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది కేవలం నిబంధన మాత్రమే కాకుండా ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని వివరించారు. అధిక వేగంతో వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని, వేగ నియంత్రణలో ఉండటం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. వాహనం నడపడానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, ఇన్స్యూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, వీటి లేమి చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. మైనర్‌లకు వాహనాలు ఇవ్వడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేస్తూ, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్ సేఫ్టీ అంటే రోడ్లపై ప్రయాణించే ప్రతి ఒక్కరి ప్రాణాలను రక్షించేందుకు పాటించాల్సిన నియమాలు, జాగ్రత్తలు, అవగాహన అని వివరించారు. ఈ సందర్భంగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదు, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించాలి, వేగాన్ని నియంత్రణలో ఉంచాలి, మొబైల్ ఫోన్ వాడుతూ వాహనం నడపకూడదు, జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలని సూచించారు. చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం కూడా కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తుందని హెచ్చరిస్తూ, ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ గోల్డెన్ అవర్‌లో సరైన సమయంలో తీసుకునే నిర్ణయాలు, తక్షణ ప్రథమ చికిత్స, వైద్య సహాయం అందించడం ద్వారా ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్ సేవలకు సమాచారం ఇవ్వడం, గాయపడిన వారిని జాగ్రత్తగా సమీప ఆసుపత్రికి తరలించడం, రక్తస్రావం ఉంటే ఆపేందుకు తగిన చర్యలు తీసుకోవడం, గాయపడిన వ్యక్తిని కదిలించే ముందు పరిస్థితిని అంచనా వేసి జాగ్రత్తగా వ్యవహరించడం వంటి ముఖ్యమైన ప్రథమ చికిత్స చర్యలను వివరించారు. ప్రజల్లో ఈ అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. జీఎం షాలెం రాజు మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం సమాజ అభివృద్ధికి అవసరమని, ప్రతి వ్యక్తి బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తే భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ఆటో డ్రైవర్లలో రహదారి భద్రతపై చైతన్యం పెరిగిందని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాల రక్షణకు కూడా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్ఐలు, చుంచుపల్లి ఎంఆర్ఓ, ఎంపీడీఓ, ఆరోగ్య సిబ్బంది, సర్పంచులు, కార్పొరేటర్లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి

## మంచిర్యాల ఏసీపీ ప్రకాష్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17,(విజన్ ఆంధ్ర)వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, అప్పుడే మనం సురక్షితంగా గమ్యం చేరుకుంటామని మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్ అన్నారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రోడ్డు భద్రతోత్సవాలు అరైవ్ - అలైవ్ కార్యక్రమం ను పట్టణంలోని ఎమ్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రకాష్ , పట్టణ సీఐ ప్రమోదు రావు ఆధ్వర్యంలో రోడ్డు నియమాలు, ట్రాఫిక్ రూల్స్ మరియు వాహనదారులు పాటించాల్సిన వాహన సూత్రాల గూర్చి తెలియజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన వాహనదారులు, స్థానికుల తో రోడ్డు భద్రత కు సంబంధించిన ప్రతిజ్ఞ కూడా చేయించటం జరిగింది. పలువురుకి ఎమర్జెన్సీ మెడికల్ కిట్ లు కూడా అందజేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఎస్సై మధుసూదన్ , ఏఎస్సై వెంకన్న గౌడ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కల్లూరు సబ్ కలెక్టర్ కు వినతిపత్రం



కల్లూరు,ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర)మండలం లోని అక్రమంగా మట్టి మాఫియా పైన చట్ట పరమైన చెర్యలు తీసుకుంటున్న సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ని శుక్రవారం వారి కార్యలయం లో మర్యాద పూర్వకంగా కలుసుకుని మట్టి తవ్వకాలలో నిబంధనలకు కొంత సడలింపు కల్పించాలని వినతి పత్రం అందించిన మండల బి.ఆర్.యస్ పార్టీ సర్పంచులు. ఇటీవల అక్రమ మట్టి త్రవ్వకాలపై ఉక్కు పాదం మోపి అక్రమార్క్ ల పైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్న చర్యలు హర్షించ దగినవని పేర్కొంటూ రైతులు తమ పొలాల్లో ఎత్తు పల్లాలు సవరించుకోవడానికి, తమ పొలాల్లో మట్టిని తమ గృహ అవసరాలకు వాడుకోవడానికి ఇబ్బంది అవుతుందని అలాగే ప్రభుత్వ భవనాలకి, సీసీ రోడ్లకి మట్టి అవసరం ఉన్నాయని వివరిస్తూ ఈ నిబంధనల వల్ల కొంత సమస్య ఉందని కొంచెం నిబంధనలలో ఇట్టి విష్యాలు పైన కొంత సడలించి మట్టి త్రవ్వకాలకు అవకాశం కల్పించాలని, ఇటువంటి సందర్భంలో మేమేమైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే మా పర్మిషన్ రద్దు చేయండి అని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూరైతులు తమ పొలాల్లో ఎత్తు పల్లాలు సవరించుకోవడానికి, తమ పొలాల్లో మట్టిని తమ గృహ అవసరాలకు వాడుకోవడానికి, అలాగే ప్రభుత్వ భవనాలకి, సీసీ రోడ్లకి మట్టి అవసరాలకు ఆయా గ్రామ పంచాయితీ జి. పి.వో ల ద్వారా ఎంక్వయిరీ చేయించి ఉత్తర్వులు ఇస్తామని తెలియచేసినట్లు సర్పంచ్ లు తెలిపారు. అనంతరం బి.ఆర్.యస్ సర్పంచ్ ల బృందం సబ్ కలెక్టర్ ని శాలువా తో సత్కరించారు.

# ప్రతి రైతుకు పరిహారంఆందోళన వద్దు

## కుంభం శివకుమార్ రెడ్డి

నారాయణపేట ఏప్రిల్ 17( విజన్ ఆంధ్ర) నారాయణపేటబి కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూమి కోల్పోతున్న ప్రతి రైతుకు ప్రభుత్వం పరిహారం ఇస్తుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నారాయణపేట నియోజకవర్గం ఇంఛార్జి మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. దామరగిద్ద మండ లం కానుకుర్తి గ్రామంలో రైతులతో సమావేశమై ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ సగానికి పైగా రైతులకు నష్టం పరిహారం చెల్లించామని, మిగతా రైతులకు కూడా త్వరలో పరిహారం అందిస్తామని రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, పనులు సాఫీగా జరిగేలా సహకరించాలని కోరారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. శివకుమార్ రెడ్డి హామీతో సంతృప్తి చెందిన రైతులు పనులు త్వరగా పూర్తి చేయడానికి సహకరిస్తామని తెలిపారు.



# దమ్మపేటలో రహదారి భద్రత సదస్సు ప్రజల భాగస్వామ్యంతోనే ప్రమాదాల నివారణ: ఐజీపీ

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 18( విజన్ ఆంధ్ర)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రహదారి భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని "అరైవ్ అలైవ్" కార్యక్రమం కింద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా, జిల్లాలో చోటుచేసుకుంటున్న రహదారి ప్రమాదాలు, వాటి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. గుడ్ సమారిటన్ విధానం, త్వరలో అమలులోకి రానున్న పీఎం అర్వత్ పథకం గురించి వివరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నిత్యం సైబర్ మోసాలు, రహదారి ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంట్లో ఉన్నప్పుడు సైబర్ మోసాలపై, బయట ఉన్నప్పుడు రహదారి ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బులు కోల్పోతే తిరిగి సంపాదించుకోవచ్చుగానీ, ప్రాణాలు కోల్పోతే కుటుంబాలకు తిరిగిరాని నష్టం కలుగుతుందని తెలిపారు. గత ఏడాది జిల్లాలో 248 మంది రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం,




హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ ఉపయోగించకపోవడం వంటి అంశాలే ప్రధాన కారణాలని చెప్పారు. గ్రామస్థాయిలో గ్రామసభల ద్వారా రహదారి భద్రతపై తీర్మానాలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణకు అవగాహన అత్యంత ముఖ్యమని తెలిపారు. "అరైవ్ అ లైవ్" కార్యక్రమం ద్వారా జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కేటీపీఎస్, బీటీపీఎస్, సింగరేణి వంటి పరిశ్రమల వల్ల భారీ వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటికే 38 బ్లాక్ స్పాట్లను గుర్తించి అక్కడ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రమాదాల అనంతరం తక్షణ వైద్య సహాయం అందేలా అంబులెన్స్ సేవలను బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణలో పోలీస్ శాఖతో పాటు మున్సిపల్, వైద్య, రవాణా శాఖల సమన్వయం కీలకమని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 500 మంది రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ వినియోగించకపోవడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు తమ బాధ్యతను గుర్తించి రహదారి భద్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం రహదారి భద్రతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కొంతమందికి డ్రైవింగ్ లైసెన్సులు పంపిణీ చేయడంతో పాటు పూసుకుంట గిరిజన కొండరెడ్డి సమాజానికి చెందిన వారికి హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్, పాల్వంచ డీఎస్పీ సతీష్, తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి తదితర శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రబి-యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

## -అదనపు కలెక్టర్ మాధురి

సంగారెడ్డి ,విజన్ ఆంధ్ర బ్యూరో (ఏప్రిల్ 17) జిల్లాలో రబి-యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏపీఎంలు, ప్యాక్స్ సెక్రటరీలు, వ్యవసాయ అధికారులు, పీపీసీ, ఐకేపీ సెంటర్ల ఇన్‌చార్జిలు, తూనికలు కొలతల శాఖ అధికారులు, రవాణా శాఖ అధికారులు, సహకార శాఖ అధికారులు,ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు,ఇతర సంబంధిత శాఖల అధికారులతో కలిసి యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2025-26 రబీ సీజన్‌లో మొత్తం 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. ఇందులో దొడ్డురకం ధాన్యం 2 లక్షల మెట్రిక్ టన్నులు, సన్నరకం ధాన్యం 20 వేల మెట్రిక్ టన్నులు ఉండనున్నాయని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,389, కామన్ రకానికి రూ.2,369నిర్ణయించినట్లు తెలిపారు. సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,389, అదనంగా రూ.500 బోనస్ తో రూ . 2,889 లు , అందించనున్నట్లు తెలిపారు . రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కోసం మొత్తం 226 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించినట్లు వెల్లడించారు. వీటిలో ఐకేపీ ఆధ్వర్యంలో 97, ప్యాక్స్ ఆధ్వర్యంలో 97, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 31, ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో ఒక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో తార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలు, తేమ కొలిచే మీటర్లు వంటి మౌలిక సదుపాయాలు సరిపడా ఉండేలా చూడాలని అధికారులను




ఆదేశించారు. సెంటర్ నిర్వాహకులు ప్రతిపాదించిన రైస్ మిల్లర్లకు మాత్రమే ధాన్యాన్ని లారీల ద్వారా తరలించాలని, సొంత రవాణా వాహనాలు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. గతంలో తలెత్తిన లోటుపాట్లను సరిచేసుకుని ఈసారి పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని అన్నారు. ఆన్లైన్ ట్యాబ్ నమోదు ప్రక్రియలో ఆలస్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సీరియల్ నంబర్లు కేటాయించాలని పేర్కొన్నారు . అకాల వర్షాల సమయంలో ధాన్యాన్ని రక్షించే బాధ్యత సెంటర్ ఇన్‌చార్జిలదేనని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లతో సమన్వయం చేసుకుని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ సౌకర్యాలు, తేమ పరీక్షలు, గన్ని బ్యాగుల సరఫరా వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా సహకార శాఖ కిరణ్ కుమార్, ఏ సి ఎస్ ఓ రాజేశ్వర్ , డిపిఎం లు, ఏపీఎంలు, ప్యాక్స్ సెక్రటరీ లు ,వ్యవసాయ అధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గోపు కవిత కొన్న భూమి పట్టాను రద్దు చేసి, ముసిక సదయ్యచేయాలనీ డిమాండ్



భూపాలపల్లి జిల్లా 17 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)భూమిని అక్రమంగా గోపు కవిత రిజిస్ట్రేషన్ చేసుకున్నారు కావున అధికారులు ఆ రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసి నాకు న్యాయం చేయాలని మూసిక సదయ్య అధికారులను వేడుకున్నారు ఆరేపల్లి గ్రామం టేకుమట్ల మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కుసుంబ రాజయ్య దగ్గర నుండి మూసిక కొమురయ్య నాలుగు గంటల 17 పైసల భూమిని 20 సంవత్సరాల క్రితం కొన్నాడు కొమురయ్య కొడుకు సదయ్య అవసర నిమిత్తం భూమిని గోపు కవితకు గుంటకు 60 వేల చొప్పున భూమిని అమ్మడానికి నిర్ణయించుకున్నాడు మొత్తం రూపాయలు 2లక్షల 60 వేలకు ధరను పెద్ద మనుషుల సమక్షంలో నిర్ణయించడం జరిగింది. 50 వేల రూపాయలను గోపు కవిత భయాన ఇచ్చింది తర్వాత కుసుంబ రాజయ్య కొడుకు తిరుపతి సదయ్యకు తెలియకుండా భూమిని గోపు కవితకు రిజిస్ట్రేషన్ చేయించాడు దీనితో ఆందోళన చెందిన బాధితులు గత సంవత్సరం స్థానిక పోలీస్ స్టేషన్ టేకుమాట్లలో ఫిర్యాదు చేశారు ఆరేపల్లి గ్రామపంచాయతీ నుండి కూడా పంచాయతీ కార్యదర్శి గత సంవత్సరం ఇంటి అడుగు స్థలాన్ని సర్వే చేసి ఈ భూమి సదయ్యకు చెందిందని ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చినప్పటికీ కూడా తిరుపతి భూమిని వేరే వాళ్లకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది అనంతరం వారికి న్యాయం జరగపోవడంతో ఎమ్మార్వోకు ఆర్డిఓకు జిల్లా కలెక్టర్ కూడా వినతి పత్రం ఇచ్చారు కానీ ఇప్పటివరకు బాధితులకు న్యాయం జరగలేదు మా భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారు వారి పట్టాను క్యాన్సల్ చేసి మాకు న్యాయం చేయగలరు అధికారులను వేడుకుంటున్న అన్నారు.

# గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్చితే ప్రాణాలు కాపాడ వచ్చు

## నారాయణపేట రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి

నారాయణపేట ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర) ప్రమాదం జరిగిన గంటలోపు బాధితులను ఆస్పత్రికి చేరిస్తే ప్రాణాలు కాపాడవచ్చని నారాయణపేట రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి సూచించారు. అరయవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మెడికల్ కాలేజ్ సమీపం, ఆపక్ పల్లి చౌరస్తా వద్ద అంబులెన్స్ డ్రైవర్లు, వాహనదారులు, ప్రజలకు రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని "గోల్డెన్ అవర్" లోపు ఆసుపత్రికి తరలించడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడినవారిగా నిలవవ చ్చని తెలిపారు. ప్రమాదానికి గురైన వ్యక్తులను వెంటనే ఆసుపత్రికి చేర్చడం అత్యం త ముఖ్యమని, ఈ సమ యంలో సమయానికి సహాయం అందితే ప్రాణాపాయం తప్పించవ చ్చని చెప్పారు. అలాగే రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి చేర్చిన వ్యక్తులపై ఎలాంటి కేసులు లేదా విచారణలు ఉండవని స్పష్టం చేశారు. పోలీసులకు లేదా అంబులెన్స్ సిబ్బందికి సమా చారం అందించిన వారి పై ఎలాంటి కేసులు ఉండవని తెలిపారు. ఆపదలో సహా యం చేసిన మంచి మనసు న్న వ్యక్తులను ప్రభుత్వం ప్రోత్సహిస్తూ కేంద్ర ప్రభుత్వం రహ వీర్ పథకం ద్వారా రూ. 25,000 నగదు బహుమతి,ప్రశంస పత్రం అందజేస్తుందనివెల్లడించారు. ప్రజలు బాధ్యతగా స్పందిం చి ప్రమాదాల సమయంలో వెంటనే సహాయం చేయా లని, ప్రాణాలను కాపాడే సేవలో భాగస్వాములు కావాలని కోరారు. అనంత రం అందరితో రోడ్డు భద్రతా పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, వాహనదారులు, అంబులెన్స్ డ్రైవర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనుకృష్ణ ఆటో స్టాండ్ వద్ద ఘనంగా అంబేద్కర్ జయంతి



మల్కాజిగిరి, ఏప్రిల్ 17, (విజన్ ఆంధ్ర):దళిత రత్న అవార్డు గ్రహీత మాషపాక రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 14 వ తేదీన మల్కాజ్గిరి లోని అనుకృష్ణ ఆటో స్టాండ్ వద్ద డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నాంచారి గల్ల వినయ్ ముఖ్యఅతిథిగా హజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. భారత రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. భారత రాజ్యాంగం లోని ప్రతి అంశాన్ని ప్రతి ఒక్క పౌరుడు ముఖ్యంగా యువకులు చదివి తెలుసుకోవాలని సూచించారు. తద్వారా బాబాసాహెబ్ కలలు కన్నా భారతదేశాన్ని చూడవచ్చని అన్నారు. అంబేద్కర్ యొక్క జయంతి వేడుకలను అదే విధంగా ఇతర మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను భారతదేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ కన్నుల పండుగగా జరుపుకోవాలని కోరారు. తద్వారా భావితరాల కోసం మహనీయులు చేసిన కృషి, వారి త్యాగాల ద్వారా సాధించిన ఫలితాలు తెలుసుకొని వారిని అనుసరించి ముందుకు కొనసాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మాషపాక రమేష్ మాదిగను వినయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బి సి నాయకులు నవీన్ యాదవ్, శ్రీధర్, జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులు, నాయకులు తప్పెట్ల నవీన్ మాదిగ, నాగులపల్లి ఐలయ్య, మోత్కుపల్లి ప్రవీణ్ మాదిగ, బొడికే శంకర్ మాదిగ, నాగారం రాజు, టేకులపల్లి అంజయ్య, దేవలపల్లి బాలయ్య, దుర్గ ప్రసాద్, కిరణ్, విజయ్, ఆనంద్, శ్రావణ్, సాయన్న తదితరులు పాల్గొన్నారు

# పి ఆర్ సి నివేదిక తక్షణమే అమలు చేయాలి

**రిటైర్ అయిన ఉద్యోగు లకు పెండింగ్ బిల్లులు అన్ని క్లియర్ చేయాలి**

**ఓ పి ఎస్ పునరుద్దరించాలి**

**టి జి ఈ జే ఏ సి డిమాండ్**



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ ఉ ద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జే ఏ సి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం నారాయణ పేటజిల్లా లోని అన్ని మండల కేంద్రాలలో ఎమ్మార్వో ఆఫీస్ ల వద్ద , జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో మొదటి దశ పోరాటంలో భాగంగా భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సమా వేశంలో టి జి ఇ జెఏసి చైర్మన్ ఎం. నర్సింహారెడ్డి, సెక్రటరీ జనరల్ మొగుళప్ప, అడిషనల్ సెక్రటరీ జనరల్, కోచేర్మన్లు మాట్లాడుతూ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండవ పిఆర్సి కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పిఆర్సి గడువును పొడిగించకుండా వెంటనే నివేదిక తెప్పించు కొని సంఘాలతో చర్చించి 51శాతం ఫిట్మెంట్ తో అమ లు చేయాలని, పెండింగ్ బిల్లు లు ఒకేసారి చెల్లించా లని,ఈ ఎచ్ ఎస్ అమలు చేయాలనీ,సి పి ఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. 2024 మార్చి నుండి రిటైర్ అయిన 12000 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయు లకు చెల్లించాల్సిన బకాయి లు వెంటనే విడుదల చేయా లని, ఏక మొత్తంగా రూ 10,000 కోట్లు కేటాయించి పెండింగ్ బిల్లులు అన్ని క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. జి పి ఎఫ్,పి పి ఎస్ఉపాధ్యాయుల డిఏ బకాయిలు విడుదల చేయాలని, బకాయి ఉన్న నాలుగు వాయిదాల డీఏల ను ప్రకటించాలని, హెల్త్ కార్డుల పై నగదురహిత వైద్యం అందించాలని, ఉ పాధ్యాయుల సర్వీస్ నిబంధనలను రూపొందించి పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తు న్నదని, ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్క రించే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. సి పి ఎస్ రద్దుచేసి పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని, 2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జేఏసీ చైర్మన్ టి ఎం జి ఓ జిల్లా అధ్యక్షులు ఏం. నర సింహారెడ్డి సెక్రటరీ జనరల్ టి జి ఓ జిల్లా అధ్యక్షులు ముగులప్ప అడిషనల్ సెక్రటరీ జనరల్ పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి కో చైర్మన్లు యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు శివరాములు, టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డెప్ప పెన్షనర్ ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి , సంతోష్ కుమార్, ప్రభుత్వ లెక్చరర్ ల సంఘం, నర్సింహా రెడ్డి,రామ్ రెడ్డి, రెవిన్యూ సంఘం మధు, ట్రెసా రామ కృష్ణ , ట్రెసారీ సంఘం తిరుమలేష్,జి టి ఏ భీమయ్య,పంచాయతి కార్యదర్శులు సంఘం బాలరాజు,డి టి ఎఫ్ సూర్య చంద్ర,డి పి ఆర్ ఓ రషీద్,అలివేలమ్మ,తహశీల్దార్ లు అమరేందర్ కృష్ణ రాణి , సురేందర్, బాటు టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్ పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, టి పి టి ఎఫ్ అధ్యక్షులుదేవేంద్రప్ప,రఘువీర్, బాలాజీ, బనప్ప, శ్రీనివా న్, ఉదయ భాను,జనార్దన్, మహాదేవ్,శ్రీధర్,రాణి,జయసుధ,ఎం ఎస్ కుమార్, వాణిశ్రీ, శశికళ, పర్వీన్, శ్రీదేవి, శ్రీకాంత్, నర్సింలు, కాలేబ్,అధిక సంఖ్య లో ఉద్యోగ, ఉ పాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరము జేఏసీ నాయకులు జిల్లా కలెక్టర్ ప్రతికు జైన్ కు వినతి పత్రంసమర్పించారు . ఈరోజు నారాయణపేట జిల్లాలోని అన్ని తాసిల్దార్ కార్యాలయా ల వద్ద,కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్ల నిరసనను రాష్ట్ర ప్రభుత్వము దృష్టికి తీసు కుని వెళ్లి వెంటనే సమస్యలు పరిష్కారం విధంగా సహక రించాలని జేఏసీ నాయకులు కలెక్టర్ ను కోరారు.

# గోశాలల కు గో దాణా వితరణ



ఖమ్మం ఏప్రిల్ 17 విజన్ ఆంధ్ర ఈరోజు స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో చైత్ర మాస బహుళ అమావాస్య తిథిని పురస్కరించుకొని నగర పెద్దలు, మార్కెట్ సంభందించిన వివిధ వ్యాపారులు, గోభక్తులు, గో దాణా వితరణ శీలురు, మిత్రులు, సేవా సమితి సభ్యుల సహకారముతో ఖమ్మం కార్పొరేషన్ పరిధి లోని ఆయా గోశాలలకు రూ. 71,000/-ల విలువగల గో దాణాను ఓం శ్రీకృష్ణ గోశాల వారికి రూ. 49,000/-, టేకులపల్లి గోశాల వారికి రూ. 18,000/-, 3టౌన్ ప్రాంతం లోని రంగనాయకుల గుట్ట, వీర బ్రహ్మేంద్ర స్వామి గోశాల, గుంటుమల్లన్న స్వామి గోశాల మరియు శృంగేరి శారద పీఠం గోశాల ల వార్లకు రూ. 4,000/-ల విలువగల దాణా, గ్రాసంను దాతల మరియు సభ్యుల పక్షాన గోశాలల యాజమాన్యం వారికి వితరణ చేయడం జరిగినది. ఓం శ్రీకృష్ణ గోశాలకు విచ్చేసిన కొందరు రాజస్థాన్ కు చెందిన మార్బుల్ వ్యాపారులు ప్రతి నెల గోశాలలకు సేవా సమితి సభ్యులు చేస్తున్న గోసేవకు అభినందనలు తెలుపుతూ, మేము ఏ ప్రాంతం లోని వారము అయిన ఆయా గోశాల అభివృద్ధికి కృషిచేసే వారందరకు మా వంతుకూడా సేవలు చేస్తామని తెలుపుతూ, సేవా సమితి సభ్యులను కీర్తించారు. లి కార్యక్రమంలో సేవా సమితి కన్వినర్ తూములూరి లక్ష్మీ నరసింహ రావు, సభ్యులు దేవరశెట్టి రామారావు, సూరినేటి మల్లేశం, జంగిలి రమణ, వంగవీటి నవీన్, చల్లా రమేష్, కటకం శ్రీనివాస్, జూలకంటి సంతోష్ దాతలు జల్లేపల్లి శ్రీరామ్ రావు, పెనుగొండ ఉమా శంకర్, గ్రందే సురేష్ కుమార్ దంపతులు, వంగవీటి శ్రీనివాసరావు దంపతులు,రాజస్థాన్ వ్యాపారులు అజిత్ చౌదరి, బవర్ గుజార్, సునీల్ బాస్టియా లతో పాటు గోశాల భాద్యులు కేసా హనుమంతరావు, టేకులపల్లి గోశాల శ్రీ ఆరుట్ల శ్రీనివాస చార్యులు తదితరులు గోసేవలో పాల్గొన్నారు.

# ప్రమాద సందర్భంలో ప్రాణాలు కాపాడడంలో సిపిఆర్ కీలక భూమిక పోషిస్తుంది

**దయల్ 100, బ్లూ కోర్ట్, సిబ్బందికి సిపిఆర్ మరియు ఫస్ట్ ఎయిడ్ పై శిక్షణ.**

**ప్రమాదాలలో రక్షించిన వారికి కేంద్ర ప్రభుత్వం అవార్డు "రహ వీర్" తో గుర్తింపు నగదు రివార్డు.**

**ప్రమాదంలో గాయపడిన వారి ని దగ్గరలో ఉన్న హాస్పిటల్ కి చేర్చిన ఒక లక్ష యాభై వేల వరకు నగదు రహిత చికిత్స.**

**సిపిఆర్ మరియు ఫస్ట్ ఎయిడ్ శిక్షణలో స్వయంగా పాల్గొన్న జిల్లా ఎస్పి**

**-- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 17, (విజన్ ఆంధ్ర) "అరైవ్ అలైవ్" వారోత్సవాలలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో, శుక్ర వారం స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధ్యక్షతన రిమ్స్ ఆసుపత్రి నిష్ణాతులైన అనస్తేషియా వైద్యులచే డయల్ 100, బ్లూ కోర్ట్, స్పెషల్ పార్టీ, ఏ ఆర్ సిబ్బందికి సిపిఆర్ మరియు ఫస్ట్ ఎయిడ్ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ....ప్రమాద సందర్భంలో ప్రాణాలు కాపాడడంలో సిపిఆర్ కీలక భూమిక పోషిస్తుందని, గోల్డెన్ అవర్‌లోపు బాధితుడికి తక్షణ వైద్య సహాయం అందిస్తే ప్రాణాలను రక్షించే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. సిపిఆర్ చేయడానికి ముందు బాధితుడు స్పృహలో ఉన్నాడో లేదో నిర్ధారించుకోవాలని, గుండె స్పందన ఆగిపోయిన సందర్భంలో మాత్రమే సిపిఆర్ నిర్వహించాలని సూచించారు. రోడ్డుపై జరిగిన ప్రమాదాలను గమనించిన వెంటనే స్పందించి బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రమాదాల్లో గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చిన వారికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "రహ-వీర్" పథకం ద్వారా నగదు బహుమతి లభిస్తుందని, అలాగే ప్రమాద బాధితులకు సమీప ఆసుపత్రిలో 1.5 లక్షల వరకు క్యాష్‌లెస్ చికిత్స అందుబాటులో ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని సిపిఆర్ మరియు ఫస్ట్ ఎయిడ్ శిక్షణలో పాల్గొనడం జరిగింది. అధికారులు, సిబ్బందికి ప్రతి ఒక్కరికి శిక్షణను అందించి ప్రాణాపాయ సమయంలో రక్షించేలా సంసిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు, ఆర్ ఐ లు, రిజర్వ్ సిబ్బంది రిమ్స్ వైద్యులు అనస్థీషియా డా శ్యామ్ సుందర్, డా గంగాధర్, డా వివేక్, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్

## రహదారి భద్రతపైఆటో డ్రైవర్ లకు అవగాహన



అల్వాల్, ఏప్రిల్ 17,(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీసు ఉ న్నతాధికారుల ఆదేశాల మేరకు 5వ రోజు అల్వాల్ పోలీస్ స్టేషన్ లో అల్వాల్ ట్రాఫిక్ పోలీస్, అల్వాల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో "అరైవ్ - అలైవ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి జి.శంకర్ రాజు హాజరై డ్రైవర్ లకు రహదారి భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు డ్రైవర్ లు ఎలాంటి సహాయం చేయాలో వివరించారు. గాంధీ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ సందీప్, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు 30 సార్లు సిపిఆర్, రెండుసార్లు బ్రీతింగ్ ఎలా చేయాలో ప్రాక్టికల్ గా చేసి చూపించారు. అలాగే ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది కూడా పాల్గొని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా స్పందించాలో డ్రైవర్ లకు తగు సూచనలు చేశారు. వాహన దారులు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ క్షేమంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడప కూడదని, ప్రతి వాహన దారుడు హెల్మెట్ ధరించా లని, కారులో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సీఐ ప్రశాంత్,ట్రాఫిక్ సీఐ పవన్ కుమార్ రెడ్డి ,ట్రాఫిక్ ఎస్సై లు కిషోర్,నవీన్ రెడ్డి,లకన్ రాజ్ , ఎస్సై మల్లేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వానకాలం పంటల సాగుకు సన్నద్ధం కావాలి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి భాగ్యలక్ష్మి

కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 17..కరీంనగర్ ఏడిఏ కార్యాలయం లో జిల్లా వ్యవసాయ అధికారి,ఆధ్వర్యంలో వానకాలం (ఖరీఫ్) పంటల సాగుకు సంబంధించి సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించబడింది. రాబోయే వానకాలం సీజన్‌కు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారిని మాట్లాడుతూ, 1.వానకాలం సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు,నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2.ఫార్మర్ రిజిస్ట్రీ గురించి మాట్లాడుతూ,భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలు,సబ్సిడీలు, వంటి సేవలు ఫార్మర్ రిజిస్ట్రీకి తప్పనిసరి అనుసంధానమై ఉంటాయని,అందువల్ల ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవడం తప్పనిసరిఅని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా ఏఈఓ లు గ్రామ స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానికంగా లేని రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ సమీప మీ సేవ కేంద్రాల్లో కూడా చేసుకొనే అవకాశం ఉ ందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ఏఈఓ మెసేజ్ ద్వారా కానీ ఫోన్ చేయడం ద్వారా గాని తప్పనిసరిగా అట్టి రైతులకు తెలియజేయాలని సూచించారు. వచ్చే నెలలోపు ఈ ప్రక్రియ వంద శాతం పూర్తి కావాలని ఏఈఓ లకు ఆదేశాలు జారీ చేశారు. 3.డిజిటల్ క్రాప్ బుకింగ్ (ఈ-క్రాప్) కార్యక్రమాన్ని కూడా సమయానికి పూర్తి చేయాలని,ప్రతి రైతు పంట వివరాలు ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో నష్టపరిహారం,ఇతర ప్రయోజనాలు సులభంగా అందుతాయని తెలిపారు. అందుకుగాను ఏఈఓ లు మరియు డిసిఎస్ వాలంటీర్స్ సమన్వయంతో పనిచేసి వంద శాతం డిజిటల్ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని సూచించారు. 4.పంటల మార్పిడి (పిఎమ్ఓ) పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొంటూ, ముఖ్యంగా పప్పు ధాన్యాలు ( పల్సెస్), చిరు ధాన్యాలు (మిల్లెట్స్), నూనె గింజలు (ఆయిల్ సీడ్స్) సాగు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. 5.అలాగే, ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు సాయిల్ వాలంటీర్ ను గుర్తించి, వారికి మట్టి పరీక్షలు, మట్టి ఆరోగ్యం, సమతుల ఎరువుల వినియోగంపై శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. దీని ద్వారా రైతులు సిఫారసు మేరకు ఎరువులు వాడి పంటల ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు దిగుబడులను పెంచుకోవచ్చని తెలిపారు. 6.రైతులు తమ మొబైల్ నంబర్లను వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈఓన్) వద్ద తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని,తద్వారా యూరియా యాప్,ప్రభుత్వ పథకాలు,సబ్సిడీలు, వ్యవసాయ సలహాలు నేరుగా రైతులకు చేరేలా చర్యలు తీసుకోవచ్చని ఆమె వివరించారు. 7.కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు ఉద్యానవన శాఖ,వెజిటేబుల్ వాలంటీర్స్ కూడా నియమిస్తుందని వారి సేవలు కూడా వ్యవసాయ విస్తరణ అధికారులు,వరి నుండి కూరగాయలు మరియు ఆయిల్ ఫామ్ పంటలకు మార్పిడి చేయుటకు వారిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ రణధీర్ రెడ్డి, కరీంనగర్ అర్బన్, రూరల్ మరియు కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారులు,అలాగే ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత - సామాజిక బాధ్యత: ప్రతి ప్రాణం విలువైందే.. 'అరైవ్ అలైవ్' లక్ష్యంగా ముందుకు సాగాలి - తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి శివధర్ రెడ్డి

కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో)ఏప్రిల్ 17: వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ ఇళ్లకు చేరుకోవాలనే ప్రధాన ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ మరియు రవాణా శాఖల సమన్వయంతో 'అరైవ్ అలైవ్' ( అర్రైవ్ అలైవ్) కార్యక్రమాన్ని ఒక సామాజిక ఉద్యమంగా చేపట్టిందని తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి శివధర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య కంటే రోడ్డు ప్రమాదాలే అతిపెద్ద సవాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది రాష్ట్రంలో హత్యల వల్ల 800 మంది ప్రాణాలు కోల్పోగా, రోడ్డు ప్రమాదాల వల్ల ఏకంగా 7500 మంది మృతి చెందడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందని పేర్కొన్నారు.ఎఈ సందర్భంగా డీజీపీ ప్రసంగిస్తూ ముఖ్యాంశాలను వివరించారు:ఏసామాజిక ఉద్యమంగా రోడ్డు భద్రత: రోడ్డు భద్రత అనేది కేవలం పోలీస్, రవాణా శాఖల బాధ్యత మాత్రమే కాదని, వార్డు మెంబర్ నుండి ముఖ్యమంత్రి వరకు అందరూ ఇందులో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. అందుకే మొదటిసారిగా పోలీస్ శాఖ కార్యక్రమాన్ని లి'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లిలో చేర్చడం జరిగిందన్నారు.ఎహెల్మెట్ ప్రాముఖ్యత: జిల్లాలో జరుగుతున్న ప్రమాదాల్లో 70% మరణాలు ద్విచక్ర వాహనదారులవే ఉంటున్నాయి. బైక్ నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న వారు కూడా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, తప్పనిసరిగా స్ట్రిప్ ( స్ట్రాప్) పెట్టుకోవాలని సూచించారు. స్ట్రిప్ లేకపోతే ప్రమాద సమయంలో హెల్మెట్ ఎగిరిపోయి ప్రాణాపాయం సంభవిస్తుందని హెచ్చరించారు.ఎఅపోహలు వద్దు: హెల్మెట్ పెట్టుకుంటే వెంట్రుకలు ఊడిపోతాయనేది కేవలం అపోహ మాత్రమేనని, తనకు జుట్టు ఊడిపోవడానికి హెల్మెట్‌కు సంబంధం లేదని తన వ్యక్తిగత ఉదాహరణతో వివరిస్తూ నవ్వులు పూయించారు. హెల్మెట్ ధరించడం అనేది ప్యాంటుకు బెల్టు పెట్టుకున్నంత సహజంగా అలవరచుకోవాలని కోరారు.ఎసీట్ బెల్ట్ తప్పనిసరి: ఫోర్ వీలర్ వాహనాల్లో ప్రయాణించే అందరూ సీట్ బెల్ట్ ధరించాలి. సీట్ బెల్ట్ పెట్టుకుంటేనే ప్రమాద సమయంలో ఎయిర్ బ్యాగులు తెరుచుకుంటాయని, ప్రయాణికులు వాహనం వెలుపల పడకుండా రక్షణ లభిస్తుందని వివరించారు.ఎతప్పిదాల నియంత్రణ: మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, ఓవర్ కాన్ఫిడెన్స్‌తో డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్ల ఎన్నో కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి వీధిన పడుతున్నాయని ఉదాహరణలతో వివరించారు.ఎడిఫెన్సివ్ డ్రైవింగ్: వాహనదారులు ఎల్లప్పుడూ పరిసరాలను గమనిస్తూ 'డిఫెన్సివ్ డ్రైవింగ్' చేయాలని, ముఖ్యంగా స్కూళ్లు, గ్రామాల జంక్షన్ల వద్ద వేగాన్ని తగ్గించాలని సూచించారు. పాదాచారులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, వారు ఎల్లప్పుడూ వాహనాలు వచ్చే ఎదురు దిశలో ( ఆపోజిట్ డైరెక్షన్) నడవాలని



తెలిపారు. చివరగా, మైనర్లకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. లైసెన్స్ వచ్చిన తర్వాతే పిల్లలకు వాహనాలు ఇవ్వాలని, విద్యార్థులు కూడా బైకుల కోసం తల్లిదండ్రులపై ఒత్తిడి తేవద్దని కోరారు. 'అరైవ్ అలైవ్' సందేశాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లి రోడ్డు ప్రమాద రహిత తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరైవ్ - అలైవ్ కి సంబందించిన స్కై బెలూన్ డీజీపీ ఆవిష్కరించారు. అదేవిధంగా పోస్టర్ మరియు అరైవ్ - అలైవ్ పాట సీడీని ఆవిష్కరించారు. హెల్మెట్ పంపిణి చేసారు. కరీంనగర్ పోలీసుల తరుపున ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేసారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అరైవ్ - అలైవ్ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా చాలా విజయ వంతంగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రహవీర్ ,రోడ్డు ప్రమాద బాధితులకు ఉచిత వైద్యం , హిట్ అండ్ రన్ కేసుల్లో ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాలు ప్రజల్లో అవగాహనా కల్పించే అవసరముందన్నారు. అందుకుగాను మండల స్థాయిల్లో మరింత బలోపేతంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ అరైవ్ - అలైవ్ కార్యక్రమం అనేది తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి శివధర్ రెడ్డి మానసపుత్రిక అన్నారు. గత డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఈ కార్యక్రమం జనవరి,ఫిబ్రవరి, మార్చి నెలలో మూడు దశల్లో విజయవంతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలం కరీంనగర్ లో ఇప్పటివరకు 600 వరకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అన్ని రకాల వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు,సీపీఆర్ మరియు ఫస్ట్ ఎయిడ్ డ్రిల్ పై శిక్షణ అందించామన్నారు. అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు నివారణ చర్యలు చేపట్టామన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ మూడు నెలల్లో 16 శాతం రోడ్డు ప్రమాద మరణాలు తగ్గించగలిగామన్నారు. మరింత శ్రమించి ప్రజల్లో చైతన్యం కలిగేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని,డి ఎం హెచ్ ఓ వెంకటరమణ ,ఎం వి ఐ చక్రవర్తి , ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ తో పాటు ఇతర అధికారులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా ఐజేయూ నుండి ఐదుగురు నియామకం



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 ( విజన్ ఆంధ్ర ): హనుమకొండ జిల్లా అక్రిడిటేషన్ కమిటీని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రకటించారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉంటూ, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నుండి ఐదుగురిని నియమించారు. ఐజేయూ నుంచి గడ్డం కేశవమూర్తిని నియమించారు. అలాగే బిగ్ మీడియా నుంచి కంకణాల సంతోష్, మీడియం డెయిలీ నుంచి నల్లాల బుచ్చిరెడ్డి, చిన్న పత్రికల నుంచి గాడిపెల్లి మధు, వీడియో జర్నలిస్టు నుంచి బోళ్ల అమర్ ను నియమించారు. వీరితో పాటు ఇతర యూనియన్ ల నుండి నలుగురు, డీపీఆర్ఓ, ఆర్టీసీ, సౌత్ సెంట్రల్ రైల్వే డిపార్ట్మెంట్ నుంచి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నుండి గరిష్ఠంగా ఐదుగురిని ఎంపిక చేయడం పట్ల ఐజేయూ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## మంచిర్యాల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17,(విజన్ ఆంధ్ర) : మంచిర్యాల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో శుక్రవారం కరీంనగర్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రికార్డులను పరిశీలించారు. భూ క్రయ విక్రయాల విషయంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో విచారణ చేపట్టినట్లు తెలిసింది. తనిఖీల అనంతరం సేకరించిన నివేదికను సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు విజిలెన్స్ దాడులు జరుగుతాయని ముందస్తు సమాచారం మేరకు సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆవరణలోని డాక్యుమెంట్ రైటర్స్ తమ కార్యాలయాలను మూసివేశారు. ఈ దాడుల్లో ఐవోపీలు అనిల్ కుమార్, వరుణ్ ప్రసాద్, ప్రశాంత్ రావు, రవీందర్, ఎమ్మార్వో లు దినేష్ చంద్ర, శ్రీనివాస్, ఏజీ వెంకట్ రెడ్డి, కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు చలువ కళ్లద్దాలు అందజేసిన జిల్లా ఎస్పీ



భూపాలపల్లి జిల్లా 17 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య రక్షణ కోసం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎండలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ, తరచూ నీరు తీసుకోవాలని సూచించారు. ప్రజల భద్రత కోసం నిరంతరం సేవలందిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు.

## స్కూల్ టాపర్ ను అభినందించిన ప్రిన్సిపాల్ మధ్సాస్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 ( విజన్ ఆంధ్ర ) : సిబిఐ, 2026 ఫలితాలలో హన్మకొండ లోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ విధ్యార్థులు వారి ప్రతిభ చూపించారు. సిహెచ్. ఉదయప్రారెడ్డి 481 మార్కులు సంపాదించి టాపర్ నిలిచారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్‌బిడా॥ జి. మధ్సాస్ రెడ్డి, డా॥ జి. సునీతారెడ్డి జీనన్ ఎడుకెనర్ సొసైటీ ప్రసిడెంట్, గొపు జ్యోజిరెడ్డి మరియు ఉపాధ్యాయలు, తొటి విధ్యార్థులు అభినందించారు.

## తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం 4వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు ను జయప్రదం చేయండి

### - TAGS జిల్లా కార్యదర్శి.



అసిఫాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 17 : ఆసిఫాబాద్ పట్టణంలోని TAGS జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి నెర్పల్లి అశోక్ మాట్లాడారు. పోడు పోరాటాల రథసారధి, ఆదివాసి చట్టాలు హక్కుల రక్షణకు అనునిత్యం పోరాడుతున్న తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలు మే చివరి వారంలో కుమురం భీశీ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరగబోతున్నాయి.. ఈ మహాసభలలో ఆదివాసి పోరాటాలకు నాయకత్వం వహిస్తూ, అనేక ఉద్యమాలు నిర్వహించిన పోరాట యోధులు 300 మంది ప్రతినిధులుగా పాల్గొంటారు. ఈ మహాసభల సందర్భంగా ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను ప్రదర్శించడం కోసం మరో మూడు రోజుల పాటు సాంస్కృతిక సంబరాలు నిర్వహించడం జరుగుతుంది. వీటన్నింటిని నిర్వహించడం కోసం ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయబోతున్నాం. ఈ ఆహ్వాన సంఘం మహాసభల జయప్రదం కోసం కృషి చేస్తుంది. ఆహ్వాన సంఘానికి ఇప్పటికే జిల్లాలోని ప్రముఖులను, వ్యాపారవేత్తలను, మేధావులను, కవులను కళాకారులను, ఆదివాసి ఉద్యోగులను, ఆదివాసి అభిమానులను ఆహ్వానించడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఈ సమావేశంలో పాల్గొని మన జిల్లాలో జరిగే రాష్ట్ర మహాసభల జయప్రదానికి సూచనలు సలహాలు సహకారాలు అందించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంట వ్యాధి నివారణకు ఉచిత టీకాలు



కల్లూరు,ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర ) : మున్సిపాలిటీ లోని 5వ వార్డు మరియు 6వ వార్డు లో ఆవులకు,గేదెలకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి,6వ వార్డు కౌన్సిలర్ బానోత్ మారోణి ఆధ్వర్యంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ మమత ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పశువుల చెవి కి టాగ్ వేసి ఈ టాగ్ ఆధారం గా పశువుల మరియు రైతు వివరాలును ఆన్లైన్ లో పొందుపరడం జరుగుతుందని డాక్టర్ మమత తెలిపారు. వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కౌన్సిలర్ బానోత్ మారోణి మాట్లాడుతూ రైతులు తమ పశువులకు తప్పకుండా టాగ్ వేయించు కోవాలని అలాగే ఆన్లైన్లో సిబ్బంది నోమోదు చెయ్యడానికి అడిగే సమాచారం ఇచ్చి పశువుల యెక్క రైతుల సమాచారం నమోదు చేయించు కోవాలని అలాగె పశు సంవర్ధక శాఖ ఇచ్చే ఉచిత గాలి కుంట టీకాలు పశువుల కి వేయించాలని ఆమె తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు,పశు సంవర్ధక శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

### - అదనపు డిజిపి స్వాతి లక్రా

వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 17 ( విజన్ ఆంధ్ర ) : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు భాధ్యతగా వ్యవహరించాలని అదనపు డిజిపి స్వాతి లక్రా తెలిపారు. 99 రోజుల పాటు నిర్వహించే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీసాయి దంత వైద్య కళాశాలలో "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత, అత్యవసర సమయాల్లో సిపిఆర్ చేయడంపై లారీ, ఆటో డ్రైవర్ లు, అంగన్ వాడి, ఆశా వర్కర్లు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు డీజీపీ స్వాతి లక్రా, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహమేహర జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు డీజీపీ స్వాతి లక్రా మాట్లాడుతూ... రాష్ట్రంలో మద్యపానం సేవించి అతివేగంగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి నుండి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని కారణంగా అదేవిధంగా నిబంధనలు పాటించకుండా డ్రైవింగ్ చేసే క్రమంలో రోడ్డు ప్రమాదాల్లో తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ఆమె అన్నారు. ఎదుటివారి తప్పిదాల వల్ల కూడా రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని దీన్ని దృష్టిలో పెట్టుకుని



వాహనాలను వేగంగా నడపకూడదని ఆమె సూచించారు. సోషల్ మీడియాలో వస్తున్న సామాజికపర అంశాలను తెలుసుకొని అందరికీ చేర వేసే విధంగా యువత బాధ్యత తీసుకొని అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ... రోడ్డు ప్రయాణాల్లో గమ్యం ముఖ్యం కాదని విలువైన జీవితం ముఖ్యమనే విషయాన్ని గుర్తించాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో 2025 సంవత్సరానికి లక్ష 50 వేల మంది మరణించారని కలెక్టర్ తెలిపారు. కుటుంబ యజమాని మరణించినట్లయితే ఆ కుటుంబం ఎంతగానో నష్టపోతుందని కలెక్టర్ తెలిపారు. డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు అరికట్టవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రోడ్డు భద్రత కమిటీలను వేయడం జరిగిందని, ప్రతినెల రోడ్డు భద్రతపై సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాల జరుగుతున్నాయన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం పాలనపరంగా తమ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తు నాశనం కాకుండా మంచి సమాజ నిర్మాణానికి అందరి సహకారం అవసరమని అందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అన్నారు. సంపాదించే వ్యక్తి చనిపోతే కుటుంబం పూర్తిగా ఇబ్బందికి గురవుతుందని ఆమె తెలిపారు. ముఖ్యంగా వాహనం నడిపే సమయంలో స్పష్టమైన కంటి చూపు ఉండటం అత్యంత అవసరమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని అందుకు ఉచిత శిబిరాలను ఏర్పాటుచేసి డ్రైవర్ లందరికీ కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళ అద్దాలను ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ముందుగా దంత వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన శాస్త్రీయ నృత్యాలు, డ్రగ్స్ తీసుకుంటే కలిగే అనర్థాలపై చేసిన నాటక ప్రదర్శనలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలపై తీసిన లఘు చిత్రం ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా అత్యవసర సమయాల్లో సేవలందించిన 108 సిబ్బంది పవన్ కుమార్, వైద్య రంగంలో ఉత్తమ సేవలందిస్తున్న డాక్టర్ సౌమ్య, డాక్టర్ రోహిత్, పోలీస్ కళాజాత బృందం అశోక్ లను అతిథులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, వైస్ ప్రిన్సిపాల్ సంపత్ రెడ్డి, జిల్లా వివిధ శాఖల అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ కలెక్టరు కు వినతి

సూర్యాపేట, ఏప్రిల్ 17 : (విజన్ ఆంధ్ర) : దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఇ జేఏసి తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక, పెన్సనర్ల జాయింట్ యక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున నల్లబ్యాడ్జీలు ధరించి మండుటెండను సైతం లెక్క చేయకుండా మధ్యాహ్న భోజన సమయంలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీఇ జేఏసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు, ప్రొగ్రాం కన్వీనర్ మట్టపల్లి రాధాక్రిష్ణ, టీజీఈ జేఏసి జిల్లా చైర్మన్ ఎస్.కె. జానిమియా, సెక్రటరీ జనరల్ భూపాల్, అడిషనల్ సెక్రటరీ జనరల్ తంగెళ్ల జితెందర్ రెడ్డిలు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యల పరిష్కారం కోసం టీజీఈ జేఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మండల, డివిజన్, జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసనలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పీఆర్సి ఏర్పాటై 30నెలలు పూర్తయినందున ప్రభుత్వ ఉద్యోగులకు 51శాతం ఫిట్మెంట్ తో తెలంగాణాలో 2వ పీఆర్సి అమలు చేయాలన్నారు. పీఆర్సి గడువు పొడిగించవద్దని వెంటనే పీఆర్సి నివేదిక తెప్పించి జూన్ 2 లోపు పీఆర్సి అమలు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం రూ 700ల కోట్ల పెండింగ్ బిల్లులు విడుదల చేసినప్పటికి రాష్ట్రంలో నెలకు సగటున 600ల మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండగా బకాయిలు బారీగా పేరుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏక మొత్తంగా పెండింగ్ లో ఉన్న రూ 1300ల కోట్లను వెంటనే విడుదల చేసి




పెన్సనర్ల కుటుంబాల ఇబ్బందులను తొలగించాలన్నారు. కొత్త ఇహెచ్ఎస్ స్కీం విధి విదానాలను వెంటనే రూపొందించి మే 1నాటికి ఉద్యోగులు, పెన్సనర్లకు వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.. అలాగే రాష్ట్రంలో కాంట్రీబ్యూషన్ పెన్షన్ ను రద్దు చేసి పాత పెన్సన్ స్కీంను పునరుద్దరించాలని 1సెప్టెంబర్ 2004కు ముందు నోటిపికేసన్ ద్వారా నియమతులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీం అమలు చేయాలని వీటితో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న 64 అంశాలను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రబుత్వం వెంటనే స్పందించి తమ ప్రధాన సమస్యలను పరిష్కరించని పక్షంలో టీజీఇ జెఎసి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఇ జేఏసీ కో చైర్మన్లు సోమయ్య, ఆకాష్ వర్మ, అంజయ్య, కృష్ణారెడ్డి,వి వెంకటేశ్వర్లు, రాంబాబు, జహంగీర్ శ్రీనివాస్ , సెక్రటరీ దున్న శ్యామ్, రవికుమార్, యాదగిరి, వెంకటయ్య, గెజిటెడ్ లెక్చరర్ల సంఘం కార్యదర్శి సిహెచ్. క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే యువ నాయకత్వానికి అపూర్వ గౌరవం.

### - జిల్లా ఐక్యతకు రాష్ట్ర కమిటీ జేజేలు




మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 17 విజన్ ఆంధ్ర : టీయుడబ్ల్యూజే యువ నాయకత్వానికి మేడ్చల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర విస్తృత స్థాయి కమిటి సమావేశంలో అపూర్వ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా జర్నలిస్టుల ఐక్యతను చాటిచెప్పింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కాటం నాగరాజు గౌడ్, సెక్రెటరీ సతీష్ రెడ్డిలకు లభించిన ప్రత్యేక గుర్తింపు ఉమ్మడి జిల్లాలోని జర్నలిస్టులందరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. గతంలో యూనియన్ కోసం నిర్విరామంగా కృషి చేసిన దివంగత నేతలు రఘురామయ్య, హనుమంత్ రెడ్డి ల ఆశయాలను స్మరించుకుంటూ సాగిన ఈ సభలో, మహబూబ్‌నగర్ జిల్లాలో యూనియన్ ఒక తిరుగులేని శక్తిగా ఎదిగిందని రాష్ట్ర నాయకత్వం కొనియాడటం విశేషం. అతి పిన్న వయస్సులోనే జిల్లా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న అధ్యక్ష, కార్యదర్శుల పనితీరును, అలాగే రాష్ట్ర కార్యదర్శి మదు గౌడ్ కృషిని రాష్ట్ర కమిటీ ప్రత్యేకంగా అభినందించింది. జిల్లా అధ్యక్షుడిగా కాటం నాగరాజు గౌడ్ , సెక్రెటరీ సతీష్ రెడ్డిలు తమ ప్రసంగాల ద్వారా జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను వివరిస్తూ, భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ప్రతిజ్ఞ చేశారు. స్టేట్ కౌన్సిల్ వేదికపై మహబూబ్‌నగర్ జిల్లాకు దక్కిన ఈ ప్రముఖ స్థానం జిల్లాలోని ప్రతి జర్నలిస్టులో కొత్త ఉత్సాహాన్ని నింపుతోందని తెలిపారు.

# రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి..







సూర్యాపేట ఏప్రిల్ 17:(విజన్ ఆంధ్ర) అజాగ్రత్తగా ప్రయానంతో ప్రాణాలకు ముప్పు రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యమిశ్రా పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా నుండి రోడ్డు భద్రత పై నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పిల్లలమర్రి వద్ద బ్లాక్ స్పాట్స్ లను పరిశీలించిన తదుపరి రుద్రటగి కన్వెన్షన్ హాల్ నందు పోలీస్ శాఖ ఆద్వర్యంలో విద్యార్దులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కోదాడ శాసన సభ్యురాలు నలమద పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదలతో ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారని, ఈ నేపద్యంలో రోడ్డు భద్రత ను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకై అవగాహన కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. రోడ్డు మీద అజాగ్రత్తగా ప్రయాణం చేస్తే ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని, ఓవర్ స్పీడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, సిట్ బెల్ట్ లేకుండా నిర్లక్ష్యంగా వాహనాలను నడపడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దేశంలో 2023లో రోడ్డు ప్రమాదలలో 4.5లక్షల మంది మృత్యువాత పడ్డారని వివరించారు. ముఖ్యంగా యువత ఓవర్ స్పీడ్ తో వాహనాలను నడుపుతూ ప్రమాదలకు గురవుతున్నారని, ఓవర్ స్పీడ్ వెళ్లకుండా జాగ్రత్తగా వాహనం నడిపితే దాదాపు 50శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. అదే విదంగా సెల్ ఫోన్ నడుపుతూ వాహనాలను డ్రైవింగ్ చేయరాదని, సీట్ బెల్ట్ ధరిస్తే ఆక్సిడెంట్ సమయంలో ప్రాణాలను నిలిచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు వీటిని ఆచరణ చేస్తే చాలని వీటితోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రయాణ సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తు జాగ్రత్తగా ప్రమాద నివారణ చర్యలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యత గా ఉంటూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రాణాలను నిలుపుకోవలని, ముఖ్యంగా డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు నియమ నిబందనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సూర్యాపేట జిల్లాకు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రాణాలకు కాపాడాలని సంకల్పం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రోడ్డు ప్రమాద ఘటనలో సహాయ సహకారాలు అందించిన వ్యక్తికి సన్మానం. చివ్వెంల మండల పరిధి జాతీయ రహదారి 65 ఏచర్ల ముత్యాలమ్మ గుడి వద్ద ఏసీ డీసీఎం, టాటా ఏసీ రోడ్డు ప్రమాదం సంభవించగా సంఘటనలు క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించి 108 కి, పోలీసు వారికి వేగంగా సమాచారం అందించిన వాళ్లభాపురం గ్రామానికి చెందిన రవీందర్ అనే వ్యక్తిని ఈ సందర్భంగా అధికారులు సన్మానించారు. రోడ్డు ప్రమాద సంఘటనల్లో స్పందించి సహకారాలు అందించే వారిని రహదారి హీరోగా కీర్తించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలకు మీడియా ప్రతినిధులకు హెల్మెట్స్ ను అందించి ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించి ప్రయాణించాలని తెలియజేశారు.కార్యక్రమంలో జైళ్ల శాఖ డిఐజి శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్టీసీ డిఎం సునీత, ఆర్డీవో జయప్రకాశ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్, సూర్యాపేట కోదాడ తిరుమలగిరి నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు మున్సిపల్ కమిషనర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు సదరం ధృవపత్రం అందజేత

### - జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 17 ( విజన్ ఆంధ్ర ) : సదరం సర్టిఫికెట్ కు అర్హులైన వారందరికీ మంజూరు అయ్యేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ఛాంబర్ లో సదరం క్యాంపుల నిర్వహణ, యుడిఐడి పోర్ట్ లో అప్లోడ్ పై డిపిఎం, ఏపీఎంలతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... సదరం సర్టిఫికెట్ కొరకు చేసుకున్న దరఖాస్తులన్నీ యూడిఐడి పోర్టులో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. సదరం క్యాంపుకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ తక్కువ మంది క్యాంపులకు హాజరవుతున్నారనే విషయాన్ని అదనపు కలెక్టర్ గుర్తించారు. ఆధార్ సర్టిఫికెట్ కొరకు స్లాట్ బుక్ చేసిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా సమాచారాన్ని ఇచ్చి క్యాంపులకు హాజరు అయ్యేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన సూచించారు. డిఆర్డిఏ ద్వారా చేపట్టే వివిధ కార్యక్రమాల గురించి ఆయన ఆరా తీశారు. సమీక్ష సమావేశంలో డిఆర్డిఏ శ్రీనివాస్, డిప్యూటీ డిఆర్డిఏ నర్సింలు, డిపిఎం మహేష్, ఏపిఎంలు పాల్గొన్నారు.

## గోపు.కవిత కొన్న భూమి పట్టాను రద్దు చేసి,ముసిక సదయ్య డిమాండ్

భూపాలపల్లి జిల్లా 17 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : నా భూమిని అక్రమంగా గోపు కవిత రిజిస్ట్రేషన్ చేసుకున్నారు కావున అధికారులు ఆ రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసి నాకు న్యాయం చేయాలని మూసిక సదయ్య అధికారులను వేడుకున్నారు ఆరేపల్లి గ్రామం టేకుమట్ల మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కుసుంబ రాజయ్య దగ్గర నుండి మూసిక కొమురయ్య నాలుగు గంటల 17 పైసల భూమిని 20 సంవత్సరాల క్రితం కొన్నాడు కొమురయ్య కొడుకు సదయ్య అవసర నిమిత్తం భూమిని గోపు కవితకు గుంటకు 60 వేల చొప్పున భూమిని అమ్మడానికి నిర్ణయించుకున్నాడు మొత్తం రూపాయలు 2లక్షల 60 వేలకు ధరను పెద్ద మనుషుల సమక్షంలో నిర్ణయించడం జరిగింది. 50 వేల రూపాయలను గోపు కవిత భయాన ఇచ్చింది తర్వాత కుసుంబ రాజయ్య కొడుకు తిరుపతి సదయ్యకు తెలియకుండా భూమిని గోపు కవితకు రిజిస్ట్రేషన్ చేయించాడు దీనితో ఆందోళన చెందిన బాధితులు గత సంవత్సరం స్థానిక పోలీస్ స్టేషన్ టేకుమాట్లలో ఫిర్యాదు చేశారు ఆరేపల్లి గ్రామపంచాయతీ నుండి కూడా



పంచాయతీ కార్యదర్శి గత సంవత్సరం ఇంటి అడుగు స్థలాన్ని సర్వే చేసి ఈ భూమి సదయ్యకు చెందిందని ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చినప్పటికీ కూడా తిరుపతి భూమిని వేరే వాళ్లకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది అనంతరం వారికి న్యాయం జరగపోవడంతో ఎమ్మార్వోకు ఆర్డిఓకు జిల్లా కలెక్టర్ కూడా వినతి పత్రం ఇచ్చారు కానీ ఇప్పటివరకు బాధితులకు న్యాయం జరగలేదు మా భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారు వారి పట్టాను క్యాన్సల్ చేసి మాకు న్యాయం చేయగలరు అధికారులను వేడుకుంటున్న అన్నారు

## రేషన్ బియ్యం దందా సాగిస్తున్న ఆత్మకూరి జగదీష్ పై పీడీ యాక్ట్ అమలు - పోలీస్ కమిషనర్

ఖమ్మం ఏప్రిల్ 17 విజన్ ఆంధ్ర : రేషన్ బియ్యాన్ని దారి మళ్లించి దుర్వినియోగానికి పాల్పడుతున్న ఆత్మకూరి జగదీష్ పై పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పేదలకు ఉచితంగా అందాల్సిన బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, బయట రాష్ట్రాలక తరలిస్తుండటంతో ఖమ్మం జిల్లాలో 13 కేసులు, సూర్యాపేట, వరంగల్ జిల్లాలో రెండు కేసుల్లో ప్రధాన నిందుతుడుగా వున్న ఖమ్మం నగరానికి చెందిన ఆత్మకూరి జగదీష్ పై శుక్రవారం పీడీ యాక్ట్ అమలు చేసి హైదరాబాద్ చంచలగూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగిందన్నారు.దీర్ఘకాలికంగా బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేస్తూ, తరచూ పట్టుబడటంతో పీడీ యాక్ట్ను నమోదు చేసినట్లు తెలిపారు. పేదల కడుపు కొట్టే రేషన్ బియ్యం మాఫియాపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## మార్లవాయి గ్రామాన్ని సందర్శించిన ఏజెన్సీ డిప్యూటీ డిఇఓ గోడం చందన్ షా, పీవీటీజీ ఏపీవో ఆత్రం భాస్కర్



ఆసిఫాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 17 : మార్లవాయి గ్రామాన్ని సందర్శించిన ఏజెన్సీ డిప్యూటీ డిఇఓ గోడం చందన్ షా, పీవీటీజీ ఏపీవో ఆత్రం భాస్కర్ మార్లవాయి గ్రామాన్ని ఏజెన్సీ డిప్యూటీ డిఇఓ గోడం చందన్ షా , పీవీటీజీ ఏపీవో ఆత్రం భాస్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ కనక ప్రతిభ , గ్రామస్తులు పూల బొకేలతో వారికి ఘన స్వాగతం పలికారు. సందర్శనలో భాగంగా ఆదివాసి ఆత్మబంధువు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ మరియు బెట్టి ఎలిజబెత్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. అనంతరం హైమన్ డార్ఫ్ మ్యూజియంను సందర్శించి అక్కడి చరిత్రను వివరంగా తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉపయోగపడే విధంగా గ్రామంలోని లైబ్రరీని పరిశీలించి, అందులో ఉన్న సౌకర్యాలు, పుస్తకాల వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. తదుపరి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన అధికారులు, గ్రామపంచాయతీని ఉత్తమ స్థాయిలో నిలబెట్టినందుకు సర్పంచ్ కనక ప్రతిభ ని అభినందించారు. ఢిల్లీలో జరిగిన మహిళా సదస్సుకు హాజరైనందుకు ఆమెను ప్రత్యేకంగా సన్మానించారు. తమ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా గ్రామస్తులు కూడా అధికారులను ఆత్మీయంగా సన్మానించారు. అనంతరం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలుర)ను సందర్శించి విద్యా వ్యవస్థపై సమీక్ష నిర్వహించారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులతో మాట్లాడి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోయే విద్యా సంవత్సరంలో హాజరు శాతం, ప్రవేశాలను పెంచి నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం సహకరిస్తామని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలను మోడల్ విద్యాసంస్థలుగా అభివృద్ధి చేసి, విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఆత్రం రాజేశ్వర్, వార్డ్ సభ్యులు పుల్లాబాయి, సర్జబాయి, ఉపాధ్యాయులు కనక వెంకటేశ్వరరావు, ఆత్రం చొక్కారావు, అర్క మోతిరాం, పెందోర్ రామచందర్, గ్రామస్తులు భుజంగరావు, రాము, నాగు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ అక్కసు

- నోరు మెదపని బిజెపి తెలంగాణ ఎంపీలు
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- బిజెపి ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మ దహనం



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ ఏర్పాటుపై బిజెపి తన అక్కసును మరోసారి ప్రదర్శించిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. తెలంగాణ ఏర్పాటుపై లోక్ సభలో బిజెపి ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ సెంటర్ లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహాతో కలిసి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుపై బిజెపి నేటికీ విషం చిమ్ముతూనే ఉందని, లోక్ సభ సాక్షిగా బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్రాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేసినా తెలంగాణ బిజెపి ఎంపీలు నోరు మెదపకపోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్దం దాటినా బీజేపీ విషం చిమ్మడం మానలేదని అన్నారు. తెలంగాణ, ఆంధ్ర విభజనను ఇండియా, పాకిస్తాన్ విభజనతో పోల్చిన కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలపై సిపిఐ తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నదని, ఎంపీ వ్యాఖ్యలను ఖండించారు. ఇప్పటికే ప్రధాని మోడీ సహా బీజేపీ అగ్ర నేతలు తెలంగాణ ఏర్పాటును అవమాన పరిచారని అన్నారు.తెలంగాణ ఏర్పాటునకు సాగిన 60 ఏండ్ల పోరాటం, తెలంగాణ బిడ్డల బలిదానాలు, ఉద్యమాన్ని బీజేపీ వారి మాటల ద్వారా ప్రతిసారీ కించపరచాలని చూస్తోందని అన్నారు. దేశమే అబ్బురపోయే విధంగా సాగిన గొప్ప పోరాటం..తెలంగాణ స్వరాష్ట్ర పోరాటం, ఆ పోరాటాన్ని ఈ తెలంగాణ నేలను బీజేపీ తక్కువ చేసి మాట్లాడడం తెలంగాణ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడమేనని అన్నారు.పార్లమెంట్ వేదికగా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యల నేపథ్యంలో తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటు పై అవమానకరంగా మాట్లాడుతున్నప్పటికీ నోరు మెదపని ఈ కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఉండి ఎం ప్రయోజనం అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమరవీరుల త్యాగాలను అవమానిస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఇండియా, పాకిస్తాన్ విభజనతో పోల్చడం బీజేపీ మూర్ఖపు ఆలోచన ధోరణికి నిదర్శనం అన్నారు. ఇలాంటి అహంకారపూరిత, వ్యతిరేక వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ వ్యాఖ్యలపై తేజస్వీ సూర్య బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ,సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ఎస్.కె బాష్మియా, హనుమకొండ జిల్లా కార్యదర్శి బిక్షపతి,నాయకులు గుండె బద్రి,బుస రవీందర్,జన్ను రవి,మస్సికే సుధీర్,లాదేళ్ల శరత్ ,తదితరులు పాల్గొన్నారు

## భాజపా ఎంపీ వ్యాఖ్యలను నిరసిస్తూ పార్లమెంట్ ద్వారం వద్ద ప్లకార్డులతో వరంగల్ ఎంపీ కడియం కావ్య ధర్నా



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 ( విజన్ ఆంధ్ర ) : భాజపా ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని భారత్‌పాకిస్థాన్ విభజనతో పోల్చిన వ్యాఖ్యలను తీవ్రంగా నిరసిస్తూ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ మకర ద్వారం వద్ద కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ధర్నా చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. “బీజేపీ క్షమాపణలు చెప్పాలి”, “తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించాలి” అంటూ నినాదాలతో పార్లమెంట్ ప్రాంగణం మార్మోగింది. భాజపా ఎంపీ తేజస్వీ సూర్యతో పాటు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు.ధర్నాలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వమాట్లాడుతూ దశాబ్దాల ఉద్యమం, ఎన్నో బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని భారత్‌పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత దురదృష్టకరమని, ఇది తెలంగాణ ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని మండిపడ్డారు. రాజకీయంగా కాంగ్రెస్‌కు నష్టం తెలిసినా, సోనియా గాంధీ పెద్ద మనసుతో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. బీజేపీ నేతలు తెలంగాణ పట్ల నిరంతర వ్యతిరేక ధోరణి కొనసాగిస్తున్నారని, ‘బ్లాక్ డే’ వంటి వ్యాఖ్యల ద్వారా ప్రజల భావోద్వేగాలను అవమానిస్తున్నారని విమర్శించారు. తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు.

# తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు

-బహుజన సంఘాల నాయకులు



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రజా సేవకుడు పల్లె రమేష్ గౌడ్‌పై కొంతమంది కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయడం సిగ్గుచేటని బహుజన సంఘాల నాయకులు మండిపడ్డారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్.అండ్.బి. అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫరీద్ పేట గ్రామ అంబేద్కర్ బహుజన నాయకులు మాట్లాడారు. ప్రధాన డిమాండ్లు మరియు అంశాలు: కేసుల ఉపసంహరణ:రమేష్ గౌడ్‌పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో ఎస్సీ,ఎస్టీ, బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. రాజకీయ కుట్ర: రాజకీయ విభేదాలు ఉంటే గ్రామంలో తేల్చుకోవాలి తప్ప, అమాయకులను ఉసిగొలిపి కేసులు పెట్టించడం తగదని ఫరీద్ పేట సర్పంచ్ నర్సింహా రెడ్డికి సూచించారు. దళిత పక్షపాతి: సీతారాముల కళ్యాణోత్సవం వంటి పవిత్ర కార్యక్రమాల్లో దళితులను ప్రత్యేకంగా ఆహ్వానించి, గౌరవించే సంస్కృతి రమేష్ గౌడ్‌ది అని, అలాంటి వ్యక్తి దళితులను కించపరిచారని చెప్పడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. అభివృద్ధిపై సవాల్: గ్రామంలో ఎవరు అభివృద్ధి చేశారో నిరూపించుకోవాలని, కులమతాలకు అతీతంగా పనిచేసే వ్యక్తిపై బురద చల్లడం ఆపాలని డిమాండ్ చేశారు. ఏఎస్పీకి ఫిర్యాదు: అనంతరం బాధితుడికి న్యాయం చేయాలని కోరుతూ ఏఎస్పీ చైతన్య రెడ్డి కి బహుజన నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఫిర్యాదును ఉపసంహరించుకోకపోతే ఇళ్ల ముట్టడికి వెనకాడబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో దళిత, బహుజన సంఘాల నాయకులు దేవుళ్ళ రాములు, బైండ్ల రామస్వామి, విష్ణు, లక్ష్మీనర్సు, భూమవ్వ, కొంగల లక్ష్మి, రాజమణి, వరలక్ష్మి, తగిరంచ రాజిరెడ్డి, పెరుమాండ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ ఫెలోగా కేయూ ప్రో. మామిడాల ఇస్తారి ఎంపిక....



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 ( విజన్ ఆంధ్ర ) : కాకతీయ విశ్వవిద్యాలయం జంతుశాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి అంతర్జాతీయ స్థాయిలో మరొక ప్రతిష్టాత్మక గుర్తింపును సాధించారు. యునైటెడ్ కింగ్డమ్‌కు చెందిన ప్రముఖ శాస్త్రీయ సంస్థ రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ కౌన్సిల్ తీర్మానం మేరకు ప్రొ. మామిడాల ఇస్తారి నీ “ఫెలో”గా ఎంపిక చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన అధికారిక ఈమెయిల్ నిన్న రాత్రి అందిందనీ తెలిపారు. డా. ఇస్తారి ఇప్పటికే డీబీటీ (భారత ప్రభుత్వం) నుండి రాపిడ్ గ్రాంట్ యంగ్ ఇన్వెస్టిగేటర్ అవార్డు, అమెరికాలోని ఆసియో నుండి అమెరికన్ రేడియో లేబుల్డ్ యంగ్ సైంటిస్ట్ అవార్డు, యూజీసీ రామన్ పోస్ట్-డాక్టోరల్ ఫెలోషిప్ వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలను అందుకున్నారు. ఆయన ఇప్పటివరకు డీ.ఎస్.టీ, డీ.బీ.టీ, యూజీసీ, ఐ.సీ.ఎం.ఆర్, రూసా సంస్థల మద్దతుతో 10 పరిశోధన ప్రాజెక్టులను విజయవంతంగా నిర్వహించారు. 100కు పైగా పరిశోధనా పత్రాలు ప్రచురించడంతో పాటు 22 పుస్తకాలను రచించారు. అదనంగా 10 పేటెంట్లు (9 భారతదేశం, 1 అమెరికా) సాధించారు. 13 మంది పీహెచ్‌డీ విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన ఆయన చైనా, అమెరికా, స్పెయిన్, సింగపూర్, మలేషియా వంటి దేశాలకు శాస్త్రీయ పర్యటనలు చేశారు.ఈ సందర్భంగా కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొ ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ రామచంద్రం, ఓ.ఎస్.డీ ప్రొ. వెంకట్రాం రెడ్డి, యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ. మనోహర్, జువాలజీ విభాగ అధిపతి ప్రొ. వెంకయ్య, షమిత, నారాయణ ఇతర కేయూ ప్రొఫెసర్లు ప్రొ ఇస్తారీని అభినందించారు.

# బీజేపీపై ఎమ్మెల్యే నాయిని తీవ్ర విమర్శలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 ( విజన్ ఆంధ్ర ): బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలు, వ్యాఖ్యలపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను అవమానించే విధంగా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్రాన్ని పాకిస్తాన్‌తో పోల్చడం అత్యంత దుర్మార్గమని నాయిని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై తక్షణమే బీజేపీ మంత్రులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో జరిగే పరిణామాలకు వారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ వివక్ష చూపుతోందని, ఇది ఒక కుట్రగా ప్రజలకు ఇప్పుడు బహిర్గతమవుతోందని ఆయన విమర్శించారు. దేశంలో అభివృద్ధి పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ, కుల మతాల పేరుతో రాజకీయాలు చేయడం తప్ప కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేయడం లేదని ఆరోపించారు.అదేవిధంగా కేంద్రంలో ఉన్న బీజేపీ మంత్రులు, ముఖ్యంగా బండి సంజయ్ కుమార్, కిషన్ రెడ్డి వంటి నాయకులు తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం వారు గట్టిగా మాట్లాడాల్సిన బాధ్యతను విస్మరించారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మహిళలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఈ బిల్లుకు తమ మద్దతు ఉన్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలగకుండా కొన్ని సవరణలు చేయాలని మాత్రమే కోరుతున్నామని తెలిపారు.తెలంగాణ వంటి రాష్ట్రాలు చెల్లిస్తున్న పన్నుల్లో ఒక రూపాయి వెళితే కేవలం 25 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, మిగతా నిధులు ప్రధానంగా ఉత్తరాది, బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం మానుకుని సమానత్వంతో వ్యవహరించాలని నాయిని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## నిజాంపల్లి ఇన్చార్జి మాజీ హెచ్ఎం కర్రె ఉమాదేవి సస్పెండ్ చేయాలి



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర ) : గోరుకొత్తపల్లి ఎంఈఓ కి ఫిర్యాదు చేస్తూ ఆయన బిఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజేందర్ మాట్లాడుతూ చేస్తూ గతంలో సమగ్ర శిక్ష క్రింద 2024-2025 విద్యా సంవత్సరానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 55 పాఠశాలలో ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టుల నియామకం కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసి ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టులో నియమించుకోవాలని కోరడం జరిగినది. దీనిని ఆసరాగా చేసుకొని మాజీ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కర్రె ఉమాదేవి పాఠశాల నిధులను దుర్వినియోగం చేస్తూ గత కొంత కాలంగా పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే నిధులను (స్కూల్ గ్రాంట్స్) సక్రమంగా వినియోగించకుండా ఎవ్వరి ప్రమేయం లేకుండా మరియు పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్కు సమాచారం ఇవ్వకుండా కనీసం తీర్మాణం చేయకుండా పాఠశాల మరమ్మత్తులు మరియు వసతుల కోసం వచ్చిన నిధులను వ్యక్తిగత అవసరాలకు వాడుకోవడం మరియు ఎటువంటి ఆయా పోస్టు మరియు ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టుల గురించి కనీసం గ్రామములో సమాచారం ఇవ్వకుండా తన ఇష్టానుసారంగా అర్హత లేని ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్ టీచర్ను నియమించి ఆమెకు కూడా ప్రొసిడింగ్ ప్రకారం నెలకు భత్యం రూ.8,000/-లు ప్రొసిడింగ్లో ఉన్నప్పటికి రూ.6,000/-ల జీతం ఇస్తూ మిగితా రూ.2,000/-లు తన వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటూ అదే విధంగా ఆయా పోస్టును నియమించకుండా ఆయాకు వచ్చే జీతం కూడా తన ఖాతాలో వేసుకొని పాఠశాల అభివృద్ధి కుంటుపడడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చేస్తున్న కర్ర ఉమాదేవిపై తగిన చర్యలు తీసుకొని తమరు స్పందించి మా పాఠశాల ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపైన వారిపై కఠిన చర్యలు నేను పక్షంలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు...

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు చేయాలి

- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 17 (విజన్ఆంధ్ర) : రామిరెడ్డి మండలంలోని పోసానిపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు విధానాన్ని సమీక్షించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రతి వరి సంచికి 40.600 కిలోల తూకం ఉండేలా ఖచ్చితంగా కొలవాలని ఆయన ఆదేశించారు. తూకం ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అనంతరం సన్న దాన్యం నాణ్యతను మిషన్ ద్వారా పరీక్షించి, తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు.అలాగే కేంద్రంలో మౌలిక సదుపాయాలు, తాగునీరు, నిల్వ సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు,డియం శ్రీకాంత్, డిసిఒ రామ్మోహన్, యం అర్ఒ సుమలత, పంచాయతీ సెక్రెటరీ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోల్డెన్ అవర్ పై డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక శిక్షణ



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 17 విజన్ ఆంధ్ర : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, “Arrive Alive” రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో , టాక్సీ డ్రైవర్లకు గోల్డెన్ అవర్ , సిపిఆర్పై ప్రత్యేక శిక్షణ ,అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా DCRB DSP జి.వి. రమణ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఐసా మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మొదటి గంట అయిన గోల్డెన్ అవర్లో సరైన ప్రథమ చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడగలమని తెలిపారు. ప్రతి డ్రైవర్‌కు ప్రాథమిక వైద్య పరిజ్ఞానం, ముఖ్యంగా జూ= విధానం తెలిసి ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారులో సీట్ బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు పెరుగుతాయని హెచ్చరించారు. “సురక్షితంగా వెళ్లి, సంతోషంగా ఇంటికి చేరడం ప్రతి ఒక్కరి బాధ్యత” అని సూచించారు. SVS హాస్పిటల్ మహబూబ్‌నగర్‌కు చెందిన వైద్య బృందం డాక్టర్ మౌనిక, పవన్ కుమార్, చైతన్య రెడ్డి ప్రమాదాల సమయంలో చేయవలసిన ప్రథమ చికిత్సలు మరియు CPR విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ CI రాజేందర్ రెడ్డి, SIలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 100 మంది ఆటో మరియు టాక్సీ డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని అవగాహన పొందారు. “ప్రజల భద్రతే మా ప్రధాన లక్ష్యం” అని పోలీసులు తెలిపారు.

# ఉస్మానియా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కు విద్యార్థి గిరిజన బిడ్డ బలి

- పలుగుగడ్డ తాండాకు చెందిన విద్యార్థి సురేష్ మృతి


జడ్చర్ల, ఏప్రిల్ 17,విజన్ ఆంధ్ర: జడ్చర్ల మండల పరిధిలోని పలుగుగడ్డ తాండాకు చెందిన గిరిజన



విద్యార్థి, పీజీ వైద్య విద్యార్థి సురేష్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ర్యాగింగ్ వేధింపుల కారణంగానే ఈ మృతి సంభవించి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సురేష్ మృతి వార్త తెలియగానే మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పలుగుగడ్డ తాండాకు చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎంతో కష్టపడి చదివి ఉస్మానియా మెడికల్ కాలేజీలో పీజీ సీటు సాధించిన సురేష్ ఇలా మృతి చెందడం బాధాకరమన్నారు. విద్యార్థులు భవిష్యత్తును నిర్మించుకునే విద్యాసంస్థల్లో ర్యాగింగ్ వంటి అమానుష ఘటనలు కొనసాగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా, ర్యాగింగ్ పూర్తిగా నిర్మూలం కాలేకపోవడం విచారకరమన్నారు. పేద గిరిజన విద్యార్థి మృతి చెందినా సంబంధిత అధికారులు, కాలేజీ యాజమాన్యం తక్షణ స్పందన చూపకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. సురేష్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ర్యాగింగ్ వంటి దుష్ప్రవర్తనలకు అడ్డుకట్ట వేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ ఘటనతో పలుగుగడ్డ తాండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్థులు, బంధువులు సురేష్ మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## పోషణ అభియాన్ కార్యక్రమం

- చిన్నపిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి



మునుగోడు ఏప్రిల్ 17(విజన్ఆంధ్ర న్యూస్) : మండల పరిధిలోని రావిగూడెం గ్రామంలోనీ అంగన్వాడి సెంటర్లో పోషణ అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు, అంగన్వాడి సూపర్వైజర్ శివేష ఈ సందర్భంగా మాట్లాడుతూ. గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు తల్లులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు, అలాగే వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు, ఎండలు బాగా ఉండడంతో చిన్న పిల్లలను బయటకు పంపవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో. అంగన్వాడి టీచర్ నాగమణి, ఆశవర్కర్ వరికుప్పల లక్ష్మీ, మహిళలు, చిన్నపిల్లలు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం వద్దు

**- కలెక్టర్ చిత్ర మిశ్రా**




.కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 17 : ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల స్థితిపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం కలెక్టర్ చిత్రమిశ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే.. ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపాలిటీ, రెవెన్యూ, సంక్షేమ శాఖ, నీటిపారుదల శాఖ, విద్యుత్, వెటర్నరీ, పంచాయతీ తదితర శాఖల వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలను తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులపై నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. సెక్షన్ల వారీగా దరఖాస్తులను విభజించి పరిష్కరించాలని పేర్కొన్నారు. తరచుగా ఫిర్యాదులు వచ్చే సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అవసరమైతే క్షేత్రస్థాయి తనిఖీ చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఆన్ లైన్లో అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జెడ్పి సీఈఓ శ్రీనివాస్, విద్యుత్, నీటిపారుదల శాఖ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 17 విజన్ ఆంధ్ర : ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ ఉద్యోగ సంఘాల నాయకులు శుక్రవారం అర్బన్ తాసిల్దార్ ఘాన్సీరామ్ నాయక్ ని కలిసి వినతిపత్రం అందించారు. జూన్ రెండవ తేదీ నాటికి పి ఆర్ సీ అమలు పెండింగ్ డి. ఏ విడుదల ,రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్స్ క్లియరెన్స్ , సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరణ, 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసత్వ సమస్య, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు తదితర సమస్యలపై మహబూబ్నగర్ అర్బన్ తహసీల్దార్ గాన్సీ రామ్ కు టీజీఈ జేఏసీ తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిజిటిఏ, టిజిఆర్ఎస్ఎ, టిపియూఎస్, టిజిసిపిఎస్ఇయు, మరియు ఇతర టిజిఈజేఎసి భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# సబ్ జైలు తనిఖీ చేసిన డాక్టర్ సౌమ్య మిశ్రా...




సూర్యాపేట ఏప్రిల్ 17:(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర కరాగార శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా శుక్రవారం సూర్యాపేట సబ్ జైల్ ను సందర్శించి తనిఖీ చేశారు. జైలు పరిసరాల పరిశుభ్రత, ఖైదీలకు అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు.తనిఖీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖైదీల సమస్యలు, అవసరాలు గురించి వివరాలు తెలుసుకున్నారు. జైలులో ఉన్న ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిన డీజీ, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, అవసరమైన మందులు సరిపడా నిల్వ ఉంచాలని సూచించారు.అదే విధంగా, జైలులో భద్రతా లోపాలు ఎక్కడైనా ఉన్నాయా అనే అంశాన్ని కూడా పరిశీలించి, సీసీటీవీ వ్యవస్థలు సక్రమంగా పనిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జైలు పరిపాలనలో పారదర్శకత ఉండాలని, ఖైదీలకు మానవీయ విధానంలో వ్యవహరించాలని డాక్టర్ సౌమ్య మిశ్రా స్పష్టం చేశారు. ఖైదీల పునరావాసానికి సంబంధించిన కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు.ఈ తనిఖీలో కారాగార శాఖ అధికారులు, హైదరాబాద్ రేంజ్ డీఐజీ ప్రిజన్స్ డా. డి. శ్రీనివాస్,నల్గొండ డి ఎస్ జె ఏ ఆర్. శోభన్ బాబు, సూర్యాపేట సబ్ జైల్ సూపరింటెండెంట్ బి. సుధాకర్, పాల్గొన్నారు.

# పీ.ఎం శ్రీ పాఠశాలల పనితీరు మెరుగుపడాలి

**- జిల్లా కలెక్టర్ హరిత**



విజన్ ఆంధ్ర ఆసిఫాబాద్ ఏప్రిల్:17 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పీ.ఎం శ్రీ పాఠశాలలో విద్యా బోధన మౌళిక వసతులు విద్యార్థుల సంఖ్య నమోదులో పురోగతి సాధించాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో పీ.ఎం శ్రీ పాఠశాల మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల, ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ లలిత తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వశీ జిల్లాలోని 18 పాఠశాలలను పీఎం శ్రీ కింద ఎంపిక చేసి పాఠశాలలో మౌలిక వసతుల కల్పన విద్యార్థులకు పలు కార్యక్రమాలు నిర్వహించడం విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడం, నాణ్యమైన బోధన అందించడం,పాఠశాలల పని తీరు మెరుగు పరచడం కొరకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. వాటిని సక్రమంగా వినియోగించి పాఠశాలల పనితీరును, విద్యా బోధన, ఉత్తీర్ణత శాతం, విద్యార్థుల నమోదులో పురోగతి సాదించాలన్నారు. కొన్ని పాఠశాలలలో క్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గల కారణాలపై, , ప్రధానోపాధ్యాయులతో మండల విద్య శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.మండల విద్యా శాఖ అధికారులు పి ఎం శ్రీ పాటశాలల పని తీరు పై పర్యవేక్షిన్చాలన్నారు. గత రెండు సంవత్సరాల నిధులు, ఖర్చు పెట్టిన వివరాలను రేపటి లోగ అందించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పీఎం శ్రీ పాఠశాలల పనితీరులో పురోగతి సాధించాలన్నారు ఈ సమీక్ష సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి..



సూర్యాపేట ఏప్రిల్ 17:(విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా ఉన్న అనేక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని,న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రతెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆర్డీఓ వేణు మాధవరావు, స్థానిక తహశీల్దార్ కృష్ణయ్య కి వినతి పత్రం అందజేశారు.ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి తెలిపారు.రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలన్నారు.హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలని,సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలన్నారు. 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి తెలిపారు.పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలని .గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి.ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు మన్నూరు నాగన్న,టి పియూఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యామ రమేష్, సంఘం జిల్లా అధ్యక్షులు నేరెళ్ల దేవరాజ్, డిప్యూటీ తాసిల్దార్ లాలు,జిపిఓ ల సంఘం అధ్యక్షులు బండి వెంకటేశ్వర్లు, జూలకంటి వెంకట్ రెడ్డి, రామకృష్ణ, కృష్ణారెడ్డి సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల పెన్షనర్ల సమస్యలపై TGEJAC ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన



భూపాలపల్లి జిల్లా విజన్ ఆంధ్ర ఏప్రిల్ 17 : భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఐడిఓసి. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మిక మరియు పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు జిల్లా లో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ముందుగా ఈరోజు ఉదయం నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై మధ్యాహ్న భోజన విరామ సమయంలో కార్యాలయావరణలో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ బూరుగు రవికుమార్ గారు మాట్లాడుతూ 30 నెలలు దాటినా ఇంతవరకు పీఆర్సీ ఇవ్వలేదని, ఉద్యోగులకు ఎంప్లేయ్స్ హెల్త్ స్కీంను వెంటనే మంజూరు చేయాలని, నెలకు 1500 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ జేఏసీ కన్వీనర్ శ్రీమతి విజయలక్ష్మి గారు మాట్లాడుతూ ఓపీఎస్ బదులు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ శుభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకి రావలసిన ఆర్థిక ప్రయోజనాలన్నీ కూడా ఎంతో కాలం నుండి పెండింగ్లో ఉన్నాయని వీటన్నిటిని తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గారు మాట్లాడుతా ఉపాధ్యాయ ఉద్యోగులకు రావాల్సిన పిఆర్సి రిపోర్టులు వెంటనే తెప్పించుకొని జూన్ రెండవ తేదీ నుండి అమలు చేయాలని కోరారు. సీపీఎస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దిల్షాద్ మాట్లాడుతూ ఎంతోకాలంగా సిపిఎస్ రద్దు కొరకు ఎదురుచూస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామ్మోహన్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పెన్షనర్లకు సంబంధించిన పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని పెన్షనర్ల సంఘ నాయకులు ఐలయ్య గారు డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఇవ్వాల్సిన హెల్త్ కార్డులను వెంటనే అమలు జరపాలని మధుసూదన్, శ్రీనివాస్ గారు కోరారు. నేడు ఉపాధ్యాయ ఉద్యోగులు ఎంతో కాలంగా తమ పిఎఫ్ అకౌంట్లలో దాచుకున్న సొమ్ము కూడా ఇవ్వకుండా సంవత్సరాలు కాలయాపన చేస్తున్నారని ఇది సరైనది కాదని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఖజానాలో ఉపాధ్యాయ ఉద్యోగులకు పెన్షనర్లకు సంబంధించిన బిల్లులు దాదాపు పది పదివేల కోట్లకు పైగా పెండింగ్లో ఉన్నాయని వీటన్నింటినీ ఏక మొత్తంలో చెల్లించాలని టీఎంగోస్ జిల్లా కార్యదర్శి దశరథరామరావు, టీజీఓ కార్యదర్శి సునీల్ గారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా మొదటి తారీకున వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు 64 డిమాండ్లు ప్రభుత్వానికి ఇచ్చిన మెమొరండంలో ఉన్నాయని వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సభ్య సంఘాల నాయకులు జిల్లా అధికారుల పక్షాన ఐజూా గారు, టీఎస్ యుటిఎఫ్ నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క తిరుపతి , పిఆర్టియు టీఎస్ నుండి కిరణ్కుమార్ పిఆర్టియు టీజీ నుండి శ్రీనివాస్ సిపిఎస్ నుండి భార్గవ్ ట్రెస్సా నుండి శ్రీనివాస్,అహ్మద్ గారు, టిజిఓ పక్షాన డీఆర్ మధుసూదన్, శ్రీనివాసరావు గారు, డ్రైవర్ల సంఘం నుండి శ్రీనివాస్ గారు, గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ పక్షాన రవీందర్ రెడ్డి పెన్షనర్ల సంఘం నుండి సింగ్ గారు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నుండి శంకర్, విజయ్ టీఎన్జీఓ మహిళా ప్రతినిధులు, శ్రీదేవి, సరోజ రాణి ,ఉష, టీఎన్జీఓ నుండి షఫీసర్కార్ సురేందర్ రెడ్డి వంశీ మురళీధర్ రెడ్డి అన్వర్ బేగ్ రాజ్కుమార్ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవోల సంఘం నుండి శ్రీనివాస్ , సేవానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనకు మిశ్రమ పద్ధతిని అనుసరించాలి

**- ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యానికి అడ్డుకట్ట వేయాలి**
**- దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం చేయాలి**
**- ఫెడరల్ వ్యవస్థను బలోపేతం చేయాలి**
**- డీలిమిటేషన్ బిల్లును, మహిళా రిజర్వేషన్ బిల్లు వేరువేరుగా ప్రవేశ పెట్టాలి**
**- సబ్బండ కులాల మహిళలకు రిజర్వేషన్ ఫలాలు అందాలి**
**- తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ సామాజిక వేత్త కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహమ్మద్**



మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 17 విజన్ ఆంధ్ర : లోక్ సభ సీట్ల పెంపునకు సంబంధించిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను మిశ్రమ పద్ధతిలో చేపట్టాలని తెలంగాణ ఉద్యమకారుడు ప్రముఖ సామాజికవేత్త కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్ కోరారు. ఈ మేరకు ఆయన మహబూబ్ నగర్ లో మీడియాతో మాట్లాడుతూ జనాభా లెక్కలతో పాటు వివిధ రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులు, అక్షరాస్యత, భౌగోళిక విస్తీర్ణం వంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని మిశ్రమ పద్ధతిలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలని కోరారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చెబుతున్నట్లుగా కేవలం 2011 జనాభా లెక్కలను మాత్రమే పరిగణలోకి తీసుకొని పార్లమెంటు నియోజకవర్గాలను పునర్విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం లోక్సభలో 543 సీట్లు ఉన్నాయని, పునర్విభజన అనంతరం 850 సీట్లకు పెరుగుతాయని తెలిపారు. కొత్తగా 397 సీట్లు పెరుగుతాయని తెలిపారు. పెరగబోయే కొత్త సీట్లలో 50% సీట్లను జనాభా లెక్కల ప్రాతిపదికన, మిగిలిన 50% సీట్లను ఆర్థిక అభివృద్ధి ప్రాతిపదికన పునర్విభజన చేయాలని సూచించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల కంటే ఉత్తరాది రాష్ట్రాలకు 86 సీట్లు ఎక్కువగా ఉన్నాయని ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు కీలక భూమిక పోషిస్తున్నాయని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల అవసరం లేకుండానే కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితి ఇప్పుడు ఉందని, ఆ పద్ధతికి స్వస్తి చెప్పి పారదర్శకంగా, సమాఖ్య వ్యవస్థ బలపడే విధంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని కోరారు. సబ్బండ వర్గాల మహిళలకు రిజర్వేషన్ ఫలాలు అందాలి. లోక్ సభలో మహిళలకు 33% రిజర్వేషన్ ప్రకారం అన్ని సామాజిక కులాల మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కేల చర్యలు చేపట్టాలని కోరారు. కొత్తగా ఏర్పాటు కానున్న 850 పార్లమెంటు నియోజకవర్గాల్లో మహిళలకు 280 స్థానాలను కేటాయించాలని కోరారు. ఆదిత్య కులాల మహిళలు మాత్రమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ, ఆదివాసీ మహిళలు కూడా చట్టసభలకు వెళ్లేలా నియోజకవర్గాలను రిజర్వ్ చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా సబ్బండ వర్గాల మహిళలకు లోక్ సభనియోజకవర్గాల పునర్విభజన ఫలాలు అందాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. పునర్విభజన బిల్లును, మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు మూడు రోజుల ప్రత్యేక సమావేశాల్లో వేరువేరుగా ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. రెండు బిల్లులను ఏకకాలంలో ప్రవేశపెట్టి ప్రతిపక్షాలను ఇరకాటంలో పెట్టాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతున్నదని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు. ప్రతిపక్షాలు ఏకతాటిపై నిలిచి వారి కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు, విద్యార్థులు, యువత ఈ అంశంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# మాదిగలకు 11% రిజర్వేషన్ల డిమాండ్


**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు లింగంపల్లి శ్రీనివాస్**




సిద్దిపేట, జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 17: మాదిగలకు 11% రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిద్ధిపేటలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు లు మాట్లాడుతూ మాదిగల జనాభా శాతానికి అనుగుణంగా 10 నుంచి 11 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల గణన నివేదికలో మాదిగల జనాభా సుమారు 10.3 శాతంగా తేలిందని, అందువల్ల ఎస్సీ వర్గీకరణలో అదే మేరకు వాటాఇవ్వాలనితెలిపారు.గతంలో తక్కువ శాతం రిజర్వేషన్లను అంగీకరించడం వల్ల మాదిగలకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు వెలువడిన కుల గణన నివేదికతో తమ వాదన నిజమైందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై తిరిగి ఆలోచించి న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో మాదిగలు జనాభాలోనే కాకుండా దినసరి కూలీలు, భూమిలేని నిరుపేదలలో కూడా అధికంగా ఉన్నారని, ఇది వారి సామాజిక వెనుకబాటుతనాన్ని సూచిస్తుందని తెలిపారు. వారి అభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని, భూములు కేటాయించాలని డిమాండ్ చేశారు.అలాగే అన్ని ప్రభుత్వ నియామకాల్లో మాదిగలకు 11 శాతం వాటా ఇవ్వాలని కోరారు. శాసన మండలి, లోక్‌సభ, రాజ్యసభ వంటి స్థానాల్లో మాదిగలకు సరైన ప్రాతినిధ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ చేసిన పోరాటం వల్లే ఈ అంశం ముందుకు వచ్చిందని తెలిపారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాల కోసం ఏర్పాటు చేసిన కమిటీలో మంద కృష్ణ మాదిగను సభ్యుడిగా చేర్చినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు: పెర్క పర్శరాములు, దండు శంకర్, సామ్రాట్ ప్రకాష్, చుంచు రమేష్, జెరిపోతుల లక్ష్మణ్ మాదిగ, బింగి పవన్ కళ్యాణ్, బింగి నవీన్, ఎల్లయ్య, దండు కనుకయ్య, గుండుకాడి బాబు, చింతమడక పర్శరాములు, పొన్నాల కనుకయ్య, బింగి బాలకిషన్, బొత్త దుర్గయ్య, దాకాని కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడా సాంస్కృతిక రంగాలలో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ మనుచౌదరి**





మల్కాజిగిరి, ఏప్రిల్ 17,(విజన్ ఆంధ్ర): విద్యార్థినులు విద్యతో పాటు క్రీడా సాంస్కృతిక రంగాలపై ఆసక్తి పెంచుకుని వాటిల్లోనూ రాణించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు. మీరు ఎంచుకునే లక్ష్యం, వృత్తి ఏదైనా సరే మీ సొంత నిర్ణయం, మీ వ్యక్తిగత ఆసక్తి, అభిరుచి ఆధారంగా నిర్ణయించుకోవాలని ఆయన విద్యార్థులకు ఉద్బోధించారు. శుక్రవారం నాగోల్ లో నిర్వహిస్తున్న బాలానగర్ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ (బాలికలు) స్కూల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతి రోజు సమయానికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న బోధన వివరాలను ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు మీకు ఇష్టమైన స్పోర్ట్స్, గేమ్స్, మీ అభిరుచులలో కూడా మీ ప్రతిభను బయటపెట్టి అందులో కూడా మీరు రాణించేలా మీకు అవసరమైన శిక్షణను అందించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. మీపై మీకు ఆత్మవిశ్వాసం ఉండాలని, బిడియాన్ని వదిలి మీకు తెలిసిన విషయాన్ని నలుగురిలో మాట్లాడగలగాలని, అప్పుడు మీ పై మీకు నమ్మకం కలుగుతుంద న్నారు. చదువుతో పాటు మారుతున్న టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలో తెలుసుకొని, ఎక్కువ శ్రమ పడకుండా స్మార్ట్ వర్క్ చేయాలని తద్వారా టైమ్ సేవ్ అవుతుందన్నారు. ప్రస్తుతం చాట్ జిపిటి, జెమిని, పెర్ప్లెక్సిటి వంటి ఎఐ టూల్స్ ఎక్కువగా వినియోగించడం జరుగుతుందన్నారు. ఎఐ టూల్స్ ద్వారా పెయింటింగ్, వెబ్ డిజైనింగ్, ప్రోగ్రామింగ్, ఫ్యాషన్ టెక్నాలజీ చాలా అభివృద్ధి చెందిందన్నారు. మంచి అలవాట్లను అలవర్చుకోండి, అవి మీ భవిష్యత్తు ప్రయత్నాలలో ఎల్లప్పుడూ తోడ్పడతాయని, ఆత్మవిశ్వాసంతో ఉండాలంటే మీకు సబ్జెక్ట్ మీద అవగాహన ఉండాలని, సబ్జెక్ట్ అంటే కేవలం అకాడమిక్స్ మాత్రమే కాదని, ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకొని ఆ అంశం పై పూర్తి అవగా హాన కలిగి ఉండాలన్నారు. చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించు కొని అందులో నైపుణ్యతను పొంది మీ ప్రతిభను మెరుగు పరుచుకోవాలని కలెక్టర్ మనుచౌదరి విద్యార్థులకు బోధించారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే విధంగా మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కీసర ఆర్డీవో రాజేష్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కాంతమ్మ, తహసిల్దార్ పూల్ సింగ్, ప్రిన్సిప ల్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 20న మెడిగడ్డ పర్యటించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాట్లు చేస్తున్న జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా 17 ఏప్రిల్ విజన్ ఆంధ్ర : కాటారం మండలం నస్తూరుపల్లి గ్రామంలో ఈ నెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పరిశీలించారు. సభ ప్రాంగణాన్ని సందర్శించిన కలెక్టర్ వేదిక ఏర్పాట్లు, ప్రాంగణ అభివృద్ధి, లైటింగ్, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సంబంధిత ఇన్‌చార్జిలకు మరియు అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేస్తూ, అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, తహసీల్దార్ నాగరాజు, ఎంపిఓ వీరస్వామి, విద్యుత్తు డిఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.